


## పక్కాగా శానిటేషన్ నిర్వహణ

- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
శనివారం 10, మే 2025 16 పేజీలు




# ఎల్‌సి యాప్‌తో.. విద్యుత్ ప్రమాదాలకు.. చెక్

**యాప్ వినియోగానికి స్మార్ట్ ఫోన్ తప్పనిసరి..**

**టెక్నాలజీ వినియోగించడంలో అవగాహన ఉండాలి.**

**మరమ్మత్తుల సమయంలో ప్రమాదాలకి చోటు లేదంటున్న డిఈ పి.నాగేశ్వరరావు**

**ఎల్ సి యాప్ వినియోగంపై సబ్ స్టేషన్ ఆపరేటర్లకు,లైన్ మ్యాన్ లకు శిక్షణ...**

**క్షేత్రస్థాయిలో అవగాహన కల్పిస్తున్న విద్యుత్ శాఖ అధికారులు..**

## ఎల్ సి (లైన్ క్లియర్) యాప్‌ను అందుబాటులోకి తెచ్చిన విద్యుత్ శాఖ...

ములుగు జిల్లా బ్యూరో, ప్రభాతవార్త

డిజిటల్ యుగంలో టెక్నాలజీ రోజు రోజుకి కొత్త పుంతలు తొక్కుతోంది. నగదు రహిత లావాదేవీలు మొదలుకొని ఆన్లైన్ షాపింగ్ వరకు పలు రకాలుగా ప్రజలు డిజిటల్ మాధ్యమానికి చేరువయ్యారు.ఇదే డిజిటల్ టెక్నాలజీని టీజీ ఎన్పీడీసీఎల్ అందిపుచ్చుకుంది.ఆఫ్లైన్ పనులకు స్వస్తి పలుకుతూ ఆన్లైన్ కార్యకలాపాలను వేగవంతం చేసింది.కరెంట్ బిల్ చెల్లింపులు, మీటర్ కొరకు ఆన్లైన్లో దరఖాస్తులు వంటి సేవలను వినియోగదారులకు అందుబాటులో ఇదే క్రమంలో కొత్తగా ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ ను అందుబాటులోకి తెచ్చిన విద్యుత్ శాఖ విద్యుత్ వల్ల జరిగే ప్రమాదాలకు నివారించే ప్రయత్నం చేస్తుంది.గతంలో విద్యుత్ మరమ్మతులు చేస్తూ కొందరు ఉద్యోగులు ప్రాణాలు కోల్పోయిన సంఘటనలు ఉన్నాయి.ఇటువంటి ప్రమాదాలను నివారించే ప్రయత్నంగా టీజీ ఎన్పీడీసీఎల్ కొత్తగా ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ ను అందుబాటులోకి తెచ్చింది. ఈ యాప్ పై విద్యుత్ శాఖ సిబ్బందికి అవగాహన కల్పిస్తూ క్షేత్రస్థాయిలో అమలు చేసే




## 14న రామప్పకు పర్యటకుల అనుమతి లేదు

**మిస్ వరల్డ్ పోటీ మహిళలకు ప్రతి ఒక్కరు సహకరించాలి**

**14వ తేదీన రామప్పకు వస్తున్న సుందరీమణులు**

**రామప్ప పర్యాటకులకు అనుమతి లేదు**

**జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**










## అధికారులు కాళేశ్వరంలో మకాం వేసి ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-వివిఐపి ఘాట్ గోదావరి నీటిమట్టం, టెంట్ సిటి పరిశీలన

-అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి..

-కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో అధికారులకు దిశా నిర్దేశం




## ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:

ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యంపై

# ఎల్ సి యాప్‌తో... విద్యుత్ ప్రమాదాలకి చెక్...

(మొదటి పేజీ తరువాయి..)

పనిలో ఉన్నారు.

### ఎల్ సి యాప్ వినియోగంపై సబ్ స్టేషన్ ఆపరేటర్లకు,లైన్ మాన్ లకు శిక్షణ...

ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ ను అందుబాటులోకి తెచ్చిన టీజీ ఎన్పీడీసీఎల్ ,ఎల్ సి యాప్ వినియోగంపై సబ్ స్టేషన్ ఆపరేటర్లకు,లైన్ మ్యాన్ లకు శిక్షణ కార్యక్రమం ముమ్మరంగా చేపట్టింది.ఏడీఈ నుంచి లైన్ మాన్ వరకు ఎల్ సి తీసుకోవడంలో కీలకంగా పనిచేయనున్నారు. మరమ్మత్తుల సమయంలో మరమ్మత్తు పనులకు గంట సమయం దాటితే ఎల్ సి ఇవ్వాల్సిన బాధ్యత ఏడీఈ అప్పగించారు.ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ వినియోగానికి స్మార్ట్ ఫోన్ తప్పనిసరిగా ఉండాలి. సబ్ స్టేషన్ పరిధితో పాటు వివిధ సర్కిలలో మమేకమై ఉండే ఆపరేటర్లు, లైన్ మ్యాన్ యాప్ వినియోగించడంపై పూర్తి అవగాహన కలిగి ఉండాలి. ప్రస్తుతం యాప్ వినియోగంపై స్మార్ట్ ఫోన్ ఉండి టెక్నాలజీ వినియోగించడం పై అవగాహన ఉన్నచోట ఈ యాప్ ను విస్తృతంగా ప్రచారంలోకి చేస్తున్నారు.

### ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ పనితీరిది...యాప్ పనిచేస్తుందిలా..

1) ఎల్ సి తీసుకోదల్చుకున్న లైన్ మ్యాన్ ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ ఓపెన్ చేసి ఏ ఫీడర్లో ఎల్ సి కావాలో ఆ పరిధిలో ఉన్న ఏఈ కి సమాచారం చేరవేస్తారు.

2) లైన్ మెన్ విన్నపాన్ని పరిశీలించిన ఏఈ ఎల్సీ ఇవ్వచ్చా లేదా ఆ ఫీడర్ లో ఏమైనా అత్యవసరాలు ఉన్నాయా? లేదా? అని పరిశీలించి ఒక నిర్ణయానికి వచ్చి ఎల్సీకి అనమతిస్తారు. ఇవ్వగానే లైన్ మ్యాన్ తో పాటు సబ్ స్టేషన్ ఆపరేటర్ ఏ ఫీడర్లో ఎల్సీ ఇవ్వాలో సమాచారం వెళ్తుంది.ఆ ఫీడర్లో అత్యసవరాలుంటేఅప్పుడు ఎల్ సి అభ్యర్థనను నిరాకరించవచ్చు.



3) ఎల్ సి ఇవ్వాల్సిన సమయంలో ఆపరేటర్ ఆజాగ్రత్తగా లేకుండా ఉండేందుకు తన పొరపాట్లను తెలిపేందుకు యాప్ సూచనలు చేస్తోంది. తలకి హెల్మెట్ పెట్టుకోవాలి, చేతులకు గ్లౌజులు వేసుకోవాలని, ఎర్త్ రాడ్డు వేయాలని, ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా? లేదా అని యాప్ గుర్తు చేస్తుంది.

4) వీటన్నింటిని సబ్ స్టేషన్ ఆపరేట్ ఫొటో తీసిఎల్ సి యాప్లో అప్లోడ్ చేస్తే.. ఆ ఫొటోను లైన్ మ్యాన్ చూసుకొని ఫొటోలో కనిపిస్తున్న పీడర్, ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా లేదా అని ధ్రువీకరించుకొని మరమ్మత్తు పనులు చేపడుతాడు.

5) పనిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలను లైన్ మ్యాన్ ఎప్పటికప్పుడు యాప్ గుర్తు చేస్తూ హెచ్చరిస్తుంటుంది.ఎక్కడైనా డబుల్ ఫీడింగ్ ఉందా,ఈ పీడరు వేరే ఫీడర్తో అనుంధానం ఉందా.. అని తెలియజేస్తుంటుంది. పని చేస్తున్న క్రమంలో ఎంత మంది సిబ్బంది పనిలో ఉన్నారా అనేది పేర్లతో సైతం యాప్లో లైన్ మ్యాన్ పొందుపర్చాల్సి ఉంటుంది.

6) లైన్ మ్యాన్ విద్యుత్ మరమ్మతు పని పూర్తికాగానే ఆ పనికి సంబంధించిన ఫొటో తీసి యాప్లో పొందుపరిచి ఎల్ సి రిటర్న్ చేయాలి.తద్వారా సబ్ స్టేషన్ ఆపరేటర్ కు ఎల్సీ రిటర్న్ చేయాలని ఆదేశాలు వెళ్తాయి. ఆపరేటర్ ఎల్ సి రిటర్న్ చేసే క్రమంలో ఎర్త్ రాడ్డు తీశారా? లేదా? ఏబీ స్విచ్ ఓపెన్ చేశారా? లేదా? అని యాప్ అడుగుతుంది. అందుకు అంగీకారం తెలిపిన అనంతరం విద్యుత్ యథావిధిగా సరఫరా అవుతుంది.మనం ఎల్ సి తీసుకున్నప్పటి నుండి రిటర్న్ చేసేవరకు ప్రతి ఒక్కటి రికార్డు అయి ఉంటుంది.

### మరమ్మత్తుల సమయంలో ప్రమాదాలకి చోటు లేదు : పి. నాగేశ్వరరావు,ములుగు జిల్లా,డి.ఈ.

రోజురోజుకి టీజీ ఎన్పీడీసీఎల్ ఆన్లైన్ స్వస్తి పలుకుతూ ఆన్లైన్ కార్యకలాపాలను నిర్వహిస్తోంది. విధి నిర్వహణలో విద్యుత్ మరమ్మత్తుల సమయంలో ప్రమాదాలను నివారించేందుకు ఎల్ సి (లైన్ క్లియర్) యాప్ ను అందుబాటులోకి తెచ్చిన విద్యుత్ శాఖ తెచ్చింది. గతంలో విద్యుత్ శాఖ కార్యాలయాలలో కాగితంపై ఎల్ సి కి అనుమతులు పొందేవారు.ఆ క్రమంలో అనేక మానవ తప్పిదాలతో విద్యుత్ ప్రమాదాలు జరిగిన ఘటనలు ఉన్నాయి.ప్రస్తుతం ఈ యాప్ ద్వారా ఉన్నత స్థాయి అధికారులకు తెలియకుండా ఎల్ సి తీసుకునే అవకాశం అసలే లేదు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఈ యాప్ వినియోగంపై ఇప్పటికే 20 శాతం క్షేత్రస్థాయిలో అమలు చేస్తున్నాం. మరి కొద్ది రోజులలో ములుగు జిల్లా వ్యాప్తంగా నూటికి నూరు శాతం ఎల్ సి యాప్ వినియోగం అమలు చేస్తాం.

## సమ్మర్ క్యాంపులను సందర్శించిన విద్యాధికారి

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



ఈనెల రెండవ తారీకు నుంచి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇబ్రహీంపట్నం, గోదూర్ నందు ప్రారంభమైన సమ్మర్ క్యాంపులను మండల విద్యాధికారి మధు శుక్రవారం సందర్శించారు. పిల్లలకు నేర్పిస్తు న్నటు వంటి యోగా, ఎక్సర్సైజ్, స్పోకెన్ ఇంగ్లీష్. వేదిక్ మ్యాథ్స్ గురించి విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా సమ్మర్ క్యాంపులను మండలంలోని 6 నుండి 9వ తరగతి చదువుతున్న అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. ఈ క్యాంపులో విద్యార్థులకు నోట్ బుక్, పెన్ స్నాక్స్ అందించడం జరుగుతుందని తెలిపారు. సమ్మర్ క్యాంప్ ఇంచార్జ్ రవీందర్, రాజేందర్, ఉపాధ్యాయులు చిన్నయ్య, నర్సయ్య, ప్రేమ్, అశోక్ ,రఘు, కృష్ణంరాజు, పాల్గొన్నారు.

## బాల్య మిత్రుని కూతురు వివాహానికి మిత్రుల విరాళం

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

బాల్య మిత్రుడు స్వర్గీయ ఓంకారం సుబ్బరాజు కూతురు మధులిక పెండ్లికి 1996-1997 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు కలిసి రూ 50,000/ జమ చేసి పెండ్లి మండపంలో శుక్రవారం 5 గ్రాముల బంగారు ఉంగరాన్ని సుబ్బరాజు కూతురు మధులిక కు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న పదవ తరగతి బ్యాచ్ మిత్రులు మాట్లాడుతూ సుబ్బరాజు హోంగార్డు గా విధులు నిర్వహిస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందడం కూతురు వివాహంలో మాతో లేకపోవడం చాలా బాధాకరమని, కావున వారి కూతురు మధులిక వివాహానికి హాజరై ఆ కుటుంబానికి అండగా ఉండాలనే ఆలోచనతో మేము ఉన్నామని భరోసా కనిపించడం తమకు ఎంతో ఆనందం కలిగిందని సుబ్బరాజు మిత్రులు అన్నారు. ఈ కార్యక్రమంలో పదవ తరగతి బ్యాచ్ బాల్య మిత్రులు, సుబ్బరాజు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## కగార్‌ను నిలిపివేయాలని నేడు శాంతి ర్యాలీ

గార్ల, మే9 ప్రభాతవార్త:

ఛత్తీస్‌గడ్‌లో కేంద్రప్రభుత్వం ఆదివాసీలపై జరుపుతున్న మారణకాండ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని శనివారం ఉదయం మండల కేంద్రంలో శాంతిర్యాలీ నిర్వహించనున్నట్లు రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని, ఆదివాసీలపై జరుపుతున్న హత్యాకాండను ఆపాలని, కేంద్రప్రభుత్వం మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని నేడు మండల కేంద్రంలో జరిగే శాంతి ర్యాలీలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, కులసంఘాలు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

## ప్రతి మహిళ అక్షరాస్యులు కావాలి పిడి రఘువరన్

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

మహిళలు ప్రతి ఒక్కరూ చదవడం,రాయడం నేర్చుకుని అక్షరాస్యులు కావాలని పిడి రఘువరన్ అన్నారు. ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలోని ఐకెపి కార్యాలయంలో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పిడి రఘువరన్ పాల్గొని మహిళా సంఘ అధ్యక్షురాళ్లతో మాట్లాడారు. అక్షరాస్యతలో చాలా వెనుకబడి ఉన్నామని అందరూ వీలు కలగజేసుకుని ప్రతి ఒక్కరు అక్షరాక్షత పెంచేందుకు కృషి చేయాలని కోరారు. ఎమ్మెస్ మీటింగ్ కు వచ్చేవాళ్ల తప్పనిసరిగా చదవాలని సర్టిఫికెట్ ఉండాలని కోరారు. ఓపెన్ స్కూల్లో చదివిన ప్రభుత్వ ఉద్యోగం వస్తుందని తెలియపరచారు. చదువుకున్న వారికి మార్కెటింగ్ సెంటర్ల అవకాశం లభిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ మధు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏపీఎం శంకర్, సీసీలు ఎమ్మెస్ అధ్యక్షురాలు పాల్గొన్నారు.

## వీర జవాన్ మురళి మరణం బాధాకరం

### కాంగ్రేస్ పార్టీ రాష్ట్ర నాయకులు జువ్వాడి కృష్ణారావు



మెట్‌పల్లి,ప్రభాతవార్త:

దేశ రక్షణ కోసం జమ్మూ కాశ్మీర్ లో పాకిస్తాన్ ముష్కరులు జరిపిన కాల్పులలో ఆంధ్రప్రదేశ్ కు చెందిన వీర జవాన్ మురళి నాయక్ మృతి చెందడం బాధాకరమైన విషయమని,జవాన్ మృతి పట్ల రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణారావు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.మండలంలోని చౌలమాద్ది గ్రామంలో శుక్రవారం కాంగ్రెస్ నాయకులు గ్రామస్తులతో కలిసి కొవ్వతులతో అమర జవాన్ మురళి నాయక్ కు శ్రద్ధాంజలి ఘటించారు.ఈసందర్భంగా కృష్ణారావు మాట్లాడుతూ.. దేశ సైనికులకు దేశ ప్రజలందరూ కూడా సంపూర్ణ మద్దతు ఇవ్వాలని,సైనికులకు మద్దతుగా కాంగ్రెస్ పార్టీ ముందు వరుసలో ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అల్లూరి మహేందర్ రెడ్డి,కాంగ్రేస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, తిరుమల గంగాధర్,మాజీ సర్పంచ్ గడ్డం లింగారెడ్డి,మాజీ ఉపసర్పంచ్ రాజేందర్ రెడ్డి,రాజం యాదవ్,నయీం,ఎంబేరి నాగభూషణం,నేమూరి భూమయ్య,శ్రీరాముల అమరేందర్,మహిళలు,యువకులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

## న్యాయవాది మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన బార్ కౌన్సిల్



మెట్ పల్లి టౌన్,ప్రభాతవార్త:

పట్టణానికి చెందిన న్యాయవాది గోరుమంతుల ప్రభాకర్ గురువారం ఆకస్మిక మృతిపట్ల శుక్రవారం మెట్ పల్లి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కోర్టు ఆవరణలో సంతాప సభ ఏర్పాటు చేసారు.అనంతరం ఆయన ఫోటోకి పూలమాల వేసి, సభ్యులు రెండు నిముషాలు మోనం పాటించారు.ఈసందర్భంగా బార్ కౌన్సిల్ అధ్యక్షుడు కంతి మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. పది సంవత్సరాల న్యాయవాద వృత్తిలో ప్రభాకర్ మంచి పేరు తెచ్చుకోవడంతో పాటు అందరితో స్నేహపూర్వకంగా ఉండేవాడని, ఆయన మరణం తోటి న్యాయవాదుల్ని శోక సముద్రంలో లో ముంచిందన్నారు. అనంతరం సీనియర్ న్యాయవాదులు మాట్లాడుతూ వారి పవిత్ర ఆత్మ శాంతి చేకూరాలని,వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం వ్యక్తం చేసారు.ఈసంతాప కార్యక్రమంలో న్యాయవాదులు తోగిటి రాజశేఖర్, పసునూరి శ్రీనివాస్, పడిగేలా శ్రీనివాస్, రాజ్ మహ్మద్, జిల్లా వెంకటేశ్వర్లు, మగ్గిడి వెంకట నర్సయ్య, వడ్డేపల్లి శ్రీనివాసన్, బర్ల లక్ష్మణ్, ఏలేటి నరేందర్ రెడ్డి, పుప్పాల లింబాద్రి, గడ్డం శంకర్ రెడ్డి, బద్దం లక్ష్మారెడ్డి, ఎలుముల రాంబాబు, వేముల సునీల్, దయ్యా రాజారాం, ఓగులపు శేఖర్,ఒజ్జెల శ్రీనివాస్, బక్కూరి రమేష్, చిప్ప జనార్దన్, పసునూరి సుదర్శన్, తెడ్డు ఆనంద్, జేడి సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## మహాసభను విజయవంతం చేయాలి

తొర్రూరు,మే 09,(ప్రభాతవార్త



రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 27న హైదరాబాదులో తలపెట్టిన ఆటో ఆకలికేకల మహాసభను సుమారు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాలని ఆటో జేఏసీ రాష్ట్ర అధ్యక్షుడు మంద రవికుమార్ పిలుపునిచ్చారు. ఈ మహాసభలు విజయవంత చేయాలని కోరుతూ తొర్రూరు మండలంలోని లోకల్ ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం వల్ల ఆటో కార్మికులు ఉపాధి కోల్పోయామని, ఇప్పటికే రాష్ట్ర వ్యాప్తంగా అనేక మంది కార్మికులు ఆత్మహత్యలకు పాల్పడ్డారని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకానికి ప్రత్యామ్నాయంగా ఏడాదికి ఆటో కార్మికునికి 12 వేలు ఇస్తానని చెప్పి ప్రభుత్వం మాట మార్చిందన్నారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ టౌన్ అధ్యక్షుడు మంగళపల్లి ప్రసాద్, గొల్లపల్లి నరేష్, గుండాల రంజిత్, సదానందం మంగళపల్లి ప్రతాప్, మల్లేష్, యాకన్న, వెంకన్న, మల్లేష్, యాకయ్య, కుమార్, భద్రయ్య, రాజు, రామ్మూర్తి, వెంకటేష్, ఉపేందర్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుండి కాంగ్రెస్‌లో చేరికలు

తొర్రూరు,మే 09,(ప్రభాతవార్త



మండలంలోని మాటేడు పరిధిలోని కిష్టాపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు నకరకంటి వెంకటేష్, నకరకంటి వెంకన్న, యాకయ్య, చిన్న వెంకన్న, ఎర్ర వెంకన్న, నర్సయ్య, ఈసంపల్లి అంజయ్య లతో పాటు సుమారు 30 మంది కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు గూడెల్లి రామచంద్రయ్య ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జి హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి సమక్షంలో గురువారం రాత్రి బిఆర్ఎస్ పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో చేరారు. చేరిన వారికి ఝాన్సీ రెడ్డి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధికి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుండి భారీగా కాంగ్రెస్ పార్టీలో చేరుతున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందని అన్నారు. పాత, కొత్త తేడా లేకుండా కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సుంచు సంతోష్, కాంగ్రెస్ నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, డాక్టర్ పొనుగోటి సోమేశ్వరరావు, నకరకంటి కొమరయ్య, మెరుగు మల్లేశం గౌడ్, ముద్దం విక్రం రెడ్డి, తూనం శ్రావణ్ కుమార్, బిజ్జాల అనిల్, పెద్ది ప్రవీణ్ గౌడ్, పరశురాములు, జె. సురేష్, నడిగడ్డ మధు, చంటి తదితరులు పాల్గొన్నారు.

## ఎంచుకున్న రంగంలో రాయించాలి

ఇనుగుర్తి ప్రభాతవార్త మే 9



యువత ప్రభుత్వం పై ఆధారపడకుండా ఎంచుకున్న రంగంలో రాణించి, స్వశక్తితో ఎదగాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు కూరెల్లి సతీష్ అన్నారు మండల కేంద్రంలోని మజీద్ పక్కన నూతనంగా ఏర్పాటు చేసిన కిషన్ నాయక్ అగ్రిమాల్ విత్తన, ఎరువుల, పురుగు మందులు షాపును మండల వ్యవసాయ అధికారి భూక్య మహేందర్ తో కలిసి శుక్రవారం రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా నాణ్యమైన అన్ని రకాల విత్తన, పురుగుమందులు రైతులకు అందజేయాలని సూచించారు ఈ కార్యక్రమంలో చిన్నాల కట్టయ్య, గంజి రాజేందర్ రెడ్డి, మాజీ సర్పంచ్ అరుణ హరిచంద్ నాయక్, వల్లంల మురళి తో పాటు షాపు యజమాని జాటోత్ భిక్షు నాయక్ వివిధ కంపెనీల వ్యాపారస్తులు రైతులు తదితరులు పాల్గొన్నారు

## ప్రధాని నరేంద్ర మోదీ చిత్ర పటానికి పాలాభిషేకం

నర్సింహులపేట,మే9,(ప్రభాత వార్త



కులగణన, జనగణన నిర్ణయం పట్ల ప్రధాని నరేంద్ర మోడీ తీసుకున్న నిర్ణయంతో హర్షం వ్యక్తం చేస్తున్నట్లు బిజెపి యువమోర్చా రాష్ట్ర కార్యదర్శి మదన్ నాయక్ అన్నారు. శుక్రవారం బిజెపి మండల అధ్యక్షుడు సూరబోయిన సతీష్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో భారత ప్రధాని నరేంద్ర మోడీ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. అనంతరం మదన్ నాయక్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నాయకత్వంలో జనగణనతో పాటు కుల గణన చేస్తామని ప్రకటించడం పట్ల బిజెపి నరసింహులపేట మండల పక్షాన నరేంద్ర మోడీకి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలియజేస్తూ హర్షం వ్యక్తం చేస్తున్నామని అన్నారు. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం నిర్వహించిన కులగణన సర్వే తప్పుల తడకగా ఉందన్నారు. కొంతమంది నివాసాలకు సర్వే బృందాలు వెళ్లకుండానే కుల గణన సర్వే నిర్వహించారని అన్నారు. దేశ వ్యాప్త జనగణన, కుల గణన సర్వే చేయడానికి నరేంద్ర మోడీ ప్రభుత్వం నిర్ణయించడం చారిత్రాత్మక నిర్ణయం అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యుడు గండి రమేష్ గౌడ్, మండల ప్రధాన కార్యదర్శి ఎరనాగి కుమారస్వామి, ఉపాధ్యక్షుడు సత్యనారాయణ రెడ్డి, యువమోర్చా అధ్యక్షుడు పొడుపుగంటి అంజి, ఎస్సీ మోర్చా నితీష్ కుమార్, ప్రేమ్ కుమార్, సురేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకానికి ఇంటర్వ్యూలు

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



రాజీవ్ యువ వికాసం పథకంలో భాగంగా దరఖాస్తు చేసుకున్న అభ్యర్థులకు ఈనెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఇంటర్వ్యూలు నిర్వహించనున్నట్లు ఎంపిడిఓ మూడ్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా మండల పరిధిలోని ఎస్సి, ఎస్టీ, బిసి, మైనారిటీ మరియు ఇబిసి, ఇడబ్ల్యూఎస్ వర్గాల వారికి స్వయం ఉపాధి కొరకు రాజీవ్ యువ వికాసం ప్రభుత్వ పథకాలు పొందుటకు ప్రభుత్వ సబ్సిడీకై టి.ఎస్.ఒ.బి.ఎం.ఎం.ఎస్ వెబ్ సైట్ నందు ఆన్ లైన్ చేసుకుని ఉన్న వారిలో సిబిల్ క్రెడిట్ స్కోర్ చూసి అర్హత సాధించిన దరఖాస్తుదారులకు మండల లెవల్ కమిటీ ద్వారా జాయింట్ స్క్రీనింగ్ నిర్వహించుట ఈనెల 12వ తేదీ నుంచి 16వ తేదీ వరకు ఎంపిడిఓ కార్యాలయంలో ఇంటర్వ్యూలకు దరఖాస్తుదారులు హాజరుకావాలని తెలిపారు. యూ.బి.ఐ ఘనపూర్ బ్యాంక్ ఖాతా కలిగిన దరఖాస్తుదారులు 12వ తేదీన, టి.జి.బి ములుగు బ్యాంక్ ఖాతా కలిగిన దరఖాస్తుదారులు 13వ తేదీన, ఎస్.బి.ఐ ఇంచెర్ల బ్యాంక్ ఖాతా కలిగిన దరఖాస్తుదారులు 15వ తేదీన, టి.జి.బి వెంకటాపూర్ బ్యాంక్ ఖాతా కలిగిన దరఖాస్తుదారులు 16వ తేదీన బ్యాంక్ వారితో ఇంటర్వ్యూలు నిర్వహించి లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు వారు తెలిపారు.

## దైత అమ్మ వారికి చందనోత్సవం

మంగపేట మే 9, ప్రభాతవార్త.

మంగపేట మండలంలోని మల్లూరు శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం హేమాచలంలోని దైత అమ్మవారికి చందనోత్సవ కార్యక్రమాన్ని ఋత్వికులు అమరవాది మురళీకృష్ణమాచార్యులు, యాజ్ఞికులు అమరవాది రామ నర్సింహాచార్యులు, శ్రీపెరంబుదూరు మదనమోహన చార్యులు, ఏ.మణిదీవ చార్యులు, పి. అభిరామాచార్యులు, శ్రీమాన్ రామచంద్రాచార్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఉదయం 10 గంటలకు అమ్మవారికి తిరుమంజనం కార్యక్రమంలో భాగంగా కుంకుమ, చందన, జలాభిషేకాలను నిర్వహించి పట్టు వస్త్రాలతో అలంకరించి చందనోత్సవ కార్యక్రమాన్ని పరిసమాప్తం చేశారు. ఈ సందర్భంగా ఆలయ ఈవో శ్రవణం సత్యనారాయణ, ఎస్సై టీవీ ఆర్ సూరి, ఆలయ బ్రహ్మోత్సవాల ఉత్సవ కమిటీ సభ్యుడు యరంగారి సురేష్ లు అమ్మవారికి హారతులిచ్చి ప్రసన్నం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు ఈశ్వర్ చంద్ రామానుజ శర్మ, కారంపూడి పవన్ కుమారాచార్యులు, ముక్కామల వెంకటనారాయణ శర్మ, రాజీవ్ శర్మ, ఆలయ సిబ్బంది శివరాజు సుధీర్, లక్ష్మీనారాయణ, పుల్లయ్య, గణేష్, అజయ్, నవీన్, లాలయ్యలు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## జర్నలిస్టు సహాయనిధి చెక్కు అందజేత

తొర్రూరు,మే 09,(ప్రభాతవార్త



అనారోగ్యంతో మృతి చెందిన జర్నలిస్టుకు ఆర్థిక సహాయంగా రాష్ట్ర మీడియా అకాడమీ నుంచి రూ.1లక్ష చెక్కు అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి శుక్రవారం హైదరాబాదులో అందజేశారు. ఈ సందర్భంగా టియుడబ్ల్యూజే హెచ్ 143 మహబూబాబాద్ జిల్లా సహాయ కార్యదర్శి సిరికొండ విక్రమ్ కుమార్ మాట్లాడుతూ బోగోజు సురేష్ మృతి చెందడం బాధాకరమని ఆయన కుటుంబానికి అండగా ఉండాలని సహాయనిధి అందే వరకు తమ వంతుగా కృషి చేశామని వెల్లడించారు. తోటి జర్నలిస్ట్ మిత్రులకి అండగా ఉండాలని ఉద్దేశంతో అందుకు అవసరమయ్యే విధి విధానాలను ఎప్పటికప్పుడు తెలిసుకొని సహాయనిధి వచ్చేంతవరకు కృషి చేశామని భవిష్యత్తులో ఏ జర్నలిస్ట్ కుటుంబానికైనా అండగా ఉంటూ ఇదే విధంగా సహకరిస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో పెద్దవంగర మండల ప్రెస్‌క్లబ్ మాజీ అధ్యక్షులు బోగోజు భద్రయ్య చారి, పలువురు పాత్రికేయులు, అకాడమీ సభ్యులు హాజరయ్యారు.

## జాబ్‌కార్డులు మంజూరు చేయాలి

చిన్నగూడూరు,మే 9,(ప్రభాతవార్త




మండలంలోని ఉగ్గంపల్లి గ్రామంలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథక పనులు కొనసాగుతున్న నేపథ్యంలో జాబ్‌కార్డులు లేని వారికి కార్డులు ఇప్పించాలని సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ తొర్రూరు డివిజన్ కార్యదర్శి ఉడుగుల లింగన్న, ఏఐకెఎంఎస్ డివిజన్ కార్యదర్శి ఇరుగు నాగన్నలు కోరారు. శుక్రవారం గ్రామంలో జరుగుతున్న ఉపాధిహామి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఉపాధిహామి నిధులను తగ్గిస్తూ పథకాన్ని రద్దుచేసే కుట్ర చేస్తున్నారన్నారు. కూలీలకు కనీసం రూ. రో జుకు రూ.600వేతనం ఇచ్చి పని ప్రదేశంలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలన్నారు. కూలీలు పని సమయంలో ప్రమాదవశాత్తు మరణిస్తే రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా ఇప్పించాలన్నారు. పని జరిగిన రెండు వారాల్లోపు డబ్బులు పడే విధంగా చూడాలన్నారు. ఎద్ద మల్లయ్య, సోమిరెడ్డి, వెంకన్న, మంజుల, అంబరీశ, వెంకన్న, ఉప్పలయ్య, రజిత, పూలమ్మ, రాములు, రమేష్, విజయ, కమిలి, సాలి తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి ఎస్సై సురేష్

నర్సింహులపేట,మే 9,(ప్రభాతవార్త



భారత్‌పాక్ యుద్ధ వాతావరణ నేపథ్యంలో ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని నర్సింహులపేట ఎస్ఐ సురేష్, ట్రైని ఎస్ఐ ఖాదర్ పాషా అన్నారు. శుక్రవారం వరంగల్ ఖమ్మం జాతీయ రహదారిపై పలు వాహనాలను, అనుమానాస్పద వ్యక్తులను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్పీ రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. అనుమానాస్పదంగా ఎవరైనా కనిపిస్తే గాని సమాచారం అందించాలని కోరారు. ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు.




# తపాల సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**-పోస్టల్ సూపరిండెంట్ బానోత్ నంద**

**-మహాముత్తారంలో సబ్ పోస్టాఫీస్ ప్రారంభం**

మహాముత్తారం, మే 9, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంత ప్రజలకు పూర్తి స్థాయిలె తపాల సేవలందించేందుకు గాను మహాముత్తారం మండలకేంద్రంలో సబ్ పోస్టాఫీసు కార్యాలయాన్ని ప్రారంభించినట్లు పెద్దపల్లి డివిజన్ పోస్టల్ సూపరిండెంట్ బానోత్ నంద తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ..మహాముత్తారం మండలం, గ్రామ పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఎంతో కాలం నుండి ఎదురు చూస్తున్న ఉప తపాల



కార్యాలయం ప్రారంభం కావడం పట్ల సంతోషం వ్యక్తం చేస్తున్నట్లు తెలిపారు. సబ్ పోస్టాఫీస్ ప్రారంభంతో మహాముత్తారం ప్రజల కల నేరవేరిందన్నారు. దీంతో పూర్తి స్థాయిలో ప్రజలకు తపాల సేవలందిస్తున్నట్లు హర్షం వ్యక్తం చేశారు. మండలంలోని 24గ్రామ పంచాయతీలకు సబంధించిన ప్రజలందరూ భారత ప్రభుత్వ తపాల శాఖ ద్వారా అందించే బ్యాంకింగ్ సేవలు, ఇన్సూరెన్స్ సేవలు, రిజిష్టర్ పోస్టు, స్పీడ్ పోస్ట్ తదితర సేవలను ప్రజలు సద్వినియోగ పర్చుకోవాలన్నారు. తపాల శాఖ ద్వారా ప్రజల సోమ్ముకు పూర్తి భద్రత ఉంటుందని, పోస్టల్ శాఖ అధికారులు తెలియజేశారు. సబ్ డివిజనల్ పోస్టల్ ఇన్స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి, సబ్ పోస్ట్మాస్టర్ రమేష్, మండల సీనీయర్ బిపిఎం చెరుకు సురేష్ రెడ్డి, శ్రీధర్, సత్యం, శంకర్, పోచయ్య, బోర్లగూడెం ఏబిపిఎం పూల్సింగ్, సబ్ పోస్ట్ ఆఫీస్ పరిధిలోని 17మంది బిపిఎంలు, నలుగురు ఏబిపిఎంలు, గ్రామస్థులు చకినాల రాజు, వేముల రఘు, లింగమల్ల సడవలి రావు, పుట్టల పోచయ్య, గంధం లచ్చయ్య, పోస్ట్ ఆఫీస్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలి

కాళేశ్వరం, మే 9,ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం పాకిస్తాన్ తో ఆర్మీ సైన్యం విజయవంతంగా పోరాడుతున్న వేల ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని భారత ఆర్మీ సైన్యానికి మద్దతుగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ ఆదేశాల మేరకు కాళేశ్వరం లోని శ్రీ కాళేశ్వర ముక్తీశ్వర స్వామి వారి దేవస్థానంలో ఉప ప్రధాన అర్చకులు ఫణీంద్ర శర్మ ఆధ్వర్యంలో స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఈవో ఎస్ మహేష్, స్థపతి వల్లినాయగం, ఎస్ ఇ దుర్గాప్రసాద్, బుర్రి శ్రీనివాస్ కాళేశ్వరం గ్రామ ప్రజలు భక్తులు ఆలయ సిబ్బంది పాల్గొన్నారు

## చెక్ పోస్ట్ వద్ద విస్తృత తనిఖీలు

కాళేశ్వరం, మే 9, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరం 15 నుండి 26 వరకు జరిగే సరస్వతి పుష్కరాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కాళేశ్వరం ఎస్సై జి తమాషా రెడ్డి ఆధ్వర్యంలో కన్నెపల్లి మూల మలుపు గల బార్డర్ చెక్ పోస్ట్ వద్ద విస్తృత తనిఖీలు చేపట్టారు ఇరు రాష్ట్రాల నుండి వచ్చి పోయే వాహనాలను తనిఖీలు చేస్తూ వాహన పత్రాలను అనుమానిత వ్యక్తులను తనిఖీలు చేసి వదిలేశారు వారి వెంట అదనపు ఎస్సై భగవత్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## పోలీసుల విస్తృత తనిఖీలు

మహదేవపూర్, మే 9, ప్రభాతవార్త



మహదేవపూర్ మండలం మేడిగడ్డ బ్యారేజీ వద్ద శుక్రవారం సివిల్ పోలీసులు, టిజీఎస్పి సిబ్బంది సంయుక్తంగా వాహనాల తనిఖీలను చేపట్టారు. తనిఖీలలో భాగంగా వాహనాల యొక్క పత్రాలను, డ్రైవర్ లైసెన్స్లను పరిశీలించారు. అనుమానిత వ్యక్తుల వివరాలను సేకరించి ప్రశ్నించి వదిలేశారు. సరస్వతి పుష్కరాలలో భాగంగా విస్తృత తనిఖీలను నిర్వహించచడం జరిగిందని మహదేవపూర్ ప్రొహిబిషనరీ ఎస్సై సాయి శశాంక్ తెలిపారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

కాటారం, మే 9, ప్రభాతవార్త

సరస్వతి పుష్కరాల దృష్ట్యా ప్రత్యామ్నాయ సరఫరాల కొరకు వల్లెంకుంట, తాడిచర్ల 33కేవి లైన్ మరమ్మతుల కారణంగా నేడు ఉదయం 8గంటల నుండి మధ్యాహ్నం 1గంట వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం వాటిల్లుతుందని విద్యుత్ శాఖ కాటారం ఏడిఈ నాగరాజు శుక్రవారం ప్రకటనలో పేర్కొన్నారు. కాటారం మండలంలోని ధన్వాడ, గంగారం, దామెరకుంట, మల్హర్రావు మండలంలోని కొయ్యూర్, రుద్రారం, తాడిచర్ల, పెద్దతూండ్ల, మల్లారం సబ్స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని తెలిపారు. కావున విద్యుత్ వినియోగదారులు విద్యుత్ సిబ్బందికి సహకరించాలని కోరారు.

## పిఏసిఎస్ నూతన కార్యాలయాన్ని సందర్శించిన బ్యాంకు అధికారులు

మహాముత్తారం, మే 9, ప్రభాతవార్త



మహాముత్తారం పిఎసిఎస్ నూతన కార్యాలయాన్ని జిల్లా సహకార అధికారి వాల్యానాయక్, ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్లు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మహాముత్తారం నందు నూతనంగా ఎఫ్పిఓలు ఏర్పాటు చేయు సందర్భంలో ఎఫ్పిఓ అకౌంట్ ఓపెనింగ్ చేయుటకు ఎస్బిఐ బ్యాంక్ మేనేజర్ కార్యాలయంకు వచ్చి సందర్శించినట్లు తెలిపారు. ఈసందర్భంగా వారిని ఎఫ్పిఓ ఏర్పాటు మరియు వరి ధాన్యం కొనుగోళ్ల ప్రక్రియ పరిశీలించడానికి కార్యాలయముకు విచ్చేసిన జిల్లా సహకార అధికారి వాల్య నాయక్ను సంఘ చైర్మన్ సోమ శాంతకుమార్, సీఈవో మార్క శ్రీధర్ శాలువతో ఘనంగా సన్మానించడం జరిగింది. కార్యక్రమంలో సొసైటీ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్తో గేదె మృతి

కాటారం, మే 9, ప్రభాతవార్త



విద్యుత్ షాక్తో గేదె మృతి చెందిన సంఘటన కాటారం మండలం బస్వాపూర్లో చోటుచేసుకుంది. బస్వాపూర్ గ్రామానికి చెందిన గడవేన సతీష్కు చెందిన గేదె మేతకు వెళ్లి విద్యుత్ స్థంభం సపోర్ట్ తీగకు ప్రమాదవశాత్తు తగిలి మృతి చెందినట్లు తెలిపారు. దీంతో రూ.50వేల నష్టం వాటిల్లినట్లు బాధితుడు గడవేన సతీష్ తెలిపాడు. ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించాలని కోరారు.

## నేడు మండల విజిలెన్స్ కమిటీ సమావేశం

కాళేశ్వరం, మే 9, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండలంలోని కాళేశ్వరంలో గల ఈఓ కార్యాలయంలో నేడు మధ్యాహ్నం 2గంటలకు మండల విజిలెన్స్ కమిటీ సరస్వతి పుష్కరాల సందర్భంగా సమావేశాన్ని నిర్వహించడం జరుగుతుందని శుక్రవారం ప్రకటన ద్వారా పేర్కొన్నారు. కావున కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో గల లాడ్జి యజమానులు, హోటల్ యజమానులు, కిరాణ షాప్, చికెన్ సెంటర్ యజమానులు హజరు కావాలని మండల విజిలెన్స్ కమిటీ సూచించింది.

## మాఉద్యోగుల ,ఉపాధ్యాయుల సహనాన్ని పరీక్షించవద్దు. సమస్యలను సత్వరమే పరిష్కరించాలి

**ఆర్కే వెంకటేశ్ డిమాండ్**

ప్రభాత వార్త ఎల్కతుర్తి



మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆర్కే వెంకటేష్ మాట్లాడుతూ ఉద్యోగుల ,ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి ఇటీవల ముఖ్యమంత్రి సెక్రటేరియట్లో నిర్వహించిన త్రిసభ్య కమిటీకి జేఏసీలో భాగంగా రాష్ట్ర శాఖ పిలుపుమేరకు పిఆర్టియు తెలంగాణ రాష్ట్ర పి ఆర్ టి యు ఉపాధ్యక్షుడు ఆర్కే వెంకటేశ్ పత్రిక విలేఖర్ల సమావేశంలో మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఉపాధ్యాయుల సమస్యలపై గతంలో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, ,శ్రీధర్ బాబు ,పొన్నం ప్రభాకర్ మంత్రులతో కమిటీ వేసి కాల యాపనకే పరిమితమ య్యారరాని అన్నారు ఏఒక్క ఉద్యోగ ,ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు.అది కేవలం తూతూ మంత్రంగా నే మిగిలిపో యామన్నారు. ఇటీవల జరిగిన ఐఏఎస్ ఆఫీసర్ల కమిటీ కూడా ఏ సమస్యల పరిష్కారము కాలేదని ప్రతి ఉద్యోగి ,రిటైర్మెంట్ కాబోయే ఉద్యోగులు తీవ్ర మనస్థాపానికి గురై ఆందోళన చెంది మరణిస్తు న్నారని , ప్రభుత్వము ప్రత్యేక శ్రద్ధ వహించి ఉద్యోగుల , ఉపాధ్యాయుల ,పెన్షనర్ల గోస పట్టించుకోకపోతే కెసిఆర్ కు పట్టిన గతే పడుతుందని అన్నారు తెలంగాణ రాష్ట్రంలో రిటైర్మెంట్తోపాటు ,ఉపాధ్యాయుల 57 డిమాండ్లతో కూడిన అన్ని సమస్యలను సత్వరమే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని ఆర్కే వెంకట్ ష్ డిమాండ్ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి!

మహబూబాబాద్ ప్రభాతవార్త





రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి చెందిన సంఘటన మరిపెడ మున్సిపాలిటీ కేంద్రంలోని 365 జాతీయ రహదారిపై గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం! మండలంలోని బాబోజి గూడెం గ్రామ శివారు పెంకుర్నా తండా కు చెందిన భూక్య. సంతోష్ (19) బొజ్జ తండాకు చెందిన గుగులోతు. కార్తీక్ (22) వీరిద్దరూ స్నేహితులు పల్సర్ బైక్ పై పని నిమిత్తం మరిపెడ బంగ్లాకు వస్తున్న క్రమంలో వాగు ఒడ్డు తండాకు చెందిన అజ్మీర. సుధీర్ అతివేగంగా వచ్చి వెనక నుండి ముందు బైక్ ను ఢీకొనడంతో ఇద్దరి తలలకు బలంగా దెబ్బలు తగలడంతో అక్కడికి అక్కడే మృతి చెందారు. సుధీర్ కు స్వల్ప గాయాలు కాగా వీరి ముగ్గురిని 108 వాహనంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రానికి తరలించారు. సంఘటన స్థలానికి మరిపెడ పోలీసులు సంతోష్, అంజమ్మ లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఓంకార శతజయంతి ఉత్సవాన్ని విజయవంతం చేయండి



మే 9, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :మే

12న వరంగల్ జిల్లా మచ్చాపూర్ లోని కామ్రేడ్ ఓంకార్ 125 అడుగుల భారీ స్మారక స్తూపం పునః ప్రారంభిస్తూ కామ్రేడ్ ఓంకార్ శతజయంతి వార్షికోత్సవ ప్రారంభ సభలను విజయవంతం చేయాలని ఏ ఐ సి టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి ఓంకార మేనల్లుడు ఎమ్మెస్ రావు పిలుపునిచ్చారు. వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు, పీడత ప్రజల ప్రియతమ నేత, అసెంబ్లీ టైగర్, మృత్యుంజయుడు, ఏం సిపిఐ(యు) వ్యవస్థాపకుడు కామ్రేడ్ మద్దికాయల ఓంకార్ ప్రజల మన్ననలు పొంది గెలిచారని ప్రజా సెవకే తన జీవితాన్ని అంకితం చేశారని అలుపెరుగని విరామమెరుగని, విరోచిత పోరాటాలు చేశారని తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటన్ని ముందు వరుసలో ఉండి నడిపించిన మహోన్నతమైన మంచి కమ్యూనిస్టు అని అన్నారు. నిస్వార్థం ఎరుగని వేలాది ఎకరాల భూములను పేదలకు పంచిన పేదల పెన్నిదని, తన నియోజకవర్గ ప్రజల సమస్యలే కాకుండా యా వత్తు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలసమస్యలను అసెంబ్లీలో ధారాళంగా వినిపించిన గొప్ప వ్యక్తి. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాలను సమగ్రంగా అభివృద్ధి జరపాలని, ఆదివాసి గిరిజనులకు స్వయం పాలన కల్పించాలని, వారి హక్కుల పట్ల ప్రత్యేక దృష్టి సారించి అమలు చేయాలని, రాష్ట్రంలోని అసెంబ్లీలో మాట్లాడుతూ ప్రభుత్వ వైఖరిని ఎండగడుతూ పేరుగాంచారు. రాష్ట్రంలో శాంతి భద్రతల విషయంలో బూటకపు ఎన్కౌంటర్లను వ్యతిరేకిస్తూ నక్సలిజం ప్రభుత్వ వైఖరి అనే అంశంపై శాసనసభలో రెండున్నర గంటలు ఏకధాటిగా ప్రసంగించి శాంతి పద్ధతుల విషయంలో ప్రభుత్వము భార్గవ కమిషన్ తనదైన శైలిలో ఒక ప్రత్యేకతను సంపాదించుకున్నారని, అసెంబ్లీ టైగర్ గా పేరు తెచ్చుకున్నారని అన్నారు. ఎన్నోసార్లు రాజకీయ ప్రత్యర్థులు గుండాలు తనను హత్య గావించడానికి అనేక ప్రయత్నాలు చేసిన అప్పటికి మరణ అంచుల దాకా వెళ్ళినా గాని ప్రజల ఆశీర్వాదాలతో మరణాన్ని సైతం గెలిచి మృత్యుంజయుడుగా పేరు గాంచారు. 1984లో ఎం సి పి ని స్థాపించి అంచలం చలుగా ఎదుగుతూ దేశవ్యాప్తంగా పార్టీని వ్యాప్తింపచేసి 2006లో ఏంసిపిఐ(యు)గా ఏర్పరి చారని మార్క్సిజంతో పాటు, అంబేద్కర్ ఆలోచన విధానం అవసరమని 1986 లోనే వర్గవ్యవస్థలో భాగమే కుల వ్యవస్థ అని ఒక పుస్తకాన్ని రాసి ప్రజలకు అందించినాడు. భారతీయ సామాజిక తత్వాన్ని చాటి చెప్పారని 1999 లో నాలుగు రాజకీయ పార్టీలను 14 కుల సంఘాలను ఏకం చేసి మహాజన ఫ్రంట్ ఏర్పాటు చేశారని, వామపక్ష పార్టీలు ఐక్యం కావాలని తపించి ఆయన నివసించే ఓల్డ్ఎమ్మెల్యే క్వార్టర్స్ వేదిక చేసుకుని 9 కమ్యూనిస్టు పార్టీలతో నిర్మాణానికి 2000 సంవత్సరం నాటి విద్యుత్ ఉద్యమ నిర్మాణానికి నాంది పలికారని, చెబుతూ పోతే ఆయన గురించి చరిత్ర అనిర్వచనియ మైనదని, అజరమరమైనదని, తరాలైన మర్చి పోనిదని, అందరికీ ఆదర్శనీయమైనదని ఆయన సేవలను కొనియాడారు.

## బడి బయట పిల్లలను గుర్తించాలిమండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి

హసన్ పర్తి, మే 9, ప్రభాతవార్త.


హసన్ పర్తి మండల పరిధిలోని వివిధ గ్రామాలలో మే 12 న ఏర్పాటు చేసుకునే కమిటీ సభ్యులతో గ్రామాల్లో తిరుగుతూ బడి బయట ఉన్న పిల్లలను గుర్తించి వారి పేర్లను నమోదు చేసుకోవాలని మండల విద్యాశాఖ అధికారి రాజిరెడ్డి తెలిపాడు. హసన్ పర్తి ఎంపీడీవో హాల్లో శుక్రవారం కన్వర్జేన్స్ ప్లాన్ ఓపెన్ స్కూల్ , ఉల్లాస్ ప్రోగ్రాం పై మండల స్థాయి సమావేశం ఏర్పాటు చేశారు .ఈ కార్యక్రమంలో మండల స్థాయి కన్వీనర్ మండల విద్యాధికారి రాజిరెడ్డి మాట్లాడారు. మే 12న గ్రామస్థాయిలో గ్రామ విద్యా కమిటీలు గ్రామ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కన్వీనర్ గా, ఏపిపిసీ చైర్మన్ కో కన్వీనర్ గా స్వయం సహాయక సంఘాలు,అధ్యక్షులు ఎన్జీవో,రిటైర్డ్ ఉపాధ్యాయులు కమిటీ సభ్యులుగా ఉంటూ కమిటీ ఏర్పాటు చేసుకొని విలేజ్ ఎడ్యుకేషన్ రిజిస్టర్ ను ఉపాధ్యాయులు



ప్రధానోపాధ్యాయులు, అంగన్వాడి టీచర్లు స్వయం సహాయక సంఘాలు వివో అధ్యక్షులు, ఎన్జీవో ల సహాయంతో బడి బయట పిల్లల విద్యార్థుల పేర్లు నమోదు చేసుకోవాలని సూచించాడు. అలాగే వయోజనులైన చదువురాని యువతి యువకులను గుర్తించి వివరాలను నమోదు చేసుకుని వారికి కూడా విద్య ను అందించే విధంగా కృషి చేయాలని తెలిపాడు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు సంపత్, రమాదేవి, రవికుమార్, ఏపిఎం ప్రభాకర్, వివిధ పాఠశాల ప్రధానోపాధ్యాయులు వీ.వో అధ్యక్షులు, స్వయం సహాయక సంఘాలు, సీఆర్పీలు, ఎంఆర్సి సిబ్బంది పాల్గొన్నారు.

## ఆపరేషన్ సింధూర్ విజయం పట్ల వర్షాతిరేకాలుటెర్రరిస్టులకు బుద్ధి చెప్పిన ఆర్మీకి సెల్యూట్

రాయపర్తి ప్రభాతవార్త మే 9



టెర్రరిస్టులకు బుద్ధి చెప్పేందుకు ఆపరేషన్ సింధూర్పేరుతో ప్రతీకార దాడులను విజయవంతంగా నిర్వహించిన ఎస్సీ సెల్ వరంగల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు సెల్యూట్ తెలియజేశారు. గత కొద్ది రోజుల క్రితం జమ్మూ కాశ్మీర్ లోని పహాల్గాంలో అమాయకులైన పర్యాటకులపై టెర్రరిస్టులు దాడి చేసి 26 మంది తమ కుటుంబ సభ్యుల ముందే కిరాతకంగా వివక్షణరహితంగా కాల్చి చంపడానికి ప్రతీకారంగా భారత్ ఎయిర్ ఫోర్స్ బార్డర్ లైన్ కు వంద కిలోమీటర్ల లోపు ఉన్న ఉగ్రవాద క్యాంపులే టార్గెట్ గా పాక్ లోని 4 పిఓకే లోని 5 ఉగ్రవాదుల స్థావరాలపై బుధవారం అర్ధరాత్రి మెరుపు దాడి చేసి టెర్రరిస్టు అడ్డలను, మోలిక సదుపాయాలను సైతం ధ్వంసం చేసి దుండగులను హతమార్చి తగిన బుద్ధి చెప్పడం భారతీయులందరికీ గర్వకారణమన్నారు. భారతదేశం ముస్లింలు ఏరి కోరి ఎంచుకున్న మాతృదేశం భారత్ పై తమ ప్రాణాలు అర్పించడానికి ఎల్లప్పుడూ ముందు వరుసలో ఉంటారని మరోసారి నిరూపితం అయిందని అన్నారు. గతంలో 1965 లో జరిగిన భారత్ పాక్ యుద్ధాన్ని నేతృత్వం వహించింది. బ్రిగేడియన్ ఉస్మాన్ అయితే ఇప్పుడు జరిగిన జరిగిన పాకిస్తాన్ ఉగ్రవాద స్థావరాలపై దాడిని లెఫ్ట్ నెంట్ కర్నల్ సోఫియా ఖురేషి నేతృత్వం వహించటం భారతదేశ ప్రతి పౌరుడికి గర్వకారణం అని అన్నారు. ఇప్పటికైనా పాకిస్తాన్ టెర్రరిస్టుల పెంచి పోషించే దృష్టి బుద్ధిని విడనాడాలని లేనిచో తగిన మూల్యం చెల్లించకొక తప్పదని హెచ్చరించారు. దేశానికి ఇంకా ప్రమాదం పొంచి ఉన్నందున బార్డర్ ప్రాంతాలలోని ప్రజలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తగిన రక్షణ చర్యలు చేపట్టాలని గబ్బెట బాబు విజ్ఞప్తి చేశారు.

## మాజీ చైర్మన్ ను పరామర్శించిన మాజీ మంత్రి హరీష్ రావు

ప్రభాతవార్త సుబేదారి:

కూడా మాజీ చైర్మన్ మర్రి యాదవ రెడ్డి తల్లి మర్రి వెంకటమ్మ ఇటీవల అనారోగ్యంతో పరమపదించగా హనుమకొండలోని తన నివాసానికి వెళ్లి,కుడా మాజీ చైర్మన్ మరియు అతని కుటుంబ సభ్యులను మాజీ మంత్రి సిద్ధిపేట శాసనసభ్యులు తన్నీరు హరీష్ రావు పరామర్శించారు. వారి వెంట హనుమకొండ బి.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్,మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి,హుజురాబాద్ శాసనసభ్యులు పాడి కౌశిక్ రెడ్డి, మాజీ కమిషన్ చైర్మన్లు ఎర్రోళ్ల శ్రీనివాస్,బండ శ్రీనివాస్, నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి,బండి రజనీ కుమార్,చింతల యాదగిరి,పులి రజినీకాంత్, జోరిక రమేష్, కంజర్ల మనోజ్,బుద్ధ వెంకన్న,పొలపెల్లి రాంమూర్తి, సత్యనారాయణ,సంపత్ రెడ్డి,రమేష్, వీరస్వామి,టి జి ఎ నాయకులు డాక్టర్ మోటె చిరంజీవి,రవీందర్ రెడ్డి, సంజీవరెడ్డి,కిషన్,ప్రేమ్ సాగర్ రావు,శ్యామ్ తోపాటు తదితరులు పాల్గొన్నారు.






## జిల్లా రిసోర్స్ పర్సన్ల ఐదు రోజుల శిక్షణ కార్యక్రమ ముగింపు

ప్రభాతవార్త హన్మకొండ విద్యా విభాగం మే 9 :



స్థానిక కాజీపేటలోని బాలవికాస శిక్షణా కేంద్రంలో జరుగుతున్న 33 జిల్లాల నుండి వచ్చిన జిల్లా రిసోర్స్ పర్సన్ల రాష్ట్రస్థాయి ఐదు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో వరంగల్ పాఠశాల విద్యా శాఖ ఆర్ జె డి సత్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా సాంఘిక శాస్త్రం, గణితశాస్త్రం డీఆర్పీలను ఉద్దేశించి మాట్లాడుతూ త్వరలో జిల్లా స్థాయిలో జరగనున్న ఉపాధ్యాయ శిక్షణకు డిఆర్పీలు సిద్ధంగా ఉండాలని కోరారు. రాష్ట్ర శిక్షణ కార్యక్రమంలో నేర్చుకున్న అంశాలకు అదనంగా మరికొన్ని అంశాలు జోడిస్తూ శిక్షణా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించాలని సూచించారు. పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచడంపై ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపేలా వివరించాలని డిఆర్పీలకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ ఈఆర్టీ కోర్సు కోఆర్డినేటర్లు ఎల్లయ్య, గణపతి, సాంఘిక శాస్త్రం మరియు గణిత శాస్త్రాల రాష్ట్ర రిసోర్స్ పర్సన్లు, రాష్ట్ర సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం అధ్యక్షుడు రథంగపాణి రెడ్డి పాల్గొన్నారు.

## ఆర్ట్స్ కాలేజీలో ఈనెల 10,11న అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ తరగతులు

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 9:

స్థానిక ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో ఈనెల 10న (రెండవ శనివారం) 11న (ఆదివారం) అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ దూరవిద్య తరగతులు ఉంటాయని కోర్స్ కోఆర్డినేటర్ సుంకర జ్యోతి ఒక ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎమ్.ఏ తెలుగు,ఇంగ్లీష్, పొలిటికల్ సైన్స్ ప్రథమ సం ఎం కామ్ ప్రథమ, ఎంఎస్సీ బోటనీ,జువాలజీ, మ్యాథమెటిక్స్ ప్రథమ, ద్వితీయ సం, ఎమ్ ఎల్ ఐ ఎస్సీ మరియు బి ఎల్ ఐ ఎస్ సి రెండవ స్పెల్ క్లాసులు ఉంటాయని తెలిపారు కావున విద్యార్థులందరూ సకాలంలో తరగతులు హాజరై లబ్ధి చెందాలని కోరారు.

## ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంచాలి

ప్రభాతవార్త హనుమకొండ విద్యా విభాగం మే 9

: హనుమకొండ జిల్లా కలెక్టర్ సమావేశ మందిరంలో ఈరోజు జరిగిన ప్రధానోపాధ్యాయుల సమావేశంలో ప్రభుత్వ పాఠశాలల్లో రాబోయే విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు పెంచాలని జిల్లా విద్యాశాఖ అధికారిణి శ్రీమతి డి. వాసంతి తెలిపారు. జిల్లాలో జీరో స్కూలు ప్రధానోపాధ్యాయులతో పాటు 20 లోపు నమోదు ఉన్న ప్రధానోపాధ్యాయులతో ఈరోజు సమావేశం ఏర్పాటు చేసి జిల్లాలో ప్రతి విద్యా సంవత్సరంలో విద్యార్థుల నమోదు తగ్గుతుందని దానికి కారణాలను అన్వేషించాలని, పాఠశాలల్లో విద్యార్థుల నమోదుకు తల్లిదండ్రులలో నమ్మకాన్ని పెంచాలని, దానికోసం ప్రధానోపాధ్యాయులు తమ ఉపాధ్యాయులతో ప్రత్యేక కార్యాచరణ ప్రణాళిక రూపొందించుకుని, వేసవి సెలవుల్లోనే దానిని అమలు చేయాలని తెలిపారు. 20 లోపు విద్యార్థుల నమోదు ఉన్న పాఠశాలలు జిల్లాలో 196 ఉన్నాయని, రాబోయే విద్యా సంవత్సరములో ఈ పాఠశాలల్లో ఘననీయంగా విద్యార్థుల నమోదు పెంచడానికి ఈరోజు ప్రధానోపాధ్యాయులతో సమావేశము ఏర్పాటు చేసి, వారికి తగు సూచనలు చేశారు. గౌరవ ప్రిన్సిపల్ సెక్రటరీ ఆదేశాల ప్రకారము బడిబాట కార్యక్రమం వరకు వేచి చూడకుండా తల్లిదండ్రులతో మాట్లాడుతూ, సమాజ భాగస్వామ్యాన్ని పెంపొందిస్తూ, రేపటి నుండే ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని ఆమె తెలిపారు. వచ్చే విద్యా సంవత్సరంలో గుణాత్మక విద్య అమలు కోసం నిర్వహించాల్సిన కార్యక్రమాలను కూడా ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గుణాత్మక విద్య సమన్వయకులు ఏ. శ్రీనివాస్ , కమ్యూనిటీ మొబిలైజేషన్ అధికారి బి. సుదర్శన్ రెడ్డి, జెండర్ ఈక్విటీ కోఆర్డినేటర్ సునీత, ప్లానింగ్ కోఆర్డినేటర్ మహేష్ , రఘు చంద్రరావు, డిఎల్ఎమ్టి రఘు, రాజు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు సమ్మర్ క్యాంప్. ఎంఇఓ మేనక

*మంగపేట మే9, ప్రభాతవార్త.*



మంగపేట మండలంలో వేసవి కాలం దృష్టిలో ఉంచుకొని రాష్ట్ర విద్యాశాఖ సమ్మర్ క్యాంపులను ఏర్పాటు చేయడం జరిగినది మన మంగపేట మండలంలో జడ్పీహెచ్ఎస్ కమలాపూర్ మరియు జడ్పీహెచ్ఎస్ రాజపేట యందు ఏర్పాటు చేయడం జరిగినది ఈ రోజున మండల విద్యాశాఖ అధికారిని పి మేనక సమ్మర్ క్యాంపులను ప్రారంభోత్సవం చేసినారు ప్రతిరోజు ఉదయం 8 గంటల నుంచి 11 గంటల వరకు ఉచితంగా డాన్స్ ఈజీ మ్యాథ్స్ సైన్స్ ప్రయోగాలు మరియు డ్రాయింగ్ పై అవగాహన కల్పిస్తూ నేర్పించడం జరుగుతుంది. ఈ కార్యక్రమం ఈనెల తొమ్మిదో తేదీ నుండి 15 రోజులపాటు అనగా 23వ తేదీ వరకు నిర్వహించడం జరుగుతుంది ఈ కార్యక్రమాన్ని మండలంలోని విద్యార్థిని విద్యార్థులు ఒకటవ తరగతి నుండి తొమ్మిదవ తరగతి వరకు చదివే అందరూ విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని మేనక తెలిపారు.

## కాంట్రాక్టర్ నిరక్ష్యం, పొంచివున్న ప్రమాదం

*మంగపేట మే 9, ప్రభాతవార్త.*

మల్లూరు గ్రామంలోని వాగు నుంచి శ్రీ హేమాచల లక్ష్మీ నృసింహ స్వామి ఆలయానికి విశ్రాంతి మండపం మీదుగా వెళ్లే ప్రధాన రహదారి మూడేళ్ల కింద వచ్చిన భారీ వర్షాలకు కొట్టుకు ప్రమాదకరంగా మారింది. దీంతో నర్సింహసాగర్, పూరెడుపల్లి, మల్లూరు పంచాయతీలకు చెందిన ప్రజలు కాలినడకన గుట్టకు వెళ్లే ఈ రహదారి పై నడిచి వెళ్లేందుకు ఇబ్బందులు పడుతున్నారు. 2021 లో బీఆర్ఎస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న అజ్మీరా చందూలాల్ మల్లూరు ప్రధాన రహదారి కమాన్(ఆర్చీ) నుండి గుట్ట వరకు 4 కిలోమీటర్ల రోడ్డు డబుల్ లేన్ విస్తరణతో పాటు మల్లూరు వాగు నుండి విశ్రాంతి మండపం మీదుగా గుట్ట రోడ్డుకు కలిసేలా ఆర్ అండ్ బీ నుండి సుమారు 4 కోట్లను మంజూరీ చేసి రోడ్ల పనులను సాయిదత్త కన్స్ట్రక్షన్ కు అప్పగించి ప్రారంభించారు. ఐతే కిలోమీటరు వరకు రోడ్డు పనులు చేసిన తర్వాత ఫారెస్ట్ అధికారులు పనులను అడ్డుకోవడంతో గుత్తేదారు మధ్యలోనే ఆపి వెళ్లిపోయారు. ఈ క్రమంలోనే విశ్రాంతి మండపం రోడ్డు సైతం భారీ వర్షాల వరదలకు కొట్టుకొని పోయి నడిచేందుకు ప్రమాదకరంగా మారింది. దీంతో మూడు పంచాయతీలకు చెందిన ప్రజలు ఆ రోడ్డు పై కాలినడకన పోవాలంటే జంకుతున్నారు. ఇప్పటికైనా ఆర్ అండ్ బీ అధికారులు స్పందించి రోడ్డు పనులు చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## భారత సైనికులకు మద్దతుగా రామప్పలో పూజలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



ఉగ్రవాదంపై భారత్ జరుపుతున్న ధర్మ యుద్ధంలో ఆపరేషన్ సింధూర్ విజయవంతంగా పూర్తి అవ్వాలని, భారత సైన్యం, ప్రజలు సుభిక్షంగా ఉండాలని కమిషనర్ దేవాదాయ ధర్మదాయశాఖ హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు మండలంలోని రామప్ప రామలింగేశ్వరస్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. పరిశీలకులు కవిత, ఈఓ శ్రీనివాస్, ఆలయ అర్చకులు హరీష్ శర్మ, ఉమాశంకర్, దేవాలయ సిబ్బంది, పురావస్తుశాఖ సిబ్బంది, మరియు టూరిజం గైడ్లు విజయ్, వెంకటేష్ లు స్థానిక ప్రజాప్రతినిధులు, భక్తులు పాల్గొన్నారు.

## భారత సైన్యానికి మద్దతుగా దేవాలయంలో ప్రత్యేక పూజలు

### ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని వేడుకోలు

*ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):*



దేవాదాయ శాఖ పిలుపుమేరకు శుక్రవారం మండలంలోని ఎల్లారెడ్డిపల్లి గ్రామంలో హనుమాన్ భక్తులు, గ్రామస్తులు గ్రామంలోని అభయాంజనేయ స్వామి దేవాలయంలో భారత సైన్యానికి మద్దతుగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకుడు కొలనుపాక సదాశివుడు ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి హనుమాన్ భక్తులకు, గ్రామస్తులకు మనోధైర్యాన్ని ప్రసాదించారు. ఆపరేషన్ సింధూర్ లో పోరాడుతున్న భారత్ సైన్యానికి ఎలాంటి హాని జరగకుండా చూడటంతో పాటు శత్రు సైన్యం నశించే విధంగా చూడాలని ఆంజనేయస్వామిని వేడుకున్నారు. అదేవిధంగా ఆపరేషన్ సింధూర్ కార్యక్రమం విజయవంతం కావాలని ఆలయంలో స్వామివారిని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు బేతి సతీష్, బైకని కుమార్, బేతి సదానందం, బొల్లవేన నరేష్, గంధ్రకోట రమేష్, బోయిని నరేందర్, కొలనుపాక సంపత్, కొలనుపాక శివుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## వెంకటాపురం మండల విద్యార్థులకు సమ్మర్ క్యాంప్2025

### వెంకటాపురం(నూగూరు)

### మండల విద్యాధికారి జి వి వి సత్యనారాయ

*ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం),ప్రభాత వార్త:*



విద్యార్థులకు సృజనాత్మకతను పెపొందించేందుకు యంగ్ ఇండియా సమ్మర్ క్యాంప్ ప్రారంభించినట్లు మండల విద్యాధికారి జి వి వి సత్యనారాయణ ప్రకటనలో పేర్కొన్నారు. వెంకటాపురం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. రాష్ట్ర,జిల్లా విద్యాశాఖ అధికారుల ఆదేశాల మేరకే ఈ కార్యక్రమాన్ని ప్రారంభించమన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ ఉదయం 9 గంటల నుండి 11 గంటల వరకు సుమారు 2 గంటలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. మండలంలోని 6 నుండి 9 వ తరగతి వరకు చదివే అందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోవలన్నారు. ఈ సమ్మర్ క్యాంప్ లో ఆటలు,పాటలు,డ్రాయింగ్,యోగా,కరాటే,డాన్స్,కంప్యూటర్,స్పోకెన్ ఇంగ్లీష్ నేర్పించబడతాయన్నారు. ఆసక్తి గల అందరు విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రకటనలో తెలిపారు. ఈ క్యాంప్ ఇన్చార్జ్ గా ఉపాధ్యాయులు చింత శేష నరసింహారావు,పశువుల సూర్య నారాయణ,బి శ్రీనివాస్ లు వ్యవహరిస్తారన్నారు.

# ములుగు వార్త

## నిర్మాణ పనులు పూర్తి కావస్తున్న జిల్లా గ్రంథాలయ భవనం

*ములుగు, మే 9, ప్రభాతవార్త :*



ములుగు జిల్లా కేంద్రంలో పాఠకుల సౌకర్య కోసం నిర్మాణం చేస్తున్న గ్రంథాలయ భవనం పనులు పూర్తిగా వస్తున్నాయి. ములుగు జిల్లా కాకముందు ములుగు పట్టణం కోసం ఏర్పాటు చేసిన గ్రంథాలయ భవనం పాఠకులకు అంతగా సౌకర్యంగా లేదు. ములుగు జిల్లా ఏర్పాటు అయిన తర్వాత, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేలాది ప్రభుత్వం ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇవ్వడంతో విద్యార్థులు నిరుద్యోగులు వేలాదిమంది పోటీ పరీక్షలకు సిద్ధమయ్యారు. ఈ క్రమంలో ములుగు జిల్లా పరిధి నుండి ప్రతిరోజు వందల సంఖ్యలో విద్యార్థులు గ్రంథాలయ భవనానికి విచ్చేసి, అందుబాటులో ఉన్న పుస్తకాలను చదువుకొని పోటీ పరీక్షలకు సన్నద్ధమయ్యారు. అలాగే గ్రంథాలయానికి విచ్చేసే పాఠకులు మలమూత్ర విసర్జన చేయడానికి ఎలాంటి మరుగుదొడ్లు లేక ఇబ్బంది పడేవారు. గ్రంథాలయానికి చుట్టు ప్రహరీ గోడ లేకపోవడంతో పందులు కుక్కలు పశువులు వచ్చి పరిసరాలను కలుషితం చేస్తుండేది. ఇది గమనించిన జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోతు రవి చందర్ మంత్రి సీతక్క దృష్టికి పాటకుల సమస్యలను తీసుకెళ్లారు. స్పందించిన సీతక్క నూతన గ్రంథాలయ భవన నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. రూ. 6 లక్షలతో మరుగుదొడ్లు, రూ.5 లక్షలతో ఫర్నిచర్, రూ.5 లక్షలతో ప్రహరి గోడ, మరో రూ. 5 లక్షలతో పత్రికలు చదువుకునేందుకు ప్రత్యేక హాలు నిర్మాణం చేపట్టారు. యుద్ధ ప్రాతిపదికన నిర్మాణ పనులు జరుగుతుండగా, దాదాపుగా నిర్మాణ పనులు పూర్తిగా వచ్చాయి. త్వరలో పాఠకులకు అన్ని సౌకర్యాలతో గ్రంథాలయం అందుబాటులోకి రానుంది.

## ప్రజల ఆరోగ్యమే అధికారులక్ష్యం,,!!

### ప్రజల కోసం ముమ్మరంగా పారిశుధ్య పనులు వార్డుల వారిగా తాగునీటి సౌకర్యం,

### పనులను చూసి అభినం దించి న ఎంపిడీ ఓ,,

### స్పెషల్ ఆఫీసర్ దేవరాజ్

*తాడ్వాయి ప్రభాతవార్త (మే09)*



ప్రజల ఆరోగ్యమే పరమావధిగా చూస్తూ అదేలక్ష్యంగా పనులు చేయిస్తు న్నారు. మండలంలోని రంగాపురంలో బస్టాండు ఏరియా, కొత్తపెల్లి, ఎస్సీ కాలనీ, ప్రధానరహదారి, ముఖ్యమైన కూడల్లో చెత్త,చెదారం లేకుండా గ్రామంలో పనులు ముమ్మరంగా చేపిస్తున్నారు. అటు భద్రాద్రి కొత్తగూడెం, ఇటు ములుగుజిల్లాకు సరిహద్దు ప్రాంతంమైన రంగాపురం గ్రామం ఉంటుంది. పంచాయితీ కార్యదర్శి రవికుమార్ ఈపనులను పరిశీలిస్తూ, చేపిస్తూన్నారు. పై అధికారుల ఆదేశాల మేరకు ప్రజల ఆరోగ్యమే లక్ష్యంగా ప్రతిరోజు ఏదోక పనిచేస్తుండటం అందరికి ఆనందంగా ఉందంటున్నారు. పంచాయితీ కారోబార్లు కార్మికులు ఎండతీవ్రత ఉన్నప్పటికి పనులను చేయించడం సంతృప్తినిస్తున్నాయి. ఇదిలా ఉండగా తాగునీళ్లకు ఇబ్బందులు పడకుండా వార్డుల వారిగా సమస్య ఎక్కడ ఏర్పడితే అక్కడ చేతిపంపులు, బోర్లుమరమ్మతులు చేయించి తాగునీటికి ఏలోటురాకుండా సౌకర్యం కల్పిస్తూన్నారు. ప్రజలనుంచి మన్ననలు పొందుతున్నారు అన్నివర్గాల ప్రజలు అభినందిస్తున్నారు. ఎంపిడి ఓ,స్పెషల్ ఆఫీసర్ దేవరాజ్ పనులను పరిశీలించి అభినందించారు. గ్రామస్తులు వడదెబ్బలకు గురికాకుండా ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లను ఆశావర్కర్లతో పంపిణీచేపిస్తున్నారు. ఎండలోబయటకు వెళ్లితే వేడదెబ్బకు గురై అనారోగ్యానికి లోనవుతారని అవగాహన కల్పిస్తూ, ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కార్యదర్శి సూచనలిస్తున్నారు. కారోబార్ జవ్వాజి కాంతారావు మరొకరు చేదోడు, వాదోడుగ నిలుస్తూ పనులను చేపిస్తున్నారు.

## పీ హెచ్ సి వైద్యులతో డిఎం అండ్ హెచ్ఓ టెలి కాన్ఫరెన్స్

*ములుగు, మే 9, ప్రభాత వార్త :*

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయం నుండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో పనిచేస్తున్న వైద్యాధికారులతో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్. గోపాలరావు నూతనంగా ప్రవేశపెట్టిన ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం మీద టెలికాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు .ఈ సమీక్ష సమావేశంలో వైద్య అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ, ఈ. హెచ్. ఎం. ఐ. ఎస్ !!ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం అనే కొత్త పోర్టల్ ను రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా చేపట్టిందని తెలిపారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వైద్య సేవల కొరకు వచ్చే వ్యాధిగ్రస్తులు, తమవెంట ఆధార్ కార్డుతో రావాలని, వారి వివరాలను మొదలు రిజిస్ట్రేషన్ యందు నమోదు చేసుకున్న తర్వాత వైద్యాధికారి వద్దకు పోవాలని, అచట రోగి లక్షణాలను అడిగి తెలుసుకుని, అట్టి వివరాలను వైద్యాధికారి ఈ పోర్టల్ లో నమోదు చేసి, ఏదేని పరీక్షలు అవసరమైనచో ల్యాబ్ టెక్నీషియన్ వద్దకు పంపించాలని, ల్యాబ్ టెక్నీషియన్ రోగి పరీక్షల వివరాలను పోర్టల్ లో నమోదు చేసుకొని, వైద్యాధికారి వద్దకు పంపించాలని అటు తరువాత వైద్యాధికారి రోగి లక్షణాలను బట్టి రాసిన మందుల కొరకు ఫార్మసీ ఆఫీసర్ వద్దకు పంపించాలన్నారు. ఈ ఎలక్ట్రానిక్స్ హెల్త్ మేనేజ్మెంట్ ఇన్ఫర్మేషన్ సిస్టం ద్వారా రోగి వివరాలు, రోగి వ్యాధి, చికిత్స వివరాలు ఈ పోర్టల్ లో సంక్షి ప్తమై ఉంటాయని దీని ద్వారా మళ్లీ ఏదేని అవస్థతో గాని ,వ్యాధితో గాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చినప్పుడు ఈ పోర్టల్ లో నిక్షి ప్తమైన వివరాలు రోగికి ఉపయోగపడతాయని తెలిపారు. కావున ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో వైద్యాధికారులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి వచ్చే వ్యాధిగ్రస్తులకు ఆధార్ కార్డుతో రావాలని, వారికి అవగాహన కల్పించాలని టెలికాన్ఫరెన్స్ ద్వారా వైద్యాధికారులకు డి.ఎం. అండ్ . హెచ్. ఓ వివరించారు. కార్యక్రమంలో ప్రోగ్రామ్స్ డాటా ఎంట్రీ ఆపరేటర్స్ సతీషులు పాల్గొన్నారు.

# కబ్జా కోరల్లో పకీర్ షా వళి గుట్ట

**చుట్టూ కబ్జా వీరులే**

**కాపాడుకుంటాం**

**ముస్లిం సోదరులు**

ప్రభాత వార్త ఎల్కతుర్తి

మండలంలోని దామెర గ్రామంలో అతి పురాతనమైన పకీర్ షావలి గుట్ట రాగి తో కూడిన పట్టా ఆనవాళ్లను దామెర పక్క ఉన్నందున దాదాపు 500 ఎకరాలతో కూడిన గుట్టను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్క పౌరునికి ఉంది పకి ర్ష వళి ( దర్గా గుట్ట) వక్ఫ్ బోర్డ్ ఆధీనములో ఉన్నప్పటికీ నక్షా ఆధారంగా వళి చనిపోక ముందు మహమ్మద్ అక్బర్ పెరు మీద రాగి తో తయారు చేసిన పట్టా పోలిన ఆధారాలు ఉన్నయని కొన్ని వందల ఏండ్ల నుండి గుట్ట ఆధారంగా ఉగాదిరోజున హిందువులు ముస్లిములు రాష్ట్రాల నుండి కాకుండా జిల్లాల నుండి దామెర గ్రామానికి చేరుకొని గుట్టపై ఉన్న దర్గాను దర్శించుకుని భక్తులు కోరికలు తీర్చుకుంటారు ఎలాంటి ఆధారాలు లేకుండా భక్తులు కులమతాలకతీతంగా సోదరా భావంతో పండుగ రోజున దర్గా దర్శించుకుని గుట్టపైనే సేద తీర్చుకొని కోరికలు తీర్చుకుంటారు ప్రతి యేడు జాతర జరుపుకున్న క్రమంలో రాను



రాను గుట్ట చుట్టూ వ్యవసాయ భూములు ముందు భాగం నివేశ స్థలాలు ఉన్నందున .. వ్యవసాయ భూములు నివేశ స్థలాలను కబ్జా విరుల కోరల్లో చిక్కుకొని ఉన్నందున ప్రతి సంవత్సరం ఉగాది రోజున జరుపుకునే పండుగ రోజున భక్తులకు రాకపోకల తో పాటు దుకాణ సమోదాయాలను ఏర్పాటు చేసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని ముస్లిం సోదరులు మీడియా ద్వారా వివరించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అతి పురాతనమైన ప్రకిసావుల గుట్ట చుట్టూ ఉన్న ప్రాంతాల వ్యవసాయదారులు కబ్జాల కు గురి చేస్తు న్నారని మైనార్టీ సోదరులు ఐక్యంగా పోరాడుతూ పక్కిర్ష వలి గుట్టను కాపాడుకోవాలని అన్నారు అదేవిధంగా గుట్టను ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకొని పర్యాటక క్షేత్రాన్గా ఏర్పాటు చేసుకోవాలని అన్నారు పక్రిస వలి గుట్టను కాపాడుకోనుటకు ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉండాలని అన్నారు గుట్ట ఏరియాను దాదాపు 500 ఎకరాల విస్తరించి ఉందని నైజాం ప్రభుత్వం 1950వ సంవత్సరంలో తామర పత్రం (రాగి కంచుతో) ఏర్పాటు చేసిన పట్టా అక్బర్ పేరు మీద ఉందని1951 లో కమ్యూనిస్టు పార్టీ నాయకులు రావి నారాయణ రెడ్డి . బద్దం భాల్ రెడ్డి. బద్దం ఎల్లారెడ్డి రౌతు లచ్చన్న మొదలగు వారు భువన గిరి నుండి వచ్చి రజా కారులకు వ్యతిరేకంగా వచ్చి గుట్ట ప్రాంతములో ఉన్నారని. రజా కారులు కూడా పకిర్ష వలి గుట్టను పర్యవేక్షి ంచి ఈప్రాంతలను ఆధీనములో కి తీసుకొని తమకు తామర పత్రం ఇచ్చారని దానిపై పూర్తి హక్కులు సాధించుకున్నామని ఈ సందర్భంగా అన్నారు..... కబ్జాలు చేస్తే ఊరుకోన్ని రైతులు కాలని వాసులు పక్కిర్ష వలి గుట్టమట్టు కబ్జాలు చేసి న ఇండ్లు కట్టిన మాయొక్క బోర్డు ఆధీనములో తరువాత స్వాధీన పర్చుకుంటామని ఎలాంటి నిర్మాణాలు చేపట్టిన స్వాధీనము చేసుకుంటామని ఈసందర్భంగా ముస్లిం సోదరులు అన్నారు..



## నాలాల పూడికతీత వేగవంతంగా పూర్తి చేయండి

**వరంగల్ మేయర్ గుండు సుధారాణి**

**బొందివాగు, భద్రకాళి నాలాల్లో డీసిల్టింగ్ ప్రక్రియ క్షేత్ర స్థాయిలో మేయర్ పరిశీలన**

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త




నాలాల పూడికతీతలో వేగం పెంచి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలని గ్రేటర్ వరంగల్ నగర మేయర్ శ్రీమతి గుండు సుధారాణి అధికారులను ఆదేశించారు. శుక్రవారం బల్దియా పరిధిలోని బొందివాగు, మ్యూజికల్ గార్డెన్స్ వద్ద భద్రకాళి నాలా లో కొనసాగుతున్న పూడికతీత ప్రక్రియను మేయర్ క్షేత్ర స్థాయి లో పరిశీలించారు. ఈ సందర్భం గా మేయర్ గ్రేటర్ వరంగల్ నగరం ముంపు నివారణలో భాగంగా నగరంలోని భద్రకాళి, బొందివాగు, నయింనగర్, దర్గా కాజీపేట, శాకరాశికుంట, చిన్నవడ్డేపల్లి, శివనగర్, వరంగల్ 12 మోరీల నుండి అలంకార్ బ్రిడ్జి వరకు నాలల పూడికతీత, నంది హిల్స్ నుండి జూ పార్క్ వరకు గల నాల, తిరుమల జంక్షన్ నుండి ప్రెసిడెంట్ స్కూల్ వరకు, అమరావతి బ్రిడ్జి నుండి ప్రెసిడెంట్ స్కూల్ వరకు కప్పనాల పూడికతీత, ప్రెసిడెంట్ స్కూల్ నుండి నయూమ్ నగర్ బ్రిడ్జి వరకు, ఎస్సీ హాస్టల్ నుండి పోస్టల్ కాలనీ మస్జిద్ వరకు, వడ్డేపల్లి ప్రశాంత్ నగర్ నుండి చైతన్యపురి ప్రధాన రోడ్డు వరకు, దర్గా రైల్వే గేట్ నుండి సెంట్ గ్యాబ్రియల్ స్కూల్ వరకు గల నాలాలు, కప్పనాల బాక్స్ డ్రెయిన్స్, నాలలతో పాటు అంతర్గత నాలల పూడికతీత సుమారు కోటి రూపాయల వ్యయంతో చేపడుతున్న దృష్ట్యా వర్షాకాలం ప్రారంభానికి ముందే ఆయా పనులు పూర్తి స్థాయిలో జరగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జి ఎస్ ఈ శ్రీనివాస్. ఏఈలు ముజమ్మిల్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## పదవరోజుకు చేరుకున్న భద్రకాళి బ్రహ్మోత్సవాలు

### గౌడ సంఘం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

వరంగల్ మహానగరంలో చరిత్ర ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళి దేవస్థానంలో భద్రకాళి భద్రేశ్వరుల శ్రీ కళ్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారంతో 10వ రోజుకు చేరుకున్నాయి. శుక్రవారం అమ్మవారికి ఉదయం సేవా సాయంకాలం పుష్పరథ సేవపై అమ్మవారిని ఊరేగించారు. బ్రహ్మోత్సవాలలో ఉభయ దాతలుగా తెలంగాణ గౌడ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బోన గాని యాదగిరి గౌడ్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు బైరి రవికృష్ణ గౌడ్ ల ఆధ్వర్యంలో అనేకమంది గౌడ కుల పెద్దలు అమ్మవారికి పట్టు వస్త్రాలు పూలు పండ్లు పూజా ద్రవ్యములు శిరస్సు మీద ధరించి నేల తాళాలతో వేద స్వస్తితో అమ్మవారి గుడిలోకి ప్రవేశించి అమ్మవారికి సమర్పించారు. అనంతరం అమ్మవారికి సోడా షోడశోపచార పూజ చరిపి అమ్మవారి అనుజ్ఞతో స్నప మండ పంలోకి ప్రవేశించి అమ్మవారికి అభిషేకం నిర్వహించారు. అనంతరం బలిహరణ జరిపి శరభ వాహన సేవ నిర్వహించారు. ఈ వాహన సేవలో భక్తులు వందలాదిగా భద్రకాళీ శరణం మమ శరభ శరభ అంటూ నామస్మరణతో ఆలయం మార్మోగింది. దాదాపు 3 వేల మంది భక్తులకు గౌడ సంఘం వారి ఆధ్వర్యంలో మహాన్నదానం ఏర్పాటు చేశారు. శుక్రవారం కూడా కావడంతో భక్తులు దేవాలయానికి పోటెత్తారు. ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు జనగం శ్రీనివాస్ గౌడ్, రాష్ట్ర మెడికల్ అండ్ హెల్త్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు బత్తిని సుదర్శన్ గౌడ్, రాష్ట్ర కార్యదర్శి భయ్యగోని కుమారస్వామి గౌడ్, రంగసాపేట డివిజన్ కార్పొరేటర్ తెలంగాణ గౌడ సంఘం రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు పోశాల పద్మ గౌడ్, దూలం నీరజా రాజేందర్ గౌడ్, అనంతుల రమేష్ గౌడ్ కోల రాజేష్ గౌడ్, శ్యామ్ గౌడ్ మరియు వివిధ జిల్లాల గౌడ సంఘం నాయకులు, నగర ప్రముఖులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రతిరైతు బోరుబావుల వద్ద ఇంకుడుగుంతలు తీయాలి

**- మణుగూరు ఏడీఏ బి.తాతారావు**

మణుగూరు, ప్రభాతవార్త, మే 09 :

ప్రతిఒక్కరైతు బోరుబావుల వద్ద, నీరు చేరుకునే పల్లపు ప్రదేశం వద్ద ఇంకుడుగుంతలు తీయాలని మణుగూరు ఏడీఏ బి.తాతారావు అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలం గుట్టమల్లారం రైతువేదిక వద్ద మూడు ఇంకుడుగుంతలకు శంకుస్థాపన చేసి మాట్లాడారు. ప్రతిరైతు నీరు చేరుకునే పల్లపు ప్రదేశం వద్ద నీటిగుంతలు తీయడం వల్ల నీరు వృధా పోకుండా భూమిలోకి ఇంకి భూగర్భజలాలను పెంచి భవిష్యత్ తరాలకు నీటికొరత లేకుండా చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో మణుగూరు ఏఈవో కొమరం లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 20న సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**- సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 09 :

ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఏజే.రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక సీపీఎం కార్యాలయంలో జరిగిన సీఐటీయూ సదస్సులో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలోని బీజేపీ ఎన్డీఏ ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తుందని, దేశంలో మతవిద్వేశాలు రెచ్చగొడుతుందని అన్నింటికి వ్యతిరేకంగా ఈనెల 20న దేశవ్యాప్త సార్వత్రికసమ్మె నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ సమ్మెలో అన్నివర్గాల కార్మికులు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కేంద్రప్రభుత్వం తీసుకొచ్చిన 4లేబర్‌కోడ్‌లను వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సత్రపల్లి సాంబశివరావు, ఉప్పుతల నర్సింహారావు, శైలజ, పద్మ, అరుణ, సురేష్, హేమంతరావు, సూరయ్య, రమణ, నాగేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహామీ కూలీ రేట్లు పెంచాలి

మణుగూరు, ప్రభాతవార్త, మే 09 :

ఉపాధి హామీ పథకానికి కేంద్రప్రభుత్వం తక్కువ నిధులు కేటాయించిందని, పెరిగిన ధరలకు అనుకూలంగా ఉపాధిహామీ కూలీల రేట్లు పెంచాలని సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు మండలంలో ఉపాధి హామీ పనులను పరిశీలించి మాట్లాడారు. ఉపాధిహామీ పథకంలో 200లరోజుల పనిదినాలు నిర్ణయించినప్పటికీ పెరిగిన ధరలకు అనుగుణంగా రూ.700లు రోజువారీ కూలీ ఇవ్వాలని డిమాండ్ చేశారు.

## ఈ నెల 13న పాలిసెట్ పరీక్ష

**- మణుగూరు ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ బి.నాగమునినాయక్**

మణుగూరు, ప్రభాతవార్త, మే 09 :

ఈ నెల 13న పాలిసెట్–2025 పరీక్ష నిర్వహించడం జరుగుతుందని ఇందుకు సంబంధించిన అన్నిఏర్పాట్లు పూర్తిచేసినట్లు మణుగూరు ప్రభుత్వ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ కోఆర్డినేటర్ బి.నాగమునినాయక్ తెలిపారు. ఆయన శుక్రవారం మణుగూరులో విలేకరులతో మాట్లాడారు. మణుగూరు మండల కేంద్రంలో మూడు పరీక్షా కేంద్రాలు ఏర్పాటుచేసినట్లు, విద్యార్థులు సకాలంలో పరీక్షకు హాజరుకావాలన్నారు. మణుగూరులోని ప్రభుత్వ డిగ్రీ కళాశాల, ప్రభుత్వ జూనియర్ కళాశాల, జడ్పీ కోఎడ్యుకేషన్ హైస్కూల్ నందు పరీక్ష నిర్వహించడం జరుగుతుందని, ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1:30వరకు పరీక్ష ఉంటుందన్నారు. ఈ పరీక్ష రాసే అభ్యర్థులు 11గంటల తర్వాత ఒక్కనిమిషం ఆలస్యంగా వచ్చిన పరీక్షాహాలులోకి అనుమతించబడరు అన్నారు. అభ్యర్థులందరూ హాల్‌టికెట్లు డౌన్‌లోడ్ చేసుకొని పరీక్షకు హాజరుకావాలని, ఖచ్చితంగా హెచ్‌బి పెన్సిల్, బ్లాక్, బ్లూ పెన్నులు, ఎరైజర్లు పరీక్షకు తమతో తీసుకొని రావాలన్నారు. మొబైల్ ఫోన్లు, కాలిక్యులేటర్లు, ఎలక్ట్రానిక్ వస్తువులు పరీక్షా కేంద్రంలోకి అనుమతించబడవన్నారు. హాల్‌టికెట్లులోని ఫోటో లేనివారు పాస్‌ఫోటో సైజు ఫోటోమీదుగా గెజిటెడ్ ఆఫీసర్‌తో సంతకం చేయించుకొని రావాలన్నారు. ఐడెంటిటీ కొరకు ఏదైనా గుర్తింపుకార్డు తీసుకొని పరీక్షాకేంద్రానికి సకాలంలో హాజరుకావాలని ఆయన తెలిపారు.

## సెర్ప్ బ్యాంకు లింకేజి ప్రగతిలో మానుకోట జిల్లాకు ప్రథమస్థానం

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ-గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో బ్యాంకు లింకేజి ప్రగతిలో మహబూబాబాద్ జిల్లాకు ప్రథమస్థానం రావడంలో పట్ల జిల్లా కలెక్టర్ సంతోషం వ్యక్తం చేస్తూ డిఆర్‌డిఓ, అదనపు డిపిఎం జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు కడారి స్వరూప, చిన్నగూడూరు ఎపిఎంను అభినందించారు. ఈ నెల 8న హైదరాబాద్‌లో రాష్ట్ర మంత్రి సీతక్క చేతుల మీదుగా ఉత్తమ ప్రతిభ, ప్రశంసా పత్రాలు అందుకున్నారు. జిల్లాలో స్వయం సహాయక సంఘాల యొక్క రికవరి 98.20శాతం ఉన్నందున 2024డిసెంబర్ నుండి జనవరి2025 వరకు రాష్ట్ర ప్రభుత్వం 11623సంఘాలకు 22కోట్లు వడ్డీ రాయితీ ఇస్తూ సంఘాలకు మంజూరు చేయడం జరిగింది. 2025-26సంవత్సరానికి సంఘాలకు 11,784సంఘాలకు గాను 492కోట్ల లక్ష్యంగా నిర్దేశించినందుకు ఇట్టి రుణాలు అన్ని సంఘాలకు అందేవిధంగా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. బ్యాంకు లింకేజి కాకుండా ప్రభుత్వం తీసుకున్న ప్రతిష్టాత్మకమైన మహిళా శక్తి పథకాల అన్నింటిలో మంచి ప్రగతి సాధిస్తూ జిల్లాను ప్రథమస్థానంలోకి తీసుకరావాలని కలెక్టర్ అన్నారు. అనంతరం రాష్ట్ర మంత్రి అందజేసిన ప్రశంసా పత్రాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్లు లెనిన్ వత్సల్‌టొప్పో, కె.వీరబ్రహ్మచారి, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ మధుసూదన్‌రాజు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో స్కీం వర్కర్లు పాల్గొనాలి

మహబూబాబాద్ టౌన్,మే9,ప్రభాతవార్త:




కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని ఈ నెల 20న చేపట్టిన దేశవ్యాప్త సమ్మెలో స్కీం వర్కర్లు పాల్గొనాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కాసు మాధవి, జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్‌లు పిలుపునిచ్చారు. శుక్రవారం స్థానిక జగన్నాథం భవన్‌లో ఏర్పాటు చేసిన స్కీం వర్కర్ల జిల్లా సదస్సులో వారు పాల్గొని మాట్లాడుతూ గత అనేక సంవత్సరాలుగా ప్రజలకు సేవలందిస్తూ ప్రభుత్వం అప్పగించిన వివిధ రకాల పనులు చేస్తున్న స్కీం వర్కర్లకు ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పెన్షన్, పీఎఫ్, ఈఎస్ఐ సౌకర్యాలు కల్పించాలని అనేక పోరాటాలు చేసినా కేంద్రప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. కార్మికుల శ్రమను దోచిపెట్టి కొంతమంది బడా పెట్టుబడిదారుల జేబులు నింపడానికే కేంద్రప్రభుత్వం నాలుగు లేబర్‌కోడ్స్ తీసుకొచ్చిందన్నారు. స్కీం వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనం రూ.26వేలు అమలుచేయాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో స్కీం వర్కర్లు పెద్దసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలన్నారు. ఈ సదస్సులో సమ్మెట రాజమౌళి, అంగన్వాడి యూనియన్ జిల్లా కార్యదర్శి దార స్నేహబిందు, అనురాధ, యాకమ్మ, రేణుక, ఉమ, రాధిక, ఉపేంద్ర, లక్ష్మి, అరుణ తదితరులు పాల్గొన్నారు.

## కగార్‌ను నిలిపివేయాలని నేడు శాంతి ర్యాలీ

గార్ల, మే9 ప్రభాతవార్త:

ఛత్తీస్‌గఢ్‌లో కేంద్రప్రభుత్వం ఆదివాసీలపై జరుపుతున్న మారణకాండ ఆపరేషన్ కగార్‌ను వెంటనే నిలిపివేయాలని శనివారం ఉదయం మండల కేంద్రంలో శాంతిర్యాలీ నిర్వహించనున్నట్లు రాజకీయపార్టీలు, ప్రజాసంఘాలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్‌ను నిలిపి వేయాలని, కాల్పుల విరమణ ప్రకటించాలని, ఆదివాసీలపై జరుపుతున్న హత్యాకాండను ఆపాలని, కేంద్రప్రభుత్వం మావోయిస్టులతో శాంతిచర్చలు జరపాలని నేడు మండల కేంద్రంలో జరిగే శాంతి ర్యాలీలో వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, కార్మిక సంఘాలు, కులసంఘాలు, కార్యకర్తలు, ప్రజలు, ప్రజాస్వామిక వాదులు అత్యధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు.

# ఉగ్రవాదం నుంచి దేశానికి శాశ్వత విముక్తి జరగాలి

### - సీపీఐ రాష్ట్రసహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :




ఉగ్రవాదాన్ని తుదముట్టించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఆపరేషన్ సింధూర్‌ను స్వాగతిస్తూ సంపూర్ణ మద్దతను తెలియజేస్తున్నామని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. శుక్రవారం కామాక్షి ఫంక్షన్ హాల్‌లో జరిగిన సీపీఐ జనగామ 4వ పట్టణ మహాసభల్లో ఆయన ప్రసంగించారు. ఉగ్రవాదానికి కులం, మతం, దేశంలేదని, పాకిస్తాన్ పాలకులు, ఉగ్రవాదులు ఒకరిపై ఒకరు ఆధారపడి భారత్‌లో నరమేధాన్ని సృష్టించేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహంవ్యక్తం చేశారు. పాకిస్తాన్ ఆక్రమిత కశ్మీర్ ఆసరాగా చేసుకుని ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని, దానికి సరైన గుణపాఠం చెప్పాలిందేనన్నారు. సహనానికి మారుపేరైన భారతదేశానికి ఉగ్రవాదం నుంచి శాశ్వతంగా విముక్తి జరగాలని, ఇందుకు కేంద్రానికి సిపిఐ బాసటగా నిలుస్తుందని చెప్పారు. భారత్ ఉగ్రవాదాన్ని ఖచ్చింతంగా నిర్మూలించాల్సిందేనని, కేంద్ర ప్రభుత్వం పక్కా కార్యాచరణతో ముందుకు సాగేలా అన్ని రాజకీయ పార్టీలతో చర్చించి సరైన నిర్ణయం తీసుకోవాలన్నారు. ఆపరేషన్ సింధూర్ విజయవంతం అవుతుందని తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు ఆకాంక్షించారు.

**-కగార్ ఆపరేషన్ నిలిపివేయాలి..:**

ఈ దేశ పౌరులైన మావోయిస్టులను ఏరివేసేందుకు ఆపరేషన్ కగార్ తక్షణమే నిలిపివేయాలని తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మావోయిస్టు చర్చలకు వస్తామంటే చర్చలకు ఒప్పుకునేదిలేదనడం సరైంది కాదన్నారు. ఇది ప్రజాస్వామిక దేశమని, వారు శాశ్వతంగా మంత్రులుగా ఉండరనే విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. తెలంగాణ గ్రేహౌండ్ కు చెందిన ముగ్గురు జవాన్ల మృతి చెందడం బాధాకరం దుశ్చర్యను సిపిఐ ఖండిస్తున్నామని అన్నారు. మావోయిస్టులు తప్పు చేస్తే తప్పకుండా ఖండిస్తామని, అయితే దేశ పౌరులైన వారికి దేశంలోని అన్ని చట్టాలు వర్తిస్తాయని, వాటి ప్రకారం వారిని శిక్షించాలే తప్ప ఎన్కౌంటర్ చేయడం తగదన్నారు. కూంబింగ్ పేరుతో కర్రెగుట్టలను చుట్టుముట్టి 22మందిని ఎన్కౌంటర్ చేయడం ఏమిటన్నారు. ప్రజా సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించేందుకే కేంద్రం ఇలాంటి ఘటనలకు పాల్పడుతున్నదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీపీఐ జనగామ జిల్లా కార్యదర్శి మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి పేద, మధ్యతరగతి వర్గాల ప్రజల సంక్షేమాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని అన్నారు. జనగామ పట్టణం అభివృద్ధిలో నిర్లక్ష్యం, నిరుద్యోగం పెరుగుతోంది, నిరుద్యోగ యువతకు ఉపాధికోసం టెక్స్‌టైల్ పరిశ్రమలు నెలకొల్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర కౌన్సిల్ సభ్యురాలు పాతూరి సుగుణమ్మ, జిల్లా సహాయ కార్యదర్శులు ఆది సాయన్న, ఆకుల శ్రీనివాస్, నాయకులు చొప్పరి సోమయ్య, మోతె శ్రీశైలం, చామకుర యాకుబ్, కెమిడి మల్లయ్య, గుగులోత్ సఖి, బానాల యెన్కన్న, పుప్పాల ఐలయ్య, దయా నగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఏకపక్షంగా అనర్హుల ఇంధిరమ్మ ఇండ్ల కెటాయింపు జాబితాను రద్దుచేయాలి

గార్ల, మే9 ప్రభాతవార్త:



అధికార కాంగ్రెస్‌పార్టీ ఏకపక్షంగా ఎంపిక చేస్తున్న ఇందిరమ్మ ఇండ్ల కెటాయింపు జాబితాను వెంటనే రద్దుచేయాలని సిపిఐ ఎంఎల్ న్యూడెమక్రసీ మండల కార్యదర్శి డిమాండ్ చేశారు. అవకతవకలగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై మండల పరిధి మంగలితండా, చిన్నకిష్టాపురం గ్రామాలలో మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఇంటింటి సర్వేలో ఆయన పాల్గొని మాట్లాడారు. గత బిఆర్ఎస్ పార్టీ పదేళ్ల నియంత, అవినీతి, అక్రమాలతో పాలన సాగిందని, కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే ప్రజాపాలన, పారదర్శకంగా ఉంటుందని చెప్పి అధికారంలోకి వచ్చి గతప్రభుత్వాన్ని తలదన్నే విధంగా వ్యవహరిస్తుందని ఆరోపించారు. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు ఎంపిక చేస్తామని నమ్మబలికి సొంతపార్టీ కార్యకర్తలు, నాయకులకే పథకాన్ని వర్తింప చేస్తున్నారని చేసిన ఇంటింటి సర్వేలో వెల్లడైందన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక విధానంలో అధికారపార్టీ, ప్రజాప్రతినిధుల జోక్యాన్ని నివారించాలని, ప్రభుత్వం చేపట్టిన సమగ్రకుటుంబ సర్వే ఆధారంగా ఇండ్లు లేని నిరుపేదలకు ప్రాధాన్యత ప్రకారం కెటాయిస్తు గ్రామసభల ద్వారా ఆమోదంపచేసి పారదర్శకంగా కెటాయింపు జరగాలని ఆయన డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాధా, శ్వారథ, అనసూర్య, జ్యోతి, నిర్మల, తదితర లబ్దిదారులు, తదితరులున్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కు పంపిణి

నల్లబెల్లి, మే 9, ప్రభాతవార్త



నల్లబెల్లి మండలం నారక్కపేట గ్రామానికి చెందిన కూడుతాల రాధికకు ముఖ్యమంత్రి సహాయనిధి నుండి 27000 రూపాయలను నర్సంపేట శాసన సభ్యులు దొంతి మాధవరెడ్డి మంజూరు చేయగా లబ్దిదారుల ఇంటికి వెళ్లి చెక్కును నల్లబెల్లి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వైనాల అశోక్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శ్రీపతి సుమన్‌గౌడ్, కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ పోగుల కుమారస్వామి, మాజీ అధ్యక్షులు అజ్మీర అశోక్, మాజీ విద్య కమిటీ చైర్మన్ కోడూరు రాయసాబ్, మద్దిమేడారం డైరెక్టర్ భూంపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

## హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం ఊసే మరిచిన ప్రభుత్వం

### -హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సిపిఐ ఆధ్వర్యంలో నిరహదీక్ష

గార్ల, మే9 ప్రభాతవార్త:

హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం చేపడుతామని హమీలిస్తు, హమీలతోనే పాలనకొనసాగుతూ పాలకులు మారుతున్నారే తప్పా నిర్మాణం చేపట్టక యేండ్ల తరబడిగా మండలంలో ప్రధాన సమస్యగానే మిగిలిపోతుందని, కాంగ్రెస్ ప్రభుత్వంలోనైనా సాధ్యమవుతుందని ప్రజలు ఆశలుపెట్టుకున్నా నిర్మాణం ఊసే మరచిందని సిపిఐ మండల కార్యదర్శి జంపాల వెంకన్న విమర్శించారు. మండల కేంద్రంలోని నల్లమల గిరిప్రసాద్ కార్యాలయంలో పార్టీ నాయకులతో నిర్వహించిన అత్యవసర సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఎన్నికల సమయంలో నాయకులు ఓట్లకోసమే ఇక్కడి గ్రామాల ప్రజలను ఓటర్లుగానే వాడుకుంటు హమీలకే పరిమితం అవుతున్నాయని, పదేళ్ల గత బిఆర్ఎస్ పాలన హమీలతోనే ముగిసిందని, ఉద్యమాలు చేసినా ప్రభుత్వాలలో చలనం లేదని, అందుకు ప్రజలందరు ఏకతాటిపై నడిచి సమస్యను ఎత్తిచూపుటకు ఈనెల11న పాఖాలయేటి చెక్‌డ్యాం వద్ద సిపిఐ రాష్ట్రసమితి సభ్యులు, మండల మాజీ వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ ఆధ్వర్యంలో నిరాహార దీక్ష చేపట్టనున్నట్లు ఆయన తెలిపారు. ప్రజలందరు ఏకంకావాలని హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం మండల ప్రజలందరి ప్రధాన సమస్యగా భావించి నిరాహార దీక్షను జయప్రదం చేయాలని కోరారు. ఈకార్యక్రమంలో మండల సహాయ కార్యదర్శి రాగం రమేష్, పోతుల నరసింహరావు, దూపాటి జనార్ధన్, లావుడ్య భీముడు, మాగం లోకేష్, సింగు రమేష్, సిరిమర్తి నాగరాజు, గుండా సుధాకర్‌రెడ్డి, రవి, యశ్వంత్, తదితరులున్నారు.



# ప్రభుత్వ పథకాల క్షేత్ర స్థాయి పరిశీలనలో వేగం పెంచండి

**బల్దియా కమీషనర్ డా. అశ్విని**

**తానాజీ వాకడే**

**రేషన్ కార్డ్‌ల సర్వే ఇందిరమ్మ ఇళ్లు**

**రాజీవ్ యువ వికాస్ పథకం**

**దరఖాస్తుల పురోగతిపై సమీక్ష**

*వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త*

ప్రభుత్వ పథకాల క్షేత్ర స్థాయి పరిశీలనలో వేగం పెంచాలని బల్దియా కమీషనర్ డా. అశ్విని తానాజీ వాకడే అధికారులను ఆదేశించారు. శుక్రవారం కుడా కార్యాలయంలో డిప్యూటీ కమిషనర్ లతో రేషన్ కార్డ్ విచారణల ఇందిరమ్మ ఇళ్లు రాజీవ్ యువ వికాస్ పథకం దరఖాస్తుల పురోగతిపై సమీక్ష నిర్వహించి సమర్థవంతం నిర్వహించుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల లబ్దిదారుల ఎంపిక లో భాగం గా క్షేత్ర స్థాయి లో పరిశీలనలు చేసి ఎంపిక చేసిన లబ్ధిదారుల జాబితాను కలెక్టర్ల



లాగిన్ లోకి పంపించాలని కొత్త గా దరఖాస్తు చేసుకున్న రేషన్ కార్డు ల సర్వే మొదలు పెట్టాలని రాజీవ్ యువ వికాసం కు వచ్చిన దరఖాస్తులను స్క్రీనింగ్ చేసి. సిబిల్ స్కోర్ కోసం బ్యాంకులకు పంపించాలని కమిషనర్ అన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ కమిషనర్లు ప్రసన్న రాణి, గోడిశాల రవీందర్, రాజేశ్వర్ తదితరులు పాల్గొన్నారు.




## పెండింగ్ బిల్లుల కోసం ప్రజావాణి లో వినతి

*నడికూడ, మే 9,ప్రభాతవార్త :*



పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని హైదరాబాద్ లోని ప్రజావాణి లో నడికూడ మాజీ సర్పంచ్ ఊర రవీందర్ రావు వినతి ఇచ్చారు. ఫైనాన్స్ డైరెక్టర్ ఐ ఏ ఎస్ దివ్య, ప్రణాళిక సంఘం అధ్యక్షుడు చిన్నారెడ్డి కి వినతి ఇచ్చి సెక్రటరేట్ లో ఫైనాన్స్ ప్రిన్సిపుల్ సెక్రటరీ ని కలిసినట్టు రవీందర్ రావు తెలిపారు. 20 నెలల నుండి బిల్లులు విడుదల కాక తెచ్చిన అప్పులకు వడ్డీలు కట్టలేక పోతున్నామని వెంటనే బిల్లులు విడుదల చేయాలని కోరినట్టు తెలిపారు.

# దండకారణ్యంలో శాంతి కపోతం ఎగిరేనా

**ప్రభుత్వాలు మావోలతో**

**చర్చలకు సిద్ధమేనా**

**మేధావుల ప్రజా సౌమ్య వాదులు**

**ముందుకు రావాలి**

**కాల్పుల విరమణ ప్రజానీకా నికి**

**ఎంతో శ్రేయస్కరం**

*ప్రభాత వార్త ఎల్కతుర్తి*

వేముల కృష్ణకర్...మీడియాతోఈ సందర్భంగా మాట్లాడారు ప్రభుత్వం నక్సలైట్లతో శాంతి చర్చలు జరపాలని మేధావి వర్గం ఇటు నక్సలైట్లు ప్రభుత్వంతో శాంతి చర్చలకు సిద్ధమంటూ పేపర్ ప్రకటన చేశారు అది ఎంతో సంతోషించదగ్గ పరిణామం.....కేంద్ర హోం మంత్రి అమిత్ షా దీనిపై స్పందిస్తూ నక్సలైట్లు ఆయుధాలను విడాలని వారితో పలికాడు నక్సలైట్లు ఆయుధాలు వీడితే ఇక చర్చల ప్రసక్తి ఎందుకంటూ చతిస్గడ్ హోంమంత్రి విష్ణుశర్మ నక్సలైట్లతో చర్చలకు సిద్ధమే అంటూ గతంలో ప్రకటించాడు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలుపార మిలటరీ దలాలు ఎప్పటినుంచో దండకారణ్యంలో నక్సలైట్ ఉద్యమంపై పెద్ద ఎత్తున దాడులు చేస్తున్నాయి అందులో లెక్కకు మించి మావోయిస్టు పార్టీ నాయకులు కార్యకర్తలు సాధారణ గిరిజనులు. కూడా హత మోవుతున్నారు.............వచ్చే 2026 సంవత్సరంలోపు దేశములో నక్సలైట్ రహితంగా మారుస్తామని అమిత్ షా ప్రకటించిన సంవత్సరంలోపే న్దధడ కారణ్యంలో మరోసారి తీవ్ర యుద్ధ మేఘాలు అలుము కున్నాయి గత 2024 వ సంవత్సరంలో మరియు 2025 త్రైమాసికంలోనే 300 పైచిలుకు నక్సలైట్ భద్రత బలగాల చేతిలో హతు లయ్యారు సుమారు 1000 మంది నక్సలైట్లు అరెస్టు అయ్యారు అంతకుమించి నక్సలైట్ కార్యకర్తలు గిరిజనలు లొంగిపోయారు....ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఇజ్రాయిల్ పాలస్తీనా వివాదాన్ని పురస్కరించుకొని ప్రపంచానికి బుద్ధుడు పంచిన శాంతిని మార్గమే శరణ్యం అని హితు పలికిన కొద్ది రోజులకే ధ న్డడ కారణ్యం పై కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిషిద్ధ మావోల పై కాల్పుల చెయ్యడం కేంద్ర హోం మంత్రి అమిత్ షా వైఖరిని చూస్తే కాశ్మీర్ మీలిటెంట్లతో సహ నంతో వ్యవహరించినట్లే దండకారణ్యం మావోయిస్టుల విషయంలో వ్యవహరిస్తున్నట్లు అర్ధ వుతున్నది ఎవరు చేసినా రక్తపాతం ద్వారా ఫలితాలు తాత్కాలికంగా కనబడవచ్చు కానీ అది దీర్ఘకాలంలో చెడు ప్రభావాన్ని కలిగించే దేశ అంతరికంగా భద్రతలకు పెను ప్రమాదం ఏర్పడుతుందని చరిత్ర నేర్పిన పాఠం........................కేంద్రం ఇప్పుడు ప్రవేశపెట్టిన ఆపరేషన్ కగార్ వల్ల..ఇబ్బంది కరమే ప్రస్తుతం దండకారణ్యంలో పోలీసులకు నక్సలైట్లకు మధ్య జరుగుతున్న ఘర్షణ కొన్ని పరిణమితులకు లోబడి జరుగుతుంది ప్రభుత్వం ఎంత నిర్బంధం ప్రయోగించిన నక్సలైట్లు వలస మూలంగా నిర్మాలించకపోవడం నక్సలైట్లు దండకారణ్యానికి ఆవల తమ కార్యకలాపాలను విస్తరించకపోవడం ఆపరేషన్ కగార్ అనేది అమీషా మొదటిసారి ప్రవేశపెట్టిన వ్యూహాత్మ కమైనది కాదు అది చివరి కాబోదు ఆ మాటకొస్తే కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంతకుమ్నుదే జనజాగరన్ అభియాన్.. గ్రీన్ హంట్ సల్వాజుడ్నా లాంటి కాంపైనింగ్లు కాంగ్రెస్. భాజపా ప్రభుత్వాలు చేపట్టి నక్సలైట్ల నిర్మ్ంలిచడంలో విఫలమయ్యారు........ఆంధ్రప్రదేశ్లో గత వైయస్ఆర్ ప్రభుత్వం నక్సలైట్లతో జరిపిన చర్చలు వాటి పర్యవాసాలు ఇప్పటికీ ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజానీకం మర్చిపోలేదు. ఆ చర్చల త థాంగం ముగిసిపోయిన తర్వాత పోలీసులు యధావిధిగా నక్సలైట్లను ఏరిపారేయడం ప్రారంభించిన విషయం తెలిసిందే మళ్లీ పరిస్థితి గతంలాగా మారిపోయింది మావోయిస్టు పరిభాషలో శాంతి అంటే మరో యుద్ధానికి సన్నద్ధం అయ్యే కాలం అని విషయం స్పష్టమయ్యింది వారి అభిప్రాయం ప్రకారం యుద్ధం అనేది రాజకీయాల కొనసాగింపు రక్తపాతం లేని యుద్ధమే రాజకీయాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దండకారణ్యంలో మావోయిస్టులపై కొనసాగిస్తున్న దాడి సామాజిక సమస్యలకు సాయుధ పరిష్కరింపడం లాంటిది గిరిజనులపై జరుగుతున్న దాడికి స్వస్తి పలకటానికి ఉపక్రమించాలి కేంద్రం మరియు చతిస్గడ్ రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున యుద్ధ వాతావరణంలో తలపిస్తూ మావోయిస్టు పార్టీ నాయకులను కార్యకర్తలను హత్య చెయ్యడం ఆపివేయాలి గిరిజనులను పదుల సంఖ్యలో సంపుతూ వారంతా నక్సలైట్ లోనే తప్పుడు పద్ధతికి సత్వమే స్వస్తి చెప్పాలి ఎన్నో ఏళ్లుగా తప్పుడు కేసులు ఎదుర్కొంటూ గిరిజనులు జైల్లో మగ్గుతున్న గిరిజనులను విడుదల చేయడానికి ఉపక్రమించాలి తద్వారా సమస్యతో తీవ్రతను తగ్గించవచ్చు దండకారణ్యంలో జరుగుతున్న గిరిజనుల జన వాహానికి తక్షణమే చరమగీతం పాడాలి వందల సంఖ్యలో గిరిజనుల ప్రాణాలు హరించుగా పోయిన తర్వాత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సాధించే అభివృద్ధి కోసం గిరిజనులను ఉద్ధరిస్తామని చెప్పుకునే కేంద్రం చతిస్గడ్ రాష్ట్ర ప్రభుత్వాలు వాగ్దానాలు కూడా డొల్లగా మారే అవకాశం ఉంది..............ఏకపక్ష కాల్పుల విరమణ శ్రేయస్కారం......మావోయిస్టుల విషయానికొస్తే 1980లో పీపుల్స్ వార్ తన ఎత్తుగడ పంత అనే డాక్యుమెంటరీల సమస్యల్ని యుద్ధం తర్వాత పరిష్కరించుకోవడం సాయుధ పోరాటం ప్రధాన పోరాటం రూపంగా పేర్కొంది. గత నలభై ఐదు ఏళ్ల దండకారణ్య మావోయిస్టు ఉద్యమం కార్యక్రమంలో ఎంతో నిర్బంధాన్ని చూసింది అరెస్టులు ఎన్కౌంటర్లు సర్వసాధారణమైపోయాయి ప్రభుత్వం. నక్సలైట్ల అన్చివేతకు.. జనజాగారం అభియాన్, ఆపరేషన్ గ్రీన్ హార్ట్, ఆపరేషన్ కగార్, లను చేపట్టింది ఇలాంటి ఎన్నో చర్యలు చేపట్టినప్పటికీ కార్యక్రమంలో అధికారంలో వచ్చిన కాంగ్రెస్ భాజాప ప్రభుత్వాలు నక్సలైట్లను సమూలంగా నిర్మ్ంచలేకపోయాయి ఉద్యమ క్రమంలో నక్సలైట్ల చేతుల్లో ఎంతోమంది పారమెంటరీ పోలీసు జవానులే కాకుండా ఎంతో మంది గిరిజనులు హతమయ్యారు.......నిర్మాణంగా చెప్పాలంటే నేడు దండకారణ్యంలో మావోయిస్టు పార్టీ కొన్ని బలహీనతలను ఎదుర్కొంటుంది అనడానికి సందేహం లేదు 1 నక్సలైట్లు రోజురోజుకు తమ కార్యకలాపాలను దండకారణ్యానికి పరిమితం చేయడం 2 మధ్యభారతంలో ప్రజాస్వామిక ఉద్యమం అభివృద్ధి చేయలేకపోవడం 3 సాయుధ పోరాటం ద్వారా ప్రభుత్వాన్ని కూల్చాలనే మావోయిస్టులు ప్రభుత్వాన్ని రాజకీయంగా ఎదుర్కోలేకపోవడం 4 గిరిజనులని రాజకీయంగా గెలవడం పై శ్రద్ధ పెట్టకపోవడం అందువల్ల పోలీసులపై దాడులు ప్రతిదాడుల మావోయిస్టుల పార్టీ ఇరుక్కుని తదుపరి పోలీస్ నిర్బంధం తీవ్రమై మావోయిస్టు పార్టీ ఆస్తిత్వమే ప్రమాదంలో పడింది ఈ 45 ఏళ్లు మావోయిస్టులు పోలీసుల మధ్య ఘర్షణ జరుగుతున్న కాలంలోనే ఎన్నికల్లో కాంగ్రెస్ లేక భాజాపాలు అధికారంలోకి వచ్చాక అవి యధావిధిగా నక్సలైట్లపై తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించాయి మావోయిస్టులు ఎన్నికల సమయంలో ఇచ్చిన ఎన్నికల బహిష్కరణ పిలుపు గిరిజనులపై ఎలాంటి ప్రభావం చూపలేకపోయింది.........మావోయిస్టు పార్టీ నేతృత్వంలో సాగుతున్న సాయిదా సమీకరణ జన సమీకరణ పై ఆధిపత్యం వహించింది నక్సలైట్లు ప్రజల సొరవను పెంచక పోగా అవి ప్రజలకు గుదిబండగా మారిపోయాయి రాజకీయాలు తుపాకీని స్థాపించగా పోగా తుపాకీయే రాజకీయాలను శా షించే పరిస్థితి మావోయిస్టు పార్టీలో నెలకొంది ఇది ప్రజలకు విప్లవోద్యమానికి అరెస్టు దాయకమైన పరిణామం అనడంలో సందేహం లేదు.......ఇలాంటి సంక్షేపిత పరిస్థితుల్లో ఇరుపక్షాల ఏకపక్షల వెనుక తగ్గిన పరిస్థితి మార్పు వచ్చిన అవకాశం ఉంది దండకారణ్యంలో ఇప్పటివరకు గిరిజనులను బతికిన ప్రభావం చేసే ఎన్నో కార్యక్రమాలు చేపట్టారు తునికాకు కూలీల రేట్లు పెంచడం చెరువు తవ్వడం గిరిజనులకు వైద్యం అందించడం గిరిజనులపై ఫారెస్ట్ అధికారుల దినం ను అడ్డుకోవడం లాంటివి ముఖ్యమైనవి ఇవి అనుకూల అంశాలు అయితే మావోయిస్టులు సాధారణ గిరిజనులను ఇన్ ఫార్మర్ల పేరుతో హత్య చేయడం ప్రభుత్వం ఆస్తులను దౌసం చేయడం రోడ్ల నిర్మాణ పనులను ఆపివేయడం లాంటి ప్రతికూల చర్యల సైతం వారు చేపట్టడం నక్సలైట్లు దండకారణ్యం లో శాంతి కపోతం ఎగరటానికి పరిస్థితులు లను సానుకూల ము లబ్నిచవచ్చు కానీ రాష్ట్ర ప్రభుత్వాలు మానవ హక్కుల నాయకులు రచయితలు కవులు శాంతి చర్చలకు చొరవతీసుకొనే పరిస్థితులను పునరావృతం చేయకపోవడంపై కూడా శ్రద్ధ పెట్టాలి. వీటిని అన్నింటికీ పరిష్కార మావోయిస్టులు ఒక అడుగు ముందుకు వేసి నిర్ణీత గడువు కోసం ఏకపక్ష కాల్పుల విరమణ పాటించడం ఎంతో శ్రేయస్కారం ........................

వేముల కృష్ణకర్ సామాజిక కార్యకర్త జిలుగుల గ్రామం మండలము ఎల్కతుర్తి జిల్లా హనుమకొండ గతంలో మావోయిస్టు పార్టీలో 1980 నుంచి 96 వరకు చతిస్గడ్ డివిజన్ కమిటీ లో పనిచేసి ప్రస్తుతం జనజీవనం గడుపుతూ హనుమకొండలో ని ఓ ప్రైవేట్ కళాశాలలో లెక్చరర్ గా పని చేస్తున్నట్లు వారు మీడియాకు వివరించారు...... ప్రభుత్వం నుంచి రివార్డు అవార్డు తీసుకోలేదు అరెస్ట్ మాత్రం అయినట్లు వారు తెలిపారు........

# జనగామ వార్త



## ఆపరేషన్ సింధూర్ విజయవంతంకు పూజలు

పాలకుర్తి, మే 9 ప్రభాతవార్త :



తెలంగాణ రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ కమిషనర్ అదేశాలతో ఇండియా పాకిస్తాన్‌ల మధ్య జరిగే యుద్ధంలో ఇండియా విజయం సాధించి, సైనికులు అందరూ ఆరోగ్యంగా ఉండాలని జనగామ జిల్లా పాలకుర్తి మండలకేంద్రంలోని శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహా స్వామీ దేవస్థానంలో శుక్రవారం అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆపరేషన్ సింధూర్ విజయం వంతం కావాలని వేదమంత్రాలతో సంకల్పించారు. స్వామివారికి పంచామృత, సుగంధ ద్రవ్యాలతో ఆలయ ఈవో సల్వాది మోహన్ బాబు, పాలకుర్తి సీఐ గట్ల మహేందర్ రెడ్డి అర్చకులు, సిబ్బందితో కలిసి ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు పూజలు చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ యావత్ భారతావని ప్రజలందరూ యుద్ధానికి సంఘీ భావంగా త్రివిధ దళాలలా సైనికులంతా ఆరోగ్యంగా ఉండి భారతావని సుభిక్షంగా ఉండాలని అన్నారు. దేశంలో ప్రజలంతా ఐక్యమత్యంతో సంఘీభావము తెలుపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, అర్చకులు దేవగిరి లక్ష్మన్న, డివిఆర్ శర్మ, దేవగిరి అనిల్ కుమార్, కొత్త గజం నాగరాజు, ఆలయ సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

## వైభవంగా హనుమాన్ శోభాయాత్ర

పాలకుర్తి, మే 9 ప్రభాతవార్త :



పాలకుర్తి మండలకేంద్రంలోని పాటిమీది హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో శుక్రవారం రోజున అంగరంగ వైభవంగా హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. స్థానిక గుడివాడ చౌరస్తాలో ఉన్న పంచగుళ్ళ నుంచి రాజీవ్ చౌరస్తా మీదుగా పాటి మీది ఆంజనేయస్వామి దేవాలయం వరకు హనుమాన్ శోభాయాత్ర కొనసాగింది. హనుమాన్ భక్తుల భజనలతో నృత్యాలతో పట్టణంలో ఆధ్యాత్మిక శోభ నెలకొంది. అనంతరం పంచామృతాభిషేకము, సింధూర లేపనంతో స్వామివారికి పూజా కార్యక్రమం నిర్వహించి అన్న ప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో హనుమాన్ స్వాములు సంగ కృష్ణమూర్తి, ఆకుల నాగరాజు, కోల నారాయణ, దాసరి మధు, చిలువేరు మల్లయ్య, లాకావత్ నరహరి, వీరమనేని వెంకటేశ్వర్‌రావు, మాదంశెట్టి భాస్కర్, వివిధ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున హనుమాన్ భక్తులు పాల్గొన్నారు.

## మండల కేంద్రంలో తూనికలు కొలత అధికారులు ఆకస్మిక తనిఖీ

నల్లబెల్లి, మే 9, ప్రభాతవార్త

మండల కేంద్రంలోని ఆయా దుకాణాల సముదాయంలో జిల్లా తూనికలు కొలతల అధికారి ఎండి అజీజ్ ఆకస్మిక తనిఖీ చేపట్టి తూనికకు సంబంధించిన కాంటాలను, కంప్యూటర్ కాంటాలను పరిశీలించారు. కాలం చెల్లిన కాంటాలను వెంటనే ప్రభుత్వం ఆధారిత ముద్ర వేయించుకొని ఉపయోగించుకోవాలని ఆయన సూచించారు. అదేవిధంగా తూనికలు, కొలతల విషయంలో వినియోగదారులను మోసగించే విధంగా వివరించినట్లయితే ఎంతటి వారిపైన కఠిన చర్యలు తీసుకొని వారి కాంటాలను సీజ్ చేస్తామని ఆయన హెచ్చరించారు. దీని వెంట తూనికలు కొలతల ముద్రణ ప్రభుత్వ ఆధారిత కాంట్రాక్టర్ ఎండి హరీష్ సిబ్బంది ఉన్నారు.

## గోరక్షణ చట్టాలు అమలుచేయాలి గోవంశాన్ని రక్షించాలి

### - వీహెచ్‌పీ ఆధ్వర్యంలో ఏసీపీకి వినతి

జనగామ, మే 9 ప్రభాతవార్త :



భారతీయ సంస్కృతిలో గోవు సకల దేవతా స్వరూపం, నిత్యం పూజింపబడే ప్రత్యక్ష దైవం, వ్యవసాయానికి గోవంశమే ఆధారం, ఇటువంటి గోవంశాన్ని విచ్చలవిడిగా వధించడం, అక్రమ రవాణా చేయడాన్ని ఆపడానికి పోలీస్ యంత్రాంగం కృషిచేయాలని విశ్వహిందూ పరిషత్ జనగామ జిల్లా కార్యదర్శి డాక్టర్ మోహనకృష్ణ భార్గవ జిల్లా అసిస్టెంట్ కమీషనర్ ఆఫ్ పోలీస్ పండేరే చేతన్ నితిన్‌కి వినతిపత్రాన్ని సమర్పించారు. విశ్వహిందూ పరిషత్ విభాగమైన గోవంశ రక్షణ సంవర్ధన సమితి, తెలంగాణ తరుపున గోవంశ హత్యా నిషేధ చట్టాన్ని కఠినంగా అమలుచేయడానికి ఆర్టికల్ 48నిబంధనలు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ 1977, ది తెలంగాణ ప్రొహిబిషన్ ఆఫ్ కౌవ్ స్లాటర్ అండ్ ఆనిమల్ ప్రిసర్వేషన్ చట్టాన్ని అమలులోకి తీసుకురావడం, గోవధ శాలలను మూసివేయడం, గోవుల అక్రమ రవాణా ఆపివేయడం వంటి 16డిమాండ్లను పోలీస్ వారి ముందు ఉంచారు. ఇట్టి విజ్ఞాపనకు పోలీస్ అధికారులు సానుకూలంగా స్పందిస్తూ తప్పకుండా గోవధ జరుగకుండా చర్యలు చేపడతామని, అక్రమ రవాణ అడ్డుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్, బజరంగ్ దల్, గోరక్షా విభాగ్ కార్యకర్తలు పాల్గొన్నారు.

## ప్రైవేట్ విద్యాసంస్థల ప్రచారాలను నమ్మొద్దు

ఎడ్యుకేషన్ కేయూ, మే 9 ప్రభాతవార్త :

ఉమ్మడి వరంగల్ జిల్లాలో కొత్త కొత్త కొటేషన్‌లతో రంగు రంగు ప్లెక్సీలతో పెద్దపెద్ద హోల్డింగ్‌లతో ఆకర్శించేలా ప్రైవేట్ విద్య సంస్థల మాయ ప్రచారాలను నమ్మి విద్యార్థులు తల్లిదండ్రులు మోసపోవద్దని ఏభిఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మంద నరేష్ అన్నారు. శుక్రవారం రోజున ఏభిఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కాకతీయ యూనివర్సిటీ గ్రంధాలయం దగ్గర మీడియా సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడుతూ జిల్లాలో కనీస వసతులు పరిమిషన్ లేకున్న కానీ ప్రైవేట్ విద్యాసంస్థలు అడ్మిషన్స్ తీసుకుంటున్న కానీ జిల్లా విద్యాశాఖ అధికారులు స్పందించక పోవడం చాలా బాధాకరం అని అన్నారు. పుట్టగొడుగుల్లగా పుట్టుకోస్తున్న ప్రైవేట్ విద్యాసంస్థలను కట్టడి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయ్యిందని మంద నరేష్ అన్నారు. కొత్త కొత్త కోర్సులతో విద్యార్థుల తల్లిదండ్రులనీ ఆకర్శించి ప్రైవేట్ యాజమాన్యాలు అడ్మిషన్స్ చేయించుకొని తీరా తిరిగి చుస్తే ఆయా విద్యాసంస్థలలో అంతా డోళ్ళ అనేలా ఉన్నాయని విద్యార్థులకు కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయకుండా ఇష్టరాజ్యాంగ విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసులు చేస్తూ ఇరుకు గదుల్లో తరగతులు నిర్వహిస్తూ విద్యార్థులను వేదిస్తున్న యాజమాన్యల మీద చర్యలు తీసుకోవాలని మందనరేష్ అన్నారు లక్షల్లో ఫీజులు తీసుకుంటా విద్యార్థులకు చదువు చెప్పకపోవడంతో చాలా మంది విద్యార్థులలో జూనియర్ కాలేజీలో ఫెయిల్ కావడం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లాలో అధిక మొత్తంలో ఫీజుల దోపిడీ చేస్తూ అనుమతులు లేకుండా విద్యాసంస్థలను నడుపుతున్న ప్రైవేట్ యాజమాన్యాల మీద చర్యలు తీసుకొని వారిపై కఠినమైన చర్యలు తీసుకొని విద్యార్థులకు విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకోక పోతే జిల్లాలో పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతాం అని మంద నరేష్ హెచ్చరించారు ఏభిఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ధార సురేష్, కెయూ అధ్యక్షులు దూడపాక నరేందర్, ఏభిఎస్ఎఫ్ నాయకులు ఇప్ప భరత్, భద్రన్న, రమేష్, సాయి కిరణ్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.




## ఇంటర్ గురుకులంలో దరఖాస్తుల ఆహ్వానం

జనగామ టౌన్, మే 9 ప్రభాతవార్త :

2025-26 విద్యాసంవత్సరానికి తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు/ బాలికలకు) దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు వరంగల్ అండ్ కరీంనగర్ రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ డి.ఎస్.వెంకన్న శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈసందర్భంగా హన్మకొండ తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల(బాలికలు)లో ఎంపీసీ, బైపీసీ కోర్సులకు, అలాగే పాలకుర్తి, పర్వతగిరి, ముడుచెక్కలపల్లి లోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలికలు)లో ఎంపీసీ, బైపీసీ కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా నర్సంపేటలోని తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు)లో ఎంపీసీ, బైపీసీ కోర్సులకు గాను గిరిజన గిరిజనేతర బాల బాలికల నుంచి స్పాట్ కౌన్సిలింగ్ కొరకు దరఖాస్తులు కోరుతున్నట్లు ప్రాంతీయ సమన్వయాధికారి వెంకన్న ప్రకటనలో పేర్కొన్నారు. గురుకులంలో ప్రవేశం పొందగోరు బాల బాలికలు తెలంగాణ గిరిజన సంక్షేమ గురుకుల జూనియర్ కళాశాల (బాలురు) యాకూబ్‌పూర, వరంగల్‌లో ఈనెల 15వ తేదీనాడు కౌన్సిలింగ్ కోసం 10వ తరగతి ఉత్తీర్ణులైన బాలబాలికలు అన్ని ఒరిజినల్ ధ్రువపత్రాలతోపాటు ఒకసెట్ జిరాక్స్ తీసుకొని అడ్మిషన్ పొందవచ్చునని తెలిపారు. మిగతా వివరాలకు 9490957296 సెల్‌ఫోన్ నంబర్‌ను సంప్రదించాలని తెలియచేశారు.

## ప్రొఫెసర్ ఈసం నారాయణకు అరుదైన గౌరవం

ఎడ్యుకేషన్ కేయూ, మే 9 ప్రభాతవార్త :



కేయూ జంతుశాస్త్ర విభాగం ప్రొఫెసర్ ఈసం నారాయణకు అరుదైన గౌరవం దకినకందని కేయూ ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం జనరల్‌సెక్రటరీ డా.పుల్లా శ్రీనివాస్ అన్నారు. ములుగు జిల్లా జాకారంలో కేంద్ర ప్రభుత్వం జాతీయ సమ్మక్క సారక్క గిరిజన యూనివర్శిటీ లోగో కమిటీలో సభ్యులుగా నియమితులైన సందర్భంగా ఎస్సీ,ఎస్టీ ఉద్యోగుల సంఘం నేతృత్వంలో ఘనంగా సన్మానించారు. ఈసందర్భంగా కేయూ బయోటెక్నాలజీ విభాగంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో బయోటెక్నాలజీ విభాగాధిపతి డా.తాడూరి శాస్త్రీ అధ్యక్షతన జరిగిన సమావేశంలో పుల్లా శ్రీనివాస్ ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసం నారాయణకు దక్కిన గౌరవం యావత్ గిరిజన జాతులకు దక్కిన గౌరవమన్నారు. జాతీయ గిరిజన యూనివర్శిటీ అభివృద్ధికి ఆరాయణ పాత్ర కీలకమన్నారు. రానున్న రోజుల్లోనూ నారాయణ మరిన్ని కీలక పదవుల్లో రాణించాలని అభిలాషించారు. నారాయణ సేవలు అమోఘమన్నారు. ఈకార్యక్రమంలో కేయూ ఎస్సీఎస్టీ ఉద్యోగుల సంఘం నేతలు సంగాల దయాకర్, కిరణ్‌కుమార్, బొక్క మొగిలి, దామెర ప్రకాష్, ప్రతాప్, డా.సంగాల ఎఫ్రామ్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభానికి పెద్దికి ఆహ్వానం

నల్లబెల్లి, మే 9, ప్రభాతవార్త



మండలంలోని నారక్కపేట గ్రామ ముదిరాజ్ కులస్తులు నూతనంగా నిర్మించిన పెద్దమ్మతల్లి ఆలయ ప్రారంభోత్సవ కార్యక్రమానికి మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని ముదిరాజ్ కుల పెద్దలు, బిఆర్ఎస్ నాయకులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ముదిరాజ్ సంఘ అధ్యక్షులు సిద్ధు, కృష్ణంరాజు, గ్రామ పార్టీ అధ్యక్షుడు తిప్పారపు రాంబాబు, మాజీ ఎంపిటిసి ఓదెల రవి, మాజీ గ్రామ పార్టీ అధ్యక్షుడు కారుకూరి శ్రీనివాస్, ముత్నేని అశోక్, ముదిరాజ్ సంఘం సభ్యులు సిద్ద రాంబాబు, కావటి శ్రీను, పెసరు కుమారస్వామి, సిద్ద నటరాజు తదితరులు పాల్గొన్నారు.

# కామ్రేడ్ బిఎస్ త్యాగాలు ఆదర్శాలు ఎంతో స్ఫూర్తిదాయకం

**-ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్**

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*



వీర తెలంగాణ రైతాంగ సాయుద పోరాట యోధుడు కామ్రేడ్ బీంరెడ్డి నర్సింహారెడ్డి ఆదర్శాలు త్యాగాలు నేటి తరానికి ఎంతో స్ఫూర్తిదాయకమని, అనుసరణీయమని యంసిపిఐ(యు) వరంగల్ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ అన్నారు. శుక్రవారం అమరజీవి బీమిరెడ్డి నరసింహారెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా పట్టణంలోని ఓంకార్ భవన్‌లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పార్టీ డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ బియన్ విద్యార్థి దశలో తన గ్రామంతో పాటు చుట్టుపక్కల గ్రామాల్లో నాటి దొరల ఆగడాలు, నైజాం రజాకార్ల దౌర్జన్యాలు చూసి సహించలేక నాటి ఆంధ్రమహాసభ కార్యక్రమాలకు ఆకర్షితులై క్రమక్రమంగా వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో అగ్రగణ్యుడిగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర నాయకులు కన్నం వెంకన్న, కుసుంబ బాబురావు, డివిజన్ కార్యదర్శి మహ్మద్ రాజాసాహెబ్, పట్టణ నాయకులు బైరబోయిన నర్సయ్య, గోనెల రతన్, శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.




## ఉపాధిహామి పథకం కూలీల సంఖ్యను పెంచాలి

*దుగ్గొండి, మే 9, ప్రభాతవార్త*



మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం పనుల కూలీల సంఖ్యను పెంచాలని ఎంపిడివో డా.లెక్కల అరుందతి అన్నారు. మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఉపాధిసిబ్బంది పంచాయతి కార్యదర్శుల సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జాబ్ కార్డు ఉన్న ప్రతి కూలి ఉపాధిహామి పథకంలో కూలీలుగా పనులు చేయాలన్నారు. పనిప్రదేశాల్లో మౌళిక వసతులు పెంచాలన్నారు. ఈ వేసవికాలంలో గ్రామాల్లో నీటి సమస్య ఉంటే బావులను అద్దెకు తీసుకొని ప్రజలకు నీరందే విధంగా చేయాలన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్య పనులపై సిబ్బంది దృష్టిపెట్టాలన్నారు. ప్రతి గ్రామంలో ఇంటి నల్లా పనులు వంద శాతం అయ్యేలా చేయాలన్నారు. గ్రామాల్లో పైప్‌లైన్లు, బోరింగ్‌లు, రిపేరయితే త్వరగా మరమ్మత్తులు చేయించాలన్నారు. ఎంపివో శ్రీధర్‌గౌడ్, ఏపీఎం శ్రీనివాస్, ఈసీ రాజు, టీఏలు భద్రునాయక్, సమ్మయ్య, రాజు, ఫీల్డ్ అసిస్టెంట్లు బాలునాయక్, జయ, సుమలత, పంచాయతీ కార్యదర్శులు కొండాయిల్‌రెడ్డి, రాజేంద్రప్రసాద్, నూనె వేణు ప్రసాద్, వైనాల రాజు, దిలీప్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, ఎస్‌కే.యాస్మిన్, వాణి, రజిని, స్రవంతి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు విశిష్ట గుర్తింపు కార్డుల నమోదు

*నెక్కొండ, మే 9, ప్రభాతవార్త*



మండలంలోని వివిధ గ్రామాలలో మండల ప్రత్యేక అధికారి అనురాధ పర్యటించారు. తోపనపల్లి గ్రామంలో వ్యవసాయ శృాఖ ద్వారా నిర్వహిస్తున్న రైతులకు విశిష్ట గుర్తింపు కార్డులు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. రైతులందరు విదిగా ఆదార్ కార్డుల ద్వారా సంబంధిత ఏఈవోలను కలిసి విశిష్ట గుర్తింపు కార్డు కోసం నమోదు చేయించాలని తెలిపారు. ఈ విశిష్ట గుర్తింపు సంఖ్య ద్వారా రాభోవు రోజుల్లో పీఎం కిసాన్ వంటి పథకాలకు సంబంధించి ఉపయోగపడును. అనంతరం గ్రామంలో కొత్తగా ఇందిరమ్మ ఇండ్ల కోసం దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను పరిశీలించారు. అదేవిధంగా బొల్లికొండ గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను పరిశీలించారు. అనంతరం మండల కేంద్రంలో గల వారి ధాన్యం కొనుగోలు కేంద్రంను పరిశీలించి ఐకేపీ సిబ్బందికి తగిన సూచనలు చేశారు. ముఖ్యంగా పూర్తిగా ఎండిన పంటను కోసం సెంటర్‌కు తీసుకురావాలని, ధాన్యాన్ని పూర్తిగా తాలు చెత్త వంటివి క్లీన్ చేసి ధాన్యం కొనుగోలు కేంద్రంలో అమ్మడం ద్వారా రైతులు ఎలాంటి తరుగులు లేకుండా ప్రభుత్వ మద్దతు ధర 2320, అదనంగా రాష్ట్ర ప్రభుత్వ భోనస్ రూ.500 కలిపి మొత్తం రూ. 2820 పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారి ఏ.నాగరాజు, ఎంపిడివో ప్రవీణ్‌కుమార్, ఏఈవోలు అరుణ్, వసంత, పంచాయతీ కార్యదర్శులు బాలకృష్ణ, పెంటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## హనుమాన్ మహాయాగం మహోత్సవానికి పెద్దికి ఆహ్వానం

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*



నర్సంపేటలో శ్రీఆంజనేయ స్వామి దేవాలయం సర్వపురంలో ఈ నెల 12వ తేది నుంచి 14 తేది వరకు జరుపబడుతున్న హనుమాన్ మహాయాగం మహోత్సవ కార్యక్రమానికి నర్సంపేట మాజీ శాసన సభ్యులు పెద్ది సుదర్శన్‌రెడ్డిని అంజనేయస్వామి దేవాలయ కమిటీ సభ్యులు ఆహ్వానించారు. పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణగౌడ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ మునిగాల వెంకట్‌రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి వేనుముద్దల శ్రీధర్‌రెడ్డి, పోతిరెడ్డి నరసింహారెడ్డి, కూచన రాజు, బుద్దె లక్ష్మీనారాయణ, దుబ్బాక నరసింహారెడ్డి, ఎర్రబెల్లి మల్లయ్య, బొలువద్దు కుమాం పాల్గొన్నారు.

## కరాటేలో నర్సంపేట విద్యార్థుల ప్రతిభ

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*




గ్లోబల్ ఫోటో ఖాన్ ఇండియా నర్సంపేట బాయ్స్ హైస్కూల్ ఈవినింగ్ బ్యాచ్ కరాటే విద్యార్థుల కలర్, బ్లాక్ బెట్టులలో ప్రతిభ కనబరిచినట్లు గ్లోబల్ ఫోటో ఖాన్ కరాటే సెల్ప్ డిఫెన్స్ అండ్ స్పోర్ట్స్ అకాడమీ మాస్టర్ షేక్ జానీ పి.శ్రీనాథ్ పి.మహేష్‌లు తెలిపారు. ఇట్టి విద్యార్థులకు మదర్స్‌లాండ్ పాఠశాల చైర్మన్ పి.రమేష్ చేతుల మీదుగా కలర్, బ్లాక్ బెల్టులను ప్రధానం చేశారు.

## ఆయిల్ ఫామ్ సాగుతో అధిక లాభాలు

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*



ఆయిల్ ఫామ్ సాగు ద్వారా రైతులు అధిక లాభాలను సాధించవచ్చని ఉద్యాన శాఖ అధికారిని అల్లకొండ జ్యోతి అన్నారు. శుక్రవారం మండలంలోని కమ్మపల్లి గ్రామంలో జైపాల్‌రెడ్డి ఆయిల్‌ఫామ్ తోటను సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయిల్ ఫామ్ తోటలలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు జనము నాటడం వలన కలిగే లాభాలు, ఎరువుల యజమాన్యం నీటి యాజమాన్యం గెలల కొనుగోలు కేంద్రాల ఏర్పాటు గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన టెక్నికల్ సిహెచ్ రాకేష్, జీఎం సతీష్, ఫీల్డ్ ఆఫీసర్ వీ.కరుణాకర్, జైన కంపెనీ శ్రీనాథ్, రాజమౌళి, రైతులు గోపాల్‌రెడ్డి, రంగారెడ్డి, బైరి రాజిరెడ్డి, బండారి రమేష్, భద్రు, మోతె పద్మనాభ పాల్గొన్నారు.

## డిపో నూతన సీఐఏఎం(టి)కి సన్మానం

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*



నర్సంపేట డిపోలో నూతనంగా వచ్చిన సిఐఏఎం(టి) సంతోష్‌కుమార్‌ణి స్టాప్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు నర్సంపేట డిపో సెక్రటరి ఓరుగంటి కొమ్మాలు, వర్కింగ్ ప్రెసిడెంట్ చింత ఓంప్రకాష్, వెంకటయ్య, లక్ష్మయ్య తదితరులు శాలువాలతో సన్మానించారు.

## ఫాసిజంపై ఎర్ర సైన్యం స్ఫూర్తితో ఉద్యమించాలి

**-సిపిఎం జిల్లా కమిటి సభ్యులు ఈసంపెల్లి బాబు**

*నర్సంపేట, మే 9, ప్రభాతవార్త*

మితవాద శక్తులు విజృంభిస్తున్న ఈ తరుణంలో ఫాసిజంపై అరుణ సైన్యము విజయాన్ని స్ఫూర్తిగా తీసుకొని మతోన్మాద శ్యక్తులకు వ్యతిరేకంగా ప్రజల్ని కూడగట్టాలని సిపిఎం జిల్లా నాయకులు ఈసంపెల్లి బాబు పిలుపునిచ్చారు. శుక్రవారం నర్సంపేట సిపిఎం కార్యాలయంలో కలకోటి అనిల్ అధ్యక్షతన ఫాసిజంపై ఎర్ర సైన్యం విజయం 80వ వార్షికోత్సవ సభలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రెండో ప్రపంచ యుద్ధంలో ఇట్ల నాయకత్వంలోని జర్మనీ, ఇటలీ జపాన్ దుష్టశక్తులు ఏకమై ప్రపంచాన్ని తమ పాద ప్రాంతం చేసుకోవడం కోసం 1939లో రెండవ ప్రపంచ యుద్దాన్ని ప్రారంభించిందన్నారు. ఆ యుద్ధంలో అనేక దేశాలను జర్మనీ ఫాపిస్టు సైన్యాలు ఆక్రమించుకున్నప్పటికి ఆఖరికి రిటర్ట్ కూడా ఆక్రమించుకునే క్రమంలో సోవేట్ రష్యాపై జర్మనీ ఫాసిస్టు సైన్యాలు దాడి చేసిన అని ఆ సైన్యాలను విజయవంతంగా ఎదుర్కొని రెండో ప్రపంచ యుద్ధంలో ఎర్రసైన్యం విజేతగా నిలిందన్నారు. వ్యవసాయ కార్మిక రైతాంగ హక్కుల కోసం 24న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట పట్టణ కార్యదర్శి హన్మకొండ శ్రీధర్, పట్టణ కమిటీ సభ్యులు వజ్జంతి విజయ, జగన్నాథం, కార్తిక్, గనిపాక ఇంద్ర, విలియం కేరి, లక్ష్మి, సరిత, పైస గణేష్ తదితరులు పాల్గొన్నారు.



# కూసుకుంట్ల ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు

## బిఆర్ఎస్ మండల అధ్యక్షులు మందుల

*మునుగోడు మే 09 ప్రభాత వార్త*



మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి నీ విమర్శించే స్థాయి కాంగ్రెస్ పార్టీ నాయకులకు లేదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మందుల సత్యం అన్నారు. శుక్రవారం మండల పరిధిలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి తన వ్యక్తి గత క్యాంపు ఆఫీస్ ను అద్దెకు తీసుకున్నారని రెండు సంవత్సరాలు గడుస్తున్న అద్దె చెల్లించే పరిస్థితి లేదన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి నిర్మించి ప్రారంభించిన క్యాంపు కార్యాలయమే గతి అయిందని అన్నారు. వాస్తు దోషం ఉందని ఇన్ని రోజులనుండి క్యాంపు కార్యాలయాని పట్టించుకోలేదని అన్నారు. కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ప్రారంభించిన క్యాంపు కార్యాలయంలో భవిష్యత్తులో అడుగు పెట్టానని ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి శబద్ధము చేసిన విషయం మరిచిపోయారని అన్నారు. వాస్తు నెపంతో కొన్ని మరమ్మత్తులు చేయించి పూర్తిగా నా సొంత డబ్బులతో నిర్మించనన్నానీ ఇది మునుగోడు ప్రజల సొంత ఆస్తి అని చెప్పడంలో అంతరాయం ఏంటో ప్రజలే అర్థం చేసుకోవాలని అన్నారు. ఏ గ్రామానికి వెళ్ళిన కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి చేసిన అభివృద్ధి పనులు, శిలాఫలకలే కనిపిస్తాయని గుర్తు చేశారు. మునుగోడు నియోజకవర్గం అధికారుల సమీక్షలతో అభివృద్ధి చెందాదని కాంగ్రెస్ ప్రభుత్వం నుండి అధిక మొత్తంలో నిధులు మంజూరు చేయిస్తే తప్ప అభివృద్ధి చెందద్దాని ఆరోపించారు. ఎన్నిక ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానలు ఏ ఒక్కటి కూడా నెరవేర్చలేదని వ మా యి ౦ వ మా ట ల తో కాలయాపన చేస్తున్నారని అన్నారు. అభివృద్ధికి అమెడ దూరంలో మునుగోడు ఉందని రాబోయే రోజుల్లో మళ్ళీ బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వస్తుందని ఆశ భావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల నాయకులు మాదనబోయిన పరిమేష్, మారగోని అంజయ్య గౌడ్, జంగిలి సాంబయ్య, అయితగోని విజయ్, దోటి కరుణాకర్, పందుల రాజేష్, బండారు శ్రీనివాస్, బోయపార్తి సురేందర్, పందుల సురేష్, గుర్రాల సురేష్ తదితరులు పాల్గొన్నారు

## విద్యార్థులకు బూట్లు పంపిణీ



*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*

గట్టుప్పల్ మండలం వెల్మకన్నె గ్రామంలో ఆర్ఎస్ఎస్‌శాఖ ఆధ్వర్యంలో సరస్వతి శిశు మందిర్ ప్రధానాచార్యుడు భారత నరేష్ నేతృత్వంలో వేసవి శిక్షణ శిభిరం విజయవంతంగా కొనసాగుతోంది. ఈ శిక్షణ శిభిరాన్ని విద్యార్థులు ప్రతిరోజు ఉదయం ఉత్సాహంగా హాజరవుతుండటం గమనార్హం. వాకింగ్, రన్నింగ్ వంటి క్రీడల్లో విద్యార్థులకు మరింత ఉత్తమ అనుభవం కలిగేందుకు స్వామి వివేకానందను ఆదర్శంగా తీసుకొని బిజెపి గట్టుప్పల మండల అధ్యక్షుడు రావుల ఎల్లప్ప తన స్వంతఖర్చులతో విద్యార్థులకు బూట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా యల్లప్ప మాట్లాడుతూ పిల్లలు క్రీడా శిక్షణలో భాగస్వాములవడం ద్వారా శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఎదుగుతారని అన్నారు. విద్యలో కూడా మంచి ఫలితాలు సాధించి భవిష్యత్తులో ఉన్నత స్థానాల్లో ఉండాలని ఆకాంక్షించారు. మన స్కూల్‌ను ఆదర్శపాఠశాలగా తీర్చిదిద్దాలని, సమాజంలో మంచి పౌరులుగా ఎదగాలని ఆశిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీహెచ్ఎస్ పాఠశాల క్రీడల ఉపాధ్యాయుడు కొండ పరమేష్, బిసి జిల్లా అధ్యక్షుడు కంపే దుర్గయ్య, బూత్ అధ్యక్షులు లోగి గౌడ్, దేండే నాగరాజు, పెట్టుగల్ల రమేష్, తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై విద్యార్థులను ఉత్సాహపరిచారు.

## మానవత్వం చాటుకున్న గట్టుప్పల్ పద్మశాలి సంఘం నాయకులు

*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*



గట్టుప్పల్‌కు చెందిన నిరుపేద చేనేత కార్మికుడు చిలుకూరి అంజయ్య, సత్తయ్యలు ఉండటానికి ఇల్లు కూడా లేక బస్టాండ్‌లు, ప్రధాన కూడళ్లలో జీవనం సాగిస్తున్నారు. ఈ విషయాన్ని గమనించిన పద్మశాలి సంఘం నాయకులు మానవత్వం చాటుతూ వారికోసం ఇల్లు నిర్మించాలని సంకల్పించారు. సంఘం ఆధ్వర్యంలో నిధులు సేకరించి, ఒక రూమ్‌ను నిర్మించారు. ఇంటిని తాజా మాజీ జెడ్పీటిసి సభ్యుడు కర్నాటి వెంకటేశం చేతులమీదుగా శుక్రవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నామని జగన్నాథం, మాజీ జడ్పీటిసి నామని గోపాల్, పద్మశాలి యుజన సంఘం అధ్యక్షుడు పున్న కిషోర్, సంఘం నాయకులు పున్న ఆనంద్, నామని బుచ్చయ్య, యతిరందాస్ ఆనంద్, చెరుపల్లి సత్తయ్య, కర్నాటి లింగయ్య, సాంబయ్య, జగన్, కోటయ్య, సూరయ్య, తదితరులు పాల్గొన్నారు. ఈ మానవీయ కార్యక్రమానికి ప్రతి ఒక్కరూ ప్రశంసలు వ్యక్తం చేస్తూ చేనేత వర్గానికి ఈ సహాయం ఎంతో దివ్యంగా నిలుస్తుందని పేర్కొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్‌ను కలిసిన మాజీ ఎమ్మెల్యే



*కొండమల్లేపల్లి,9మే,ప్రభాతవార్త:*

తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్యను మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. కొండమల్లేపల్లి పట్టణంలోని పాల కేంద్రానికి తెలంగాణ ఎస్సీ,ఎస్టీ కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య విచ్చేసిన సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు.

## 27 తులాల బంగారం అపహరణ

*మిర్యాలగూడ, మే 9 ప్రభాతవార్త*

నల్గొండ జిల్లా దామరచర్ల మండల కేంద్రంలో ... గుర్తు తెలియని దుండగులు అద్దంకి!!నార్కెట్పల్లి హైవేకు ఉన్న ఓ గోల్డ్ షాపులో భారీ చోరికి పాల్పడిన సంఘటన ... గురువారం అర్ధరాత్రి చోటుచేసుకుంది. బాధిత గోల్డ్ వ్యాపారి కాలే బ్రహ్మయ్య, వాడపల్లి పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. దామరచర్లలో ... విజయశ్రీ గోల్డ్ షాప్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు.. పెళ్లిళ్లు, అదేవిధంగా నరసింహాస్వామి జాతర నేపథ్యంలో నగల తయారీకి ఆర్డర్స్ రాగ యధావిధిగా రాత్రి 9.30 గంటలకు షాప్ మూసివేసి ఇంటికి చేరుకున్నట్లు చెప్పారు. షాపు వెనకనుంచి వెంటిలేటర్ ను పగలగొట్టి షాపు లోపలికి ప్రవేశించే ప్రయత్నం చేసిన... తలుపు అడ్డుగా ఉండటంతో .... ముందు వైపు నుంచి షట్టర్‌ను ఒకవైపు ధ్వంసం చేసి షాపులోకి వచ్చారని చెప్పారు. మూడు బాక్స్‌లలో ఉన్న సుమారు 27 తులాల బంగారు నగలు ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. సీసీ కెమెరాలు ఉన్నప్పటికీ...హార్డ్ డిస్క్ ను అపహరించక పోయారని చెప్పారు. తన మొబైల్ కు సీసీ కెమెరాలు సిగ్నల్ రాకపోవడంతో ... అనుమానం వచ్చి షాపు వద్దకు వెళ్లగా చోరీ జరిగిందని గుర్తించి వాడపలి పోలీసులకు ఫిర్యాదు చేసినట్టు బాధితుడు తెలిపారు. సమాచారం అందుకున్న రూరల్ సీఐ పీఎన్ డి ప్రసాద్, ఎస్ఐ శ్రీకాంత్ రెడ్డి ఘటన స్థలాన్ని పరిశీలించారు. నల్గొండ క్లూస్ టీమ్ తో కలిసి ... డీఎస్పీ రాజశేఖర రాజు చోరీ జరిగిన తీరును పరిశీలించారు. సమీప దుకాణాలలో సీసీ ఫుటేజ్ లను చెక్ చేసి ఆధారాలను సేకరించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు వాడపల్లి పోలీసులు చెప్పారు.

## సైనికులు విజయం సాధించాలని ముస్లింల ప్రార్థనలు

*చింతపల్లి,9మే,ప్రభాతవార్త:*

పాకిస్తాన్‌లోని ఉగ్ర స్థావరాలపై భారత్ దాడుల నేపథ్యంలో భారత సైనికులు విజయం సాధించాలని శుక్రవారం చింతపల్లిలో ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఉగ్ర శిభిరాలపై దాడులు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. ఆపరేషన్ సింధూర్‌కు మద్దతుగా నినాదాలు చేశారు. భారత సైనికులను రక్షించమని, వారిని పోరాటంలో గెలిపించమని దువా(ప్రత్యేక ప్రార్థన) చేశారు. ఈ కార్యక్రమంలో మత పెద్దలు ఎండి సలీంపాషా, మజీద్ కమటీ సభ్యులు ఖాజా మోహినొద్దిన్, నజీరుద్దీన్, రషీద్ జహంగీర్, ఖాలేదు, జానీ, బురహన్, యాసీన్‌బాబా, సలీం, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి భూమి పరిశీలన



*మునుగోడు మే 09 ప్రభాత వార్త*

మునుగోడు మండల కేంద్రంలో నిర్మించనున్న ఇంటిగ్రేటెడ్ స్కూల్ కోసం అవసరమైన స్థలాన్ని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి రెవెన్యూ అధికారులతో కలిసి శుక్రవారం పరిశీలించారు. మండలంలో అందుబాటులో ఉన్న ప్రభుత్వ భూమిపై ముందుగా అధికారులతో సమీక్షలు నిర్వహించారు. సర్వే నెంబర్ 78లో ఉన్న భూమిని పరిశీలించి, ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణానికి అనువైన స్థలంగా గుర్తించారు. స్థల పరిశీలన అనంతరం, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించి, భూమి కేటాయింపుపై కొన్ని సూచనలు చేశారు. అధికారుల ప్రెజెంటేషన్ ఆధారంగా అందుబాటులో ఉన్న స్థలాన్ని వీలైనంత త్వరగా ఖరారు చేయాలని సూచించారు. ఆయన వెంట చండూర్ ఆర్డీవో శ్రీదేవి, మునుగోడు ఇన్చార్జ్ ఎమ్మార్వో నరేష్, సర్వేయర్ నాగేశ్వరరావు, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## యాదయ్యకు నివాళి

*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*



గట్టుప్పల్ మండ లానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపిటిసి కామ్రేడ్ పెద్దగాని యాదయ్య గురువారం అకాల మరణం చెందారు. విషయం తెలుసుకున్న సిపిఐ నాయకులు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన మృతదేహాన్ని సిపిఐ కార్యవర్గ సభ్యులు, చండూరు మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కామ్రేడ్ నలపరాజు రామలింగయ్య, కామ్రేడ్ బొలుగూరి నరసింహ, వ్యవసాయ సంఘం జిల్లా నాయకులు ఎండి జానీ, సిపిఐ గుట్టప్పల్ మండల కార్యదర్శి భీమనపల్లి రమేష్, గట్టుప్పల్ సీనియర్ నాయకులు రాపోలు సత్తయ్య, ధనుంజయలు సందర్శించి, పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన సేవలు, ప్రజా ప్రయోజనాలకోసం చేసిన పోరాటాలు మరువలేనివన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని కోరుకుంటూ కుటుంబ సభ్యులకు సానుభూతి వ్యక్తం చేశారు.



## వెల్మకన్నె జడ్పీహెచ్ఎస్ విద్యార్థినిలకు సన్మానం

*గట్టుప్పల్,9మే,ప్రభాతవార్త:*

మండలంలోని వెల్మకన్నె గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థినిలు 2024-25విద్యాసం వత్సరంలో మంచి ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా గ్రామంలో వారికి శుక్రవారం సన్మాన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు రావుల ఎల్లప్ప, పాఠశాల క్రీడల ఉపాధ్యాయులు కొండ పరమేష్, బూత్ అధ్యక్షులు బోయపల్లి లోగీ గౌడ్ పాల్గొని, టాప్ ర్యాంకులు సాధించిన కందాల సుధ(ప్రథమ స్థానం), భీమనపల్లి సంగీత(ద్వితీయ), వనం శ్రీవాణి(తృతీయస్థానం)లను సన్మానించి, స్వామి వివేకానంద జ్ఞాపికలను అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థినిలు ఇంటర్మీడియట్‌లో కష్టపడి చదివి భవిష్యత్తులో మంచి ఉద్యోగాలు సంపాదించాలని, తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. అలాగే ఈ పాఠశాలలో చదువుకునన వారంతా భవిష్యత్తులో తమవంతు సేవలను అందించి మార్గదర్శకులుగా నిలవాలని అన్నారు.

# ఆదివాసిలను బతుకనివ్వండి

**-వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాలి**

**-వామపక్ష పార్టీల ఆధ్వర్యంలో ర్యాలీ**




*మహబూబాబాద్ టౌన్,మే9,ప్రభాతవార్త:* ఆపరేషన్ కగార్ పేరుతో కేంద్ర ప్రభుత్వం అమాయక గిరిజనులను అంతమొందిస్తుందని వెంటనే ఆపరేషన్ కగార్‌ను నిలిపివేయాని మహబూబాబాద్ జిల్లా వామపక్ష పార్టీలు, సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం ర్యాలీగా వెళ్లి స్థానిక తహశీల్దారు కార్యాలయం ఎదుట నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ చత్తీస్‌ఘడ్ రాష్ట్రాల సరిహద్దులోని కర్రెగుట్టల్లో కూంబింగ్ నిర్వహిస్తూ అమాయకులను చంపివేస్తున్నారని ఆరోపించారు. కేంద్రప్రభుత్వం వెంటనే శాంతిచర్చల దిశగా ఆలోచన చేయాలని కోరారు. ఖనిజ సంపదను ప్రధాని మోడి, అమిత్‌షాల ఆధ్వర్యంలో కార్పోరేట్ శక్తులకు కట్టబెట్టాలని కుట్రలు పన్నుతున్నారన్నారు. 2005నుండి ఇప్పటి వరకు విదేశాలతో 104ఒప్పందాలు చేసుకున్నారని అక్కడున్న విలువైన ఖనిజాన్ని తరలించే యెచనలో కేంద్రప్రభుత్వ ఉందన్నారు. ఈ చర్య రాజ్యాంగానికి, చట్టానికి వ్యతిరేకమైన చర్య అన్నారు. ఆరు నెలల పాటు కాల్పుల విరమణ పాటిస్తున్నామని చెప్పి హామిని పక్కన పెట్టారన్నారు. వెంటనే కేంద్ర బలగాలని వెనక్కి రప్పించి మావోయిస్టులతో చర్చలు జరుపాలని కోరారు. కేంద్రప్రభుత్వం శాంతి చర్చలకు పిలువని యెడల రాష్ట్రస్థాయిలో చర్చించి పోరాటాలను ఉదృతం చేస్తామ న్నారు. విజయసారథి, గౌని ఐలయ్య, ఆకుల రాజు, గుగులోతు కిషన్‌నాయక్, చిన్న చంద్రన్న, అజయ్‌సారథి,వెంకన్న, ఆనంద్, మధార్, గునిగంటి రాజన్న, సమ్మెట రాజమౌళి, లింగన్న, భాస్కర్‌రెడ్డి, వెంకటేశ్వర్లు, దేవేందర్, కుమార్, నవీన్, వెంకన్న, సాంబలక్ష్మి, పాండురంగాచారి, శేఖర్, స్వామి, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## వాహన తనిఖీలు ముమ్మరం చేసిన పోలీసులు

*బయ్యారం,మే9,ప్రభాతవార్త:*



బయ్యారం మండలకేంద్రంలో జిల్లా ఎస్పి సుధీర్ రాంనాథ్‌కేకన్ ఆదేశానుసారం సిఐ రవికుమార్ ఆధ్వర్యంలో మండలకేంద్రంతో పాటు గంధంపల్లి, సత్యనారాయణపురంలో పోలీసులు ముమ్మరంగా వాహన తనిఖీలు చేశారు. నెంబరు ప్లేట్‌లు లేకుండా వాహనాలు నడుపడం, ఇతరుల నెంబర్ ప్లేట్‌లు వాహనాలకు తగలించుకొని వెళ్లడం తదితర సంఘటనలు జరుగడంతో బయ్యారం పోలీసులు సీరియస్‌గా తీసుకున్నారు. కొందరు యువకులు త్రిబుల్‌రైడ్ చేయడం, మద్యం సేవించి వాహనాలు నడుపడం, అతివేగంగా వాహనాలు నడిపి ప్రమాదాలకు కారణం కావడంతో నేరస్థులను పట్టుకోవడం పోలీసులకు కష్టంగా మారింది. నేరాలకు పాల్పడుతున్న నిందితులను పట్టుకునేందుకు బయ్యారం పోలీసులు క్షన్నంగా వాహన తనిఖీలు ప్రారంభించారు. నెంబర్‌ప్లేట్ లేని వాహనాలకు, హెల్మెట్ లేని వారికి, త్రిబుల్ రైడింగ్ వారికి జరిమానాలు విదించినట్లు పోలీసులు తెలిపారు. ఎస్సై తిరుపతి, పిఎస్సై మౌనిక, కానిస్టేబుల్స్ మోహన్, వెంకటేశ్వర్లు, కోటేశ్వరరావు, సుబ్రహ్మణనం, పాషా, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

## మానుకోట మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలిగా రాజమ్మ

*మహబూబాబాద్ టౌన్,మే9,ప్రభాతవార్త:*

కాంగ్రెస్ పార్టీ మహబూబాబాద్ పట్టణ అధ్యక్షురాలిగా అనంతుల రాజమ్మ, 26వ వార్డు మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలిగా రాపాక పద్మను నియమిస్తూ మహబూబాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు నునావత్ రాధాబాయి ఆదేశాల మేరకు జిల్లా సెక్రటరీ లింగోజి సరస్వతి ఆధ్వర్యంలో శుక్రవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు తమ ఎన్నికకు సహకరించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.



## పాకిస్తాన్‌తో యుద్ధం నేపథ్యంలో అన్ని వర్గాల వారు సంయమనం పాటించాలి

**-సిఐ రవికుమార్**

*బయ్యారం,మే9,ప్రభాతవార్త:*



భారత్-పాకిస్తాన్ యుద్ధం నేపథ్యంలో అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించాలని గార్ల-బయ్యారం సిఐ రవికుమార్ అన్నారు. శుక్రవారం అన్ని మతాల పెద్దలతో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఇండియా-పాకిస్తాన్ యుద్ధ వాతావరణం నేపథ్యంలో ప్రస్తుత పరిస్థితులను వివరిస్తూ సోషల్ మీడియా, బహిరంగంగా గాని విద్వేషాలు రెచ్చగొట్టే మాటలు, పోస్టింగ్‌లు చేయకూడదన్నారు. క్లిష్ట పరిస్థితుల్లో ఒక్కటిగా ఉండి దేశ సార్వభౌమత్వాన్ని కాపాడుకోవాలని అతి ప్రతీ ఒక్కరి బాధ్యత అని గుర్తుచేశారు. నిరంతరం నిఘా కొనసాగుతున్న వేళ సమన్వయంతో ఉండాలని కోరారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాలు పాటిస్తూ మెలగాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బయ్యారం ఎస్సై తిరుపతి, పి ఎస్సై మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సమ్మెలో పాల్గొనాలని ఇంటిటి ప్రచారం

*నెల్లికుదురు,మే9,ప్రభాతవార్త:*



కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి దార స్నేహబిందు శుక్రవారం తొర్రూరు ప్రాజెక్ట్‌లోని నెల్లికు దురు మండలంలోని పలు గ్రామాల్లో ఇంటింటికి తిరిగి ప్రచారం చేశారు. అంగన్వాడి టీచర్లందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. అన్నివర్గాల వారు సమైక్యంగా పోరాడితేనే హక్కులు సాదించుకోవచ్చని తెలిపారు. మండలంలోని అంగన్వాడి టీచర్లు పద్మ, వీరలక్ష్మి, నీలా, స్వరూప, పహిమా, మంజుల లను కలిసి చెప్పినట్లు తెలిపారు.

# మహబూబాబాద్ వార్త



## కంబాలపల్లిలో బడిబాట ప్రారంభం

*మహబూబాబాద్ అగ్రికల్చర్,మే9,ప్రభాతవార్త:*



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న బడిబాట కార్యక్రమాన్ని మండలంలోని కంబాలపల్లిలోని ఐకెపి సెంటర్‌లో శుక్రవారం ప్రారంభించారు. పాఠశాల ప్రధానోపాద్యాయులు ఉప్పలయ్య, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాద్యాయులు లక్ష్మి, ఉపాద్యా యులు రామసహాయం శ్రీధర్, ఆవునూరి రవి, సువర్ణ, శ్రీజలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కాంప్లెక్స్ హెడ్మాస్టర్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్యను అందించడం జరుగుతుందన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థిని విద్యార్థులు సంపూర్ణమైన అభివృ ద్ధిని సాదిస్తూ ఉన్నతమైన మార్కులతో మున్ముందు ఉంటున్నారని ప్రభుత్వ పాఠశాలలో చేర్పించి ప్రభుత్వ బడులను సంరక్షించాల్సిందిగా కోరారు.

## దేశవాప్త సమ్మెను విజయవంతం చేయాలి

*మరిపెడ,మే9,ప్రభాతవార్త:*



కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేయాలని కోరుతూ ఈ నెల 20న తలపెట్టిన దేశవ్యాప్త సమ్మెలో కార్మికులు అధికసంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షులు కొండ ఉప్పలయ్య పిలుపునిచ్చారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ కార్మికుల శ్రమను ప్రభుత్వాలు దోచుకుంటున్నాయన్నారు. అంబేద్కర్ రాజ్యాంగబద్ధంగా కల్పించిన హక్కులకు రక్షణ కరువైందన్నారు. దేశంలో 40కోట్లమంది దారిద్ర్య రేఖకు దిగువన ఉన్నారన్నారు. బిజెపి విధానాలు కార్పోరేట్ దిగ్గజాలకు వరాలు కురిపిస్తూ కష్టజీవులపై బారాలు వేస్తుందన్నారు. స్వాతంత్ర్యం కంటే ముందు నుండి కార్మికవర్గం పోరాడి సాదించుకున్న 29కార్మిక చట్టాలను రద్దు చేసి నాలుగు లేబర్‌కోడ్‌లు తీసుకొచ్చారని అవి కార్మికుల పాలిట శాపంగా మారిందన్నారు. 80కోట్ల మంది ప్రజలకు ఉపాధినిచ్చే జాతీయ గ్రామీణ ఉపాధిహామి చట్టానికి కేవలం 86వేల కోట్లు మాత్రమే కేటాయించడం దారుణమన్నారు. ప్రబుత్వ రంగ సంస్థలను, రిజర్వేషన్లను కాపాడుకుంటూనే ప్రైవేట్ రంగంలో రిజర్వేషన్ల సాధన కోసం ఐక్యంగా ఉద్యమించాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సమావేశంలో బల్లెం పాపయ్య, ఎడెల్లి శ్రీనివాస్, జూకంటి సతీష్, సురేష్, శ్రావణ్, అరుణ, బుజ్జి, లింగం, రమేష్, వెంకన్న, నరేష్, శ్రీను, బూలి తదితరులు పాల్గొన్నారు.

## విద్యుదాఘాతంతో గేదె మృతి

*మరిపెడ,మే9,ప్రభాతవార్త:*



విద్యుదాఘాతంతో గేదె మృతిచెందిన సంఘటన మున్సిపాలిటి పరిధిలోని మాకులతండా శివారులో శుక్రవారం చోటుచేసుకుంది. బాధిత రైతు తెలిపిన వివరాల ప్రకారం తండాకు చెందిన బానోత్ సూక్య అనే రైతుకు చెందిన గేదె రోజుమాదిరిగానే తన వ్యవసాయ పొలం వద్ద గడ్డి మేసేందుకు వదిలిపెట్టాడు. గత రాత్రి వీచిన గాలికి విద్యుత్ తీగెలు తెగిపడ్డాయి. గేదె గడ్డి మేస్తున్న క్రమంలో ప్రమాధవశాత్తు తీగెలు తగులడంతో అక్కడికక్కడే మృతిచెందింది. మృతిచెందిన గేదె విలువ రూ.70వేలు ఉంటుందని తెలిపారు. దీంతో బాధిత కుటుంబ సభ్యులు రోదనలు మిన్నంటాయి. గేదె మృతిచెందడంతో ఉపాధి కోల్పోయామని తమను ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకుంటున్నారు. పశువైద్యాధికారి డాక్టర్ కృష్ణమనోహర్ సంఘటనా స్థలానికి చేరుకొని పంచనామా నిర్వహించారు. బాదిత రైతును ఆదుకోవాలని తండావాసులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

# గొలుసు దొంగ అరెస్ట్ 24 గంటల లోపే కేసు ఛేదించిన పోలీసులు

## దొంగతనానికి పాల్పడిన మహిళ అరెస్టు రిమాండ్

*నేరేడుచర్ల మే 9 ప్రభాతవార్త*

దొంగతనం జరిగి న 24 గంటల లోపే నేరేడుచర్ల పోలీసులు కేసు చేదించి గొలుసు రికవరీ చేసి జిల్లా ఎస్పీ ప్రశంసలు అందుకున్నారు. స్థానిక గ్రంథాలయం వీధిలో గురువారం మహిళల కండ్లలో కారం కొట్టి బంగారం గొలుసు అపహరించకపోయిన విషయం విధితమే, ఈ సంఘటనకు సంబంధించిన వివరాలను హుజూర్ నగర్ సిఐ చరమందరాజు శుక్రవారం నేరేడుచర్ల పోలీస్ స్టేషన్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈనెల 8న నేరేడుచర్ల మున్సిపాలిటీ పరిధిలోని



గ్రంథాలయం వీధిలో గుండా చంద్రకళ అనే వృద్ధురాలు తన గృహం వద్ద కూర్చుని ఉండగా అదే వీధిలో ఇండ్లలో పాచి పనిచేస్తున్న అమరారపు మంజుల వృద్ధురాలిని ఏ మార్చి కండ్లలో కారం కొట్టి మెడలో ఉన్న సుమారు రెండు తులాల బంగారు పుస్తెలతాడును లాక్కొని పరారైంది. బాధితులు100 కి ఫోన్ చేసి సమాచారం ఇవ్వడంతో నేరేడుచర్ల ఎస్ ఐరంగంలోకి దిగి విచారణ చేపట్టారు. తనిఖీలలో భాగంగా శుక్రవారం ఉదయం నేరేడుచర్ల బస్టాండ్ ప్రాంతంలో అనుమానాస్పద స్థితిలో తచ్చాడుతున్న మంజులను పట్టుకొని విచారించగా దొంగతనం విషయం వెలుగు చూసింది. చోరీకి గురైన పుస్తెల తాడును ఆమె నుండి రికవరీ చేసి కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపినట్లు తెలిపారు. 24 గంటల లోపు కేసు చేదించి సొత్తు రికవరీ చేసిన ఎస్సై రవీందర్ తో పాటు పోలీస్ సిబ్బంది వీరాంజనేయులు బండి వెంకన్న, విష్ణు, శ్రీలత, సురేష్ లను జిల్లా ఎస్పీ అభినందించినట్లు సిఐ తెలిపారు. ప్రతి బంగారం దుకాణదారుడు తప్పనిసరిగా సీసీ కెమెరాలను కానీ, సెక్యూరిటీ గార్డును కాని నియమించుకోవాలని తెలిపారు, ప్రతి ఒక్కరూ దొంగతనాల నివారణకు సహకరించాలని కోరారు

# చెరువుకు పెట్టిన గండిపూడ్చిన అధికారులు

## చెరువులకు గండ్లు పెడితే చట్టపరంగా చర్యలు: ఇరిగేషన్ ఏఈ ఫయాజ్

*హుజూర్‌నగర్ రూరల్ ,మే 9,ప్రభాతవార్త :*

మండలంలోని బూరుగడ్డ గ్రామంలోని నల్ల చెరువుకు గుర్తు తెలియని వ్యక్తులు పెట్టిన గండిని శుక్రవారం ఇరిగేషన్ అదికారులు పూడ్చారు. గత రెండు రోజుల నుంచి గుర్తు తెలియని వ్యక్తులు తూములవద్ద గండిపెట్టి నీటిని అక్రమంగా తోడేస్తున్నారు . గండిని గమనించిన గ్రామస్తులు చెరువు ఖాళీ అయితే భూగర్భ జలాలు తగ్గి బావులు,బోర్లు వట్టిపోయి వేసవి కాలం నీటి ఎద్దడి ఏర్పడే అవకాశం ఉందని ఇరిగేషన్ డీఈ కి ఫిర్యాదు చేశారు .దీంతో క్షేత్రస్థాయి సిబ్బంది జేసిబి సహాయంతో గండిని పూడ్చారు. వేసవి కాలంలో గ్రామ ప్రజల నీటి



అవసరాల దృష్ట్యా చెరువులలో నీరు నిల్వ చేసినట్లు చెప్పారు . ఎవరైనా ఉద్దేశపూరితంగా చెరువులకు గండ్లు పెట్టినట్లయితే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ ఏఈ ఫయాజ్ హెచ్చరించారు. వీరి వెంట సిబ్బంది ఉపేందర్ ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## వ్యవసాయ బావిలో ఇద్దరు యువకుల మృతి

*హుజూర్ నగర్ టౌన్, మే 9, ప్రభాతవార్త :*



సరదాగా ఈతకు వెళ్లి ఇద్దరు యువకులు మృత్యువాత పడిన సంఘటన శుక్రవారం హుజూర్ నగర్ పట్టణంలో చోటుచేసుకుంది. హుజూర్ నగర్ ఎస్ఐ జి ముత్తయ్య తెలిపిన వివరాల ప్రకారం మహబూబ్ నగర్ జిల్లా గుడి గుండ్ల కు చెందిన చిట్యాల శేఖర్(14), అదే జిల్లా చందాపూర్ గ్రామానికి చెందిన మోదీపురం లక్ష్మణ్( 21) లు ఇద్దరూ కొన్ని రోజుల క్రితం స్వగ్రామం నుండి హుజూర్ నగర్ ప్రాంతానికి తమ బంధువుల తో గొర్రెల మందను తోలుకొని రావడం జరిగిందన్నారు. ఇలా వచ్చిన వీరి బంధు గణం అయినా గొర్రె కాపర్లు పట్టణంలోని మల్లన్న నగర్ సమీపంలో జక్కుల లింగయ్య పొలంలో గొర్రెల పెంట పెట్టేందుకు అక్కడే గుడారాలు వేసుకుని ఉండడం జరిగిందన్నారు. అయితే శుక్రవారం ఉదయం మృతులైన చిట్యాల శేఖర్, మోదీపురం లక్ష్మణ్, ఇరువురు వ్యవసాయదారుడు జక్కుల లింగయ్య పొలంలో ఉన్న వ్యవసాయ బావిలోకి ఈతకు వెళ్లారని ఈ సందర్భంలో ఈత రాక లక్ష్మణ్ నీటిలో మునిగిపోతుండగా అతనితో పాటు వెళ్లిన చిట్యాల శేఖర్ లక్ష్మణ్ ను కాపాడేందుకు ప్రయత్నం చేస్తూ ప్రమాదవశాత్తు ఇద్దరూ నీటిలో మునిగి ఊపిరాడక చనిపోయారని ఎస్సై తెలిపారు. మృతుడు శేఖర్ తండ్రి తిరుపతయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## కృష్ణా నదిలో గల్లంతై యువకుడు మృతి

*చింతలపాలెం ( ప్రభాత వార్త) మే 9 :*





కృష్ణా నదిలో యువకుడు గల్లంతై మృతి చెందిన విషాద సంఘటన తమ్మవరం గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..తమ్మవరం గ్రామానికి చెందిన సూరగని అయోధ్య (20) అనే యువకుడు రోజు మాదిరిగానే పశువులను మేత మెపుటకు అడ్లూరు గ్రామ సమీపములో ఉన్నటువంటి కృష్ణనది వైపు గురువారం వెళ్ళాడన్నారు. ఈ క్రమంలో నదిలో ఉన్నటువంటి ఓ పాయలో మేత మేయుటకు పశువులు వెళ్లగా , వాటిని తోలుకు రావడానికి ఈత సహాయంతో వెళ్లాడని, సాయంకాలం అయిన ప్పటికీ ఇంటికి పశువులను తోలుకొని అయోధ్య ఇంటికి రాకపోవడంతో కుటుంబ సభ్యులు కృష్ణా నది వద్దకు వెళ్లి చూడగా ఒడ్డున చెప్పులు కనిపించాయన్నారు. అనుమానంతో పడవల సహాయంతో గాలింపు చర్యలు చేపట్టగా శుక్రవారం ఉదయం యువకుడి మృతదేహం లభ్యమైనట్లు తెలిపారు. ఘటనపై మృతుడు తండ్రి ఇచిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హుజూర్ నగర్ ప్రభుత్వ దవాఖానకు తరలించినట్లు ఎస్సై అజయ్ కుమార్ తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు తెలిపారు.

## సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలి



*నేరేడుచర్ల, మే 9 ప్రభాతవార్త*

ప్రతి బంగారం దుకాణాల వద్ద సీసీ కెమెరాలు తప్పనిసరిగా ఏర్పాటు చేసుకుని నేరాల నియంత్రణకు యాజమాన్యాలు సహకరించాలని సీఐ చరమందరాజు సూచించారు. శుక్రవారం నేరేడుచర్ల పట్టణంలోని బంగారు దుకాణాల యజమానులకు సీసీ కెమెరాలు ఏర్పాటు వల్ల కలిగే ప్రయోజనాలపై ఎస్ఐ రవిందర్ తో కలిసి అవగాహన కల్పించారు. ఒక్క సీసీ కెమెరా వంద పోలీసులతో సమానమని అన్నారు. ప్రతి గ్రామంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీసీ కెమెరాల సహకారంతో అనేక కేసులను త్వరిత గతిన పరిష్కరించామని తెలిపారు. బంగారు దుకాణ యజమానులు స్పందించి వెంటనే అన్ని షాపులకు సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బంగారు దుకాణ యజమానులు రాచకొండ విజయ్, కీతా భద్రయ్య, సైదులు, అరవింద్, లక్ష్మణ్, అమృతాచారీ, అశోక్ చారీ, అంకారావు తదిరులు ఉన్నారు.

## విద్యుత్ షాక్ తో ఎద్దు మృతి

*నాగారం మే 09 ప్రభాతవార్త*

న్తాగారం మండల పరిధిలోని ఫణిగిరి గ్రామానికి చెందిన గైగుల్ల ఉమేష్ చెందిన 70 వేల విలువచేసే కాడి ఎద్దు ప్రమాదవశాత్తు ట్రాన్స్ఫార్మర్ వద్ద విద్యుత్ షాక్ తగిలి మృతి చెందిందని రైతు తెలిపారు. విద్యుత్ అధికారులు ట్రాన్స్ఫార్మర్ల వద్ద రక్షణ కంచ ఏర్పాటు చేయకపోవడం వల్లనే మూగజీవాలు ప్రమాదాల బారిన పడి చనిపోతున్నాయని రైతు వాపోయారు. ప్రభుత్వం రైతుకు నష్టపరహారం చెల్లించి ఆదుకోవాలని గ్రామస్తులు కోరారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*చండూరు రూరల్,9మే,ప్రభాతవార్త:*



మండలంలోని ఇడికుడ గ్రామానికి చెందిన గడ్డం రాములు ఇటీవల మరణించారు.మృతుని కుటుంబానికి చేయూతనందించడానికి గ్రామస్తులంతా కలిసి 37 వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శుక్రవారం కుటుంబ సభ్యులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో పంతంగి గిరిగౌడ్,ఇరిగి భిక్షమయ్య,ఇరిగి లక్ష్మయ్య,పంతంగి స్వామి,నాంపల్లి గణేష్,వీరమల్ల వెంకన్న,వీరమల్ల ప్రేమ్‌దాస్,ఇరిగి చంటి,ఇరిగి యాదగిరి,బుర్ర మధు,పులిజాల రవీందర్,గ్రామ పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

## వధువరులను ఆశీర్వదించిన ప్రజా ప్రతినిధులు



*కొండమల్లేపల్లి,9మే,ప్రభాతవార్త:*

కొండమల్లేపల్లి మండలంలోని గుడితండాకు చెందిన ఎస్సీ,ఎస్టీ కమీషన్ సభ్యులు నేనావత్ రాంబాబు నాయక్ కుమారుడు అఖిల్ బాబు,లావణ్య వివాహ రిసెప్షన్ శుక్రవారం ప్రేమ్ గార్డెన్‌లో అంగరంగవైభవంగా జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి,బిఆర్ఎస్ పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్ర కుమార్,మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్,పిఏసిఎస్ చైర్మన్ పల్లా ప్రవీణ్‌రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు టివిఎన్‌రెడ్డి,ఎల్గురి వల్లపురెడ్డి,బిఆర్ఎస్ మండలపార్టీ అధ్యక్షుడు రామావత్ దస్రునాయక్,మాజీ రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు కేసాని లింగారెడ్డి,హెచ్చ శ్రీకాంత్,నియిని శ్రవణ్‌రెడ్డి,రామావత్ తులసిరామ్‌లతోపాటు వివిద పార్టీల ముఖ్య నాయకులు,బిఆర్ఎస్ పార్టీ మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొని నూతన వధువరులను ఆశీర్వదించారు.

## హోటళ్ల పై పోలీసులు దాడి

*ప్రభాతవార్త నకిరేకల్ మే09*



పట్టణంలోని వాసవి నగర్ లో ని హోటళ్లపై పోలీసులు దాడి చేయగా హోటల్ యజమాని నలుగురు మహిళతో వ్యభిచారం చేయిస్తుండగా నకిరేకల్ పోలీసు వారు హోటళ్లపై హోటలపై, సోదాలుచేసి దాడి చేసిన ఘటనలో టోటల్ యజమాని వ్యభిచారం చేస్తున్న నలుగురి మహిళలు, విటులను పట్టుబడి చేసి పోలీస్ స్టేషన్‌కి తీసుకురావడం జరిగింది, పట్టుబడిన వారిలో యువకులు 20 నుండి 25 సంవత్సరాల వయస్సు వారు కలరు, వ్యభిచారం చేస్తున్న మహిళల వయసు సుమారు 40 సంవత్సరాలు నుండి 50 సంవత్సరాలు ఉన్నాయి, ఈ దాడిలో పోలీసు వారు ఎస్సై లచ్చిరెడ్డి, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ముగ్గురు వ్యక్తులను బైండ్ ఓవర్



*మునగాల మే 9 ప్రభాతవార్త*

ముగ్గురు వ్యక్తులను తాసిల్దార్ ముందు బ్యాండ్ ఓవర్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. బరాకతుగూడెం ప్లైఓవర్ కింద ఒక ముగ్గురు వ్యక్తులు పబ్లిక్ కి న్యూసెన్స్ కలిగిస్తూ వచ్చి పోయే వాహనాలకు ఇబ్బంది పెడుతూ ఒకరి పైన ఒకరు దాడి చేసి కొట్టుకోవడం జరిగిందన్నారు.వారి పేరు తెలుసుకునగా తాడ్వాయి తండా గ్రామానికి చెందిన వాంకుడోత్ వంశీ మరియు బరాకదు గూడెం గ్రామానికి చెందిన సంఘం వంశీ, నల్లగట్టు .వరుణ్ తెలిసినట్లు తెలిపారు. ఈ ముగ్గురు వ్యక్తులను మళ్లీ గ్రామంలో బయట ఎక్కడ గొడవలు పడకుండా ఐదు లక్షల రూపాయలకి ఒక సంవత్సరం కాల పరిమితికి గౌరవ మునగాల తాసిల్దార్ ఆంజనేయులు ముందు బ్యాండ్ ఓవర్ చేసి అప్పగించినట్లు తెలిపారు. వచ్చే గ్రామ పంచాయతీ ఎలక్షన్ దృష్టిలో ఉంచుకొని గ్రామాలలో ఎవరైనా గొడవలు చేసిన కొట్లాటలు చేసిన ప్రజాశాంతికి బలం కలిగించిన వారిపైన చట్ట ప్రకారం చర్యలు తీసుకోనున్నట్లు తెలిపారు.

## సమ్మర్ క్యాంపును సందర్శించిన జెడి

*గూడూరు, మే 9, ప్రభాతవార్త*

మండలంలోని బ్రాహ్మణపల్లి కస్తూర్బాగాంధీ బాలికల గురుకుల విద్యాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్ క్యాంపును విద్యాశాఖ జెడి రాజీవ్, స్టేట్ జనరల్ కోఆర్డినేటర్ డాక్టర్ హజారీ శిరీషలు శుక్రవారం



సందర్శించారు. ఈ సందర్భంగా సమ్మర్ క్యాంపులో నిర్వహిస్తున్న కార్యకలాపాలను పరిశీలించారు. తరగతి గదుల్లో నిర్వహిస్తున్న ప్రత్యేక శిక్షణా తరగతులను పరిశీలించి బాలికలతో మాట్లాడారు. సమ్మర్ క్యాంపు ద్వారా వారు నేర్చుకుంటున్న అంశాలను అడిగి తెలుసుకున్నారు. నిర్వాహకులకు పలు సూచనలు చేసారు. ఈ సందర్భంగా ఈ గురుకులం నుండి ఎస్ఎస్సి, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల్లో అత్యధిక మార్కులు సాధించిన గురుకులం టాపర్స్‌ను అధికారులు అభినందించి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్శన కార్యక్రమంలో డిఇఓ రవీందర్‌రెడ్డి, ఎఫ్ఎఓ బుచ్చయ్య, జిసిడిఓ విజయకుమారి, ఎస్ఓలు సునిత, సుజాత, ఆర్‌పి యాకయ్య, పిటిఐ అమరేష్, భోధనా సిబ్బంది పాల్గొన్నారు.

## గూడూరులో ఉగ్రవాద వ్యతిరేక ర్యాలీ

*గూడూరు, మే 9, ప్రభాతవార్త*

పాకిస్తాన్ ఉగ్రవాదులకు వ్యతిరేకంగా, భారత ప్రభుత్వానికి, భారత సైనికులకు మద్దతుగా శుక్రవారం గూడూరులో ర్యాలీ నిర్వహించారు. ఈ



సందర్భంగా జాతీయ జెండాలను చేతబూని ఉగ్రవాద వ్యతిరేక నినాదాలు చేస్తూ స్థానికులు పట్టణ ప్రధాన రహదారిపై ఈ ర్యాలీ నిర్వహించారు. దేశరక్షణలో భాగస్వాములు కావడానికి భారత పౌరులందరు ముందుకు రావాలని, పాకిస్తాన్ ఉగ్రవాదంపై పోరాటం జరుగుతున్న ప్రస్తుత తరుణంలో భారత ప్రభుత్వానికి, భారత సైన్యానికి మద్దతుగా నిలబడాలని ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్నారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మెరెడ్డి సురేందర్, కంకటి ముక్తేశ్వర్, ఖదీర్, రాంబాబు, మల్లేష్, వెంకటేశ్వర్లు, ఉపేందర్, వెంకన్న, వెంకటరమణ, భరత్, శ్రీశైలం, నాగరాజు, లక్ష్మణ్, గోపీనాథ్, మున్నా, సురేందర్, మోతీలాల్, మహిపాల్, స్వరూప, సునీతలతో పాటు పలువురు స్థానికులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలి

*కేసముద్రం, మే 9, ప్రభాతవార్త*

తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని మండలంలోని తాళ్లపూసపల్లి హైస్కూల్ హెచ్‌ఎం కోట కనకయ్య కోరారు. ఆ గ్రామంలో శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈమేరకు ఆ గ్రామ శివారులో ఉపాధి పనులు కొనసాగుతున్న ప్రాంతానికి వెళ్లి గ్రామస్తులతో మాట్లాడారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లోనే విద్యార్థులకు నాణ్యమైన విద్య అందుతుందన్నారు. ఈ విద్యాసంవత్సరంలో ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్యను పెంచే లక్ష్యంతో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు ఈ నెలలో ప్రతి శుక్రవారం బడిబాట కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గత విద్యా సంవత్సరంలో తమ పాఠశాలలో ఎస్ఎస్‌సి నూరుశాతం ఉత్తీర్ణత సాధించడం జరిగిందన్నారు. పాఠశాలలో అడ్మిషన్ల పెంపు కొరకు తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతి కార్యదర్శి, సిబ్బంది, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## ఆపరేషన్ సింధూర్ విజయోత్సవ ర్యాలీ

*కేసముద్రం, మే 9, ప్రభాతవార్త*

పాకిస్తాన్‌లోని ఉగ్రవాదుల స్థావరాలపై భారత సైన్యం నిర్వహించిన ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావడాన్ని హర్షిస్తూ భారత సైన్యానికి మద్దతుగా శుక్రవారం కేసముద్రంలో వాకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో



ర్యాలీ నిర్వహించారు. కోరుకొండపల్లి క్రాస్ రోడ్డు నుండి కేసముద్రం బస్టాండ్ వరకు జాతీయ జెండాలతో ఈ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పాక్ సరిహద్దుల్లో జరిగిన కాల్పుల్లో వీరమరణం చెందిన భారత వీర జవాన్లకు నివాళులర్పించారు. ఉగ్రవాదం నిర్మూలనకు దేశంలోని ప్రతి పౌరుడు భారత సైనికులకు అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో కేసముద్రం విలేజి వాకర్స్ అసోసియేషన్ సభ్యులు కాంతాల వెంకట్‌రెడ్డి, మడిపల్లి కృష్ణమూర్తి, సోసుకండ్ల సంపత్‌రెడ్డి, కంపాటి వీరయ్య, ఒంటెల సుధాకర్‌రెడ్డి, పోలేపల్లి పుల్లారెడ్డి, అబ్బగాని యాకయ్య, ఉప్పునూతుల రమేష్, రావుల శ్రీనాథ్‌రెడ్డి, గుండు శ్రీను, కమటం శ్రీనివాస్, ప్రభాకర్, గోపాల్, వెంకన్న, రమేష్‌రెడ్డి, రవీందర్, సారయ్య, చంద్రయ్య, ఉప్పలయ్య పాల్గొన్నారు.

## హక్కుల కోసం కార్మికులు సమిష్టిగా పోరాడాలి

*కేసముద్రం, మే 9, ప్రభాతవార్త*

కార్మికులందరూ తమ హక్కుల కొరకు సమిష్టిగా పోరాడాలని కేసముద్రం రాణి రుద్రమదేవి మినీ గూడ్స్ యూనియన్ గౌరవ అధ్యక్షుడు



కంచ వెంకన్న కోరారు. కేసముద్రంలో శుక్రవారం మినీ గూడ్స్ యూనియన్ నూతన కార్యవర్గ ఎన్నిక సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులందరు సంఘటితంగా ఉన్ననాడే పోరాటాలు సాధ్యమవుతాయన్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా అజ్మీర రమేష్, ఉపాధ్యక్షుడిగా కాసు సాయి, కార్యదర్శిగా బానోతు యాకుబ్, కోషాధికారిగా కొడారి సాగర్, సలహాదారులుగా కనుకుల రాంబాబు, అరిగే విజేందర్, కొమ్ము నరేష్, మునుకుంట్ల నరేష్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో దీప్లా, కుమార్, రాములు, శ్రీను, సతీష్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎమ్మెల్యేకు వినతి

*గూడూరు, మే 9, ప్రభాతవార్త*

మండలంలోని అర్హులైన జర్నలిస్టులందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయించాలని కోరుతూ టియుడబ్ల్యుజె ఐజెయు గూడూరు మండలశాఖ ఆధ్వర్యంలో మానుకోట ఎమ్మెల్యే డాక్టర్ మురళీనాయక్‌కు విజ్ఞప్తి చేసారు. ఈమేరకు శుక్రవారం మహబూబాబాద్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆయనను కలిసి వినతిపత్రం అందజేసారు. గూడూరులో పని చేస్తున్న జర్నలిస్టులందరికీ మండల కేంద్రంలో ఒకే చోట ఇంటి స్థలాలు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం కష్టమని చెపుతున్న క్రమంలో ఏ గ్రామానికి చెందిన వారికి ఆ గ్రామంలోనే ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టియుడబ్ల్యుజె (ఐజెయు) జిల్లా అధ్యక్షుడు చిత్తనూరి శ్రీనివాస్, కార్యదర్శి గాడిపెల్లి శ్రీహరి, గూడూరు మండలశాఖ అధ్యక్షుడు యాకాంబరంతో పాటు యూనియన్ భాధ్యులు పాపయ్య, కరుణాకర్‌రెడ్డి, యాకుబలీ, యాదగిరి, నవనీత్, నర్సింహ పాల్గొన్నారు.






## ప్రభుత్వ బడిలో చేర్పించండి..

### విద్యార్థులకు బంగారు బాట వేయండి.

*కొత్తగూడ మే 09 ప్రభాతవా*

తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ సెక్రటరీ గారి ఆదేశానుసారం శుక్రవారం మండల్ పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాలను పెంచే కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలో బడిబాట మరియు తల్లిదండ్రుల సమావేశాన్ని



నిర్వహించడం జరిగిందని, కొత్తగూడ, గంగారం మండలాల ఎంఈఓ లు గుమ్మడి లక్షీ  ్మనారాయణ,ఆరోజు రమాదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి లలిత మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం కల్పించే అన్ని సౌకర్యాలను వినియోగించుకోవాలని, నాణ్యమైన విద్యను పిల్లలకు అందిస్తామని తెలియజేయడం జరిగిందన్నారు ఈ కార్యక్రమంలో బత్తులపల్లి కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు బాదావత్ సరియ, వన ప్రేమి పులుసం సాంబయ్య , ఉపాధ్యాయులు తీగల రమేష్ , ఆలూరి శంకర్, రాధిక కేశబోయిన భరత్, సి అర్ పి లు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 16న గిరిజన బాలికల కళాశాల అడ్మిషన్ కొరకు కౌన్సిలింగ్

*కొత్తగూడ మే 9 ప్రభాతవార్త*

ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ ఎటునాగారం చిత్ర మిశ్రా ఆదేశానుసారంగా జయశంకర్ భూపాలపల్లి మరియు మహబూబాబాద్ రీజియన్ లలో గిరిజన గురుకుల కళాశాల యందు 2025 మరియు 2026 విద్యా సంవత్సరంలో ఎంపీసీ, బైపిసి, సీఈసీ ప్రవేశం పొందడానికి ఈనెల 16న ఏటూరు నాగారం స్పోర్ట్స్ స్కూల్ నందు 10 గంటలకు కళాశాల విద్యార్థినిలు అడ్మిషన్ కొరకు ఎస్ ఎస్ సి మెమో, టీసి స్టడీ సర్టిఫికెట్ , కులం, ఆదాయం, నివాసం, అన్ని ఒరిజినల్, నాలుగు పాస్ ఫోటో సైజ్ ఫోటోలు మరియు ఆధార్ కార్డు మరియు పైన అన్ని రెండు సెట్స్ జిరాక్స్ తీసుకొని రాగలరని, ప్రతి గ్రూపు నందు ఎస్టీ విద్యార్థులతో పాటు ఎస్సీ 1, బిసి 1, ఓసి 1, స్పోర్ట్స్ 1 , ఫిజికల్ హ్యాండ్ క్యాప్డ్ 1, తల్లిదండ్రులు లేనటువంటి వారికి 1, కేటగిరిలో మిగిలిన ఖాళీలన్నీ కౌన్సిలింగ్ ద్వారా నింపబడును ఈ చదవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కొత్తగూడ ఆర్ జె సి గిరిజన బాలికల గురుకుల ప్రిన్సిపాల్ కల్పన ప్రకటనలు తెలిపారు.

## అటవీశాఖ జూనియర్ అధికారుల డైరీ ఆవిష్కరణ

*గంగారం,మే 9ప్రభాతవార్త*

గంగారం అటవీశాఖ కార్యాలయంలో గంగారం అటవీశాఖ అధికారి మంగిలాల్ చేతుల మీదగా అటవీశాఖ జూనియర్ అధికారుల అధ్యక్షుడు పులి విష్ణు గౌడ్ ఆధ్వర్యంలో సంఘము నూతన డైరీ ,క్యాలెండర్,శుక్రవారం ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో ,ప్రధాన కార్యదర్శి బి,రమేష్,కోశాధికారి,బూర్క సత్యం,జాయింట్ సెక్రటరీ కవిత,అధికారులు,డిఆర్వో కారుణనాయక్,సతీష్,బాలు, రాములు,లక్ష్మణ్ ం వే ం ష్ , రా ం బా బు , జ్యో తి , స ం దీ ం , ప్రా ల్ సింగ్,చిట్టిబాబు,పాపారావు,తదితరులు పాల్గొన్నారు



# అధికారులు కాళేశ్వరంలో మకాం వేసి ఏర్పాట్లను పర్యవేక్షణ చేయాలి

-జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ

-వివిఐపి ఘాట్ గోదావరి నీటిమట్టం, టెంట్ సిటి పరిశీలన

-అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలి..

-కాళేశ్వరం ఈఓ కార్యాలయంలో అధికారులకు దిశా నిర్దేశం





కాళేశ్వరం, మే 9, ప్రభాతవార్త

నేటి నుండి అధికారులు కాళేశ్వరంలో మకాం వేసి, అన్ని ఏర్పాట్లను సమీక్షి ంచి పర్యవేక్షణ చేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఆదేశించారు. శుక్రవారం కాళేశ్వరం దేవస్థానం ఈఓ కార్యాలయంలో జిల్లా అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ..భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని విభాగాలు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆరోగ్య శిభిరాల ఏర్పాట్లు, సాంస్కృతిక కార్యక్రమాలకు అవసరమైన స్టేజి, మైక్ ఇతర ఏర్పాట్లు, పారిశుద్ధ్య చర్యలు, సిబ్బందికి ఆహార ఏర్పాట్లపై పర్యవేక్షణకు విధులు కేటాయించిన అధికారులు పటిష్ట పర్యవేక్షణ చేయాలని స్పష్టం చేశారు. అత్యవసర వైద్య కేంద్రాలు ఏర్పాటు చేయాలని వైద్యాధి కారులకు సూచించారు. ఈఓ కార్యాలయంలో వైద్య సిబ్బందితో వైద్య సేవలు నిర్వహణపై సమావేశం నిర్వహించారు. మూడు షిఫ్ట్ లలో విధులు నిర్వహిం చాలని ఆదేశించారు. అత్యవసర మందు లు, ఓఆర్ఎస్ పాకెట్స్ అందుబాటులో ఉండాలని తెలిపారు. అత్యవసర సేవలకు మహాదేవ పూర్‌లో 30 బెడ్లు అందుబాటులో ఉంచాలని తెలిపారు. అంబులెన్స్, 108 సేవలు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. అనంతరం వివిఐపి ఘాట్ గోదావరిలో నీటిమట్టం, టెంట్ సిటిని పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు చేశారు. టెంట్ సిటీ వద్ద వర్షం వచ్చినా బురద కాకుండా భక్తులకు ఇబ్బంది లేకుండా గ్రావెల్ వేయాలని పీఆర్ ఇంజినీరింగ్ అధికారులకు సూచించారు. అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి ్మ, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ మధుసూదన్, డిపిఓ వీర భద్రయ్య, ఆర్అండ్‌బి, పీఆర్ ఇంజినీరింగ్, దేవాదాయశాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పక్కాగా శానిటేషన్ నిర్వహణ

- అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్

జనగామ టౌన్, మే 9 ప్రభాతవార్త :



పట్టణాన్ని ఎప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని అదనపు కలెక్టర్ పింకేష్‌కుమార్ అన్నారు. శుక్రవారం మున్సిపల్ కార్యాలయంలో వివిధ అంశాలమీద సంబంధిత అధికారులతో అదనపు కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచడంలో పారిశుద్ధ కార్మికుల పాత్ర కీలకమైందన్నారు. శానిటేషన్ నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం ఉండకూడదన్నారు. తాగునీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు ఉండద్దని, పట్టణ పరిధిలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు సంబందించిన పూర్తయిన వెరిఫికేషన్ వివరాలను త్వరగా ఆన్లైన్‌లో నమోదు చేయాలన్నారు. పట్టణంలో ట్రేడ్ లైసెన్స్ లేనిషాప్‌లు ఒక్కటీ కూడ ఉండకూడదని, ఎల్ఆర్ఎస్ ఫీజు కట్టిన వారికి ప్రొసీడింగ్‌లు జారీ చేయాలన్నారు. మున్సిపల్ పరిధిలో గల154మంది పారిశుద్ధ కార్మికులకు రెండు జతల యూనిఫామ్‌లను, టవల్‌లను అదనపు కలెక్టర్ అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, ఆర్వోలు, ఆర్ఐ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ పాల్గొన్నారు

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

-జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:



ప్రజలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని జిల్లా కలెక్టర్ అద్వైత్‌కుమార్‌సింగ్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రభుత్వ వైద్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. జిల్లాలో సాధారణ ప్రసవాలు ప్రోత్సహించాలని, టీబి నివారణకు చర్యలు తీసుకోవాలన్నారు. హెచ్.ఐవి నియంత్రణకు పకడ్భందీ ప్రణాళికలు తీసుకోవాలని, ఎన్‌సిడి, హైబీపి, షుగర్, ఇమునేషన్, ఈసిల్, ఆమ్స్ సెంటర్స్, గర్భిణీ స్త్రీల పర్యవేక్షణ, ఆర్‌బిఎస్‌కె పథకం అమలు తదితర వైద్య సేవలకు సంబందించి ప్రొగ్రాం అధికారులు ప్రతి నెల షెడ్యూల్ ప్రకారం వైద్య పరీక్షలు నిర్వహించాలని సూచించారు. వసతి గృహాల్లో సెలవుల అనంతరం విద్యార్థులకు ప్రత్యేక వైద్య పరీక్షలు చేయించి వారిపై ఎప్పటికప్పుడు గమనిస్తూ ఉండాలన్నారు. జిల్లావ్యాప్తంగా వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది క్షేత్రస్థాయిలో ఎలాంటి గైర్హాజరు లేకుండా విధులు నిర్వహించాలని, సంబందిత సమయాల్లో వైద్య పరీక్షలు నిర్వహిస్తూ ప్రతి ఒక్కరికి అందుబాటులో ఉండాలని సూచించారు. ప్రస్తుత వేసవి నేపథ్యంలో తగిన ఏర్పాట్లు నిర్వహిస్తూ వర్షాకాలం నేపథ్యంలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని ప్రజలు ఎలాంటి వ్యాదుల బారిన పడకుండా ప్రణాళికలు సిద్దం చేసుకోవాలన్నారు. డియంహెచ్‌వో రవిరాథోడ్, ప్రొగ్రాం ఆఫిసర్‌లు సారంగపాణి, సుధీర్‌రెడ్డి, లక్ష్మినారాయణ, నాగేశ్వరరావు, విజయ్‌కుమార్, శ్రావణ్, రామకృష్ణ, అనిల్, గోపి పాల్గొన్నారు.

# రామప్పను సందర్శించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి

ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):



మండలంలోని ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయాన్ని శుక్రవారం హన్మకొండ ప్రధాన జిల్లా న్యాయమూర్తి డా. కె పట్టాభిరామ రావు మరియు ములుగు సీనియర్ సివిల్ జడ్జి టి కన్నయ్య లాల్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి ప్రత్యేక పూజలు జరిపించి స్వామివారి తీర్థప్రసాదాలు అందించారు. అనంతరం టూరిజం గైడ్ తాడబోయిన వెంకటేష్ ద్వారా ఆలయ చరిత్ర, శిల్పకళా నైపుణ్యం గురించి తెలుసుకున్నారు. అనంతరం రామప్ప సరస్సు అందాలను తిలకించారు. వారి వెంట స్థానిక ఎస్సై జక్కుల సతీష్ తదితరులు ఉన్నారు.

# మేడారంలో పూజారులు ప్రత్యేక మొక్కులు,,,!!

దేవాదాయశాఖ కమీషనర్ ఆదేశాల మేరకు

దేవతలను దర్సించుకున్న అధికారులు, పూజారులు.

తాడ్వాయి ప్రభాతవార్త మే09

మేడారంలోని సమ్మక్క సారలమ్మలకు ప్రత్యేక మొక్కులు సర్పించారు. దేవాదాయ కమీషనర్ ఆదేశాల జారీచేశారు. ఈక్రమంలో మేడారంలోని దేవాదాయ ఈవో, సిబ్బంది ,పూజరుల సంఘం అద్యక్షుడు జెగ్గావు ఆద్వర్యంలో పూజారులు దేవతలను దర్సి ంచుకున్నారు. దేవతలకు పూజలు చేశారు. ఆపరేషన్ సిందూర్ ఘనవిజయం ఆర్మీ కమెండోలకు దైర్యం ఇచ్చేందుకు సమ్మక్క సారలమ్మ దేవతలు ప్రసాదించాలని కోరడం జరిగింది. ప్రపంందేశాలు మద్దతు తెలపాలని కోరారు సాదించి నందుకు ప్రపంచం గర్వపడే విధంగ జరిగింది అందుకోసం దేవాదాయ కమీషనర్ షంతోషం వ్యక్తం చేస్తూ, మేడారంలో కూడ దివదర్స నం, ప్రత్యేక పూజలు చేయమని తెలిపినట్లు చెప్పారు, దేవాదాయ సిబ్బంది క్రాంతిధ కుమార్, రాజేశ్వరరావు, మదుకర్, వీరన్న, సంపత్, దనంజయ్య, పూజారులు, కొక్కెరకృష్ణ, మునెందర్, వసంతరావు, వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

# 14న రామప్పకు పర్యటకుల అనుమతి లేదు

మిస్ వరల్డ్ పోటీ మహిళలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

14వ తేదీన రామప్పకు వస్తున్న సుందరీమణులు

రామప్ప పర్యాటకులకు అనుమతి లేదు

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ములుగు, మే 9, ప్రభాతవార్త :

ఈ నెల 14వ తేదీన మిస్ వర్డ్ లో పాల్గొనే పోటీ మహిళలు వెంకటాపూర్ మండలంలోని పాలంపేట లో గల యునెస్కో గుర్తింపు పొందిన రామప్ప దేవాలయానికి సందర్శించనున్నారని, ఆరోజు రామప్ప సందర్శించడానికి పర్యాటకులకు అనుమతి లేదని అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ తో కలిసి ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ 14వ తేదీ సాయంకాలం నాలుగు గంటల సమయంలో 30 నుండి 35 మంది సుందరీమణులు రామప్ప దేవాలయాని సందర్శించనున్నారని, దాదాపు మూడు గంటల పాటు రామప్పలో ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా పర్యాటకులకు ఎలాంటి అనుమతి ఉండదని, పాలంపేట గ్రామం వద్దల ఆర్చి లోపలికి మధ్యాహ్నం 2 తర్వాత ఎవరికి అనుమతి ఉండదని, పర్యాటకులకు నిలిపివేస్తామని వివరించారు. దాదాపు 5 కిలోమీటర్ల వరకు డ్రోన్ కెమెరాలను ఎగుర్వేయడం నిషేధించడం జరిగిందని, రామప్ప దేవాలయం లోపల పాత్రికేయులు ఎలాంటి ఫోటోలు వీడియోలు తీయడానికి అవకాశం లేదని తెలిపారు. ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మీడియా సెంటర్ లోనే పాత్రికేయులకు అనుమతి ఉంటుందని, ఇతర ప్రాంతాలకు వెళ్లడానికి ఏమాత్రం అవకాశం ఉండదని స్పష్టం చేశారు. రామప్పను సందర్శించనున్న మిస్ వరల్డ్ పోటీ మహిళలకు తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలు తెలిపే విధంగా చర్యలు తీసుకుంటున్నామని, సుందరిమనుల పర్యటన దృశ్య అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. విలేకరుల సమావేశంలో జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్ మాట్లాడుతూ మిస్ వరల్డ్ పోటీ మహిళలు రామప్పను సందర్శించనున్న సందర్భంగా భారీ బందోబస్తు ఏర్పాటు చేశామని, ఆరోజు పర్యాటకులకు ఎలాంటి అనుమతి ఉండదని వివరించారు. పలు దేశాలకు చెందిన సుందరీమణులు పర్యటిస్తున్న సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళిక సిద్ధం చేసుకుని విజయవంతం చేయడానికి కృషి చేస్తున్నామని అన్నారు. జిల్లా పోలీసు యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు, పాత్రికేయులు సహకరించాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో జిల్లా పౌర సంబంధాల అధికారి యం. డి. రఫిక్, సిబ్బంది, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

# మానవత్వానికి మారుపేరు గురిజాల గ్రామం

నర్సంపేట, మే 9, ప్రభాతవార్త



హైదరాబాద్ నిమ్స్ హాస్పిటల్‌లో ప్రాణాపాయ స్థితిలో అపస్మారక స్థితిలో కొట్టు మిట్టాడుతున్న నర్స ంపేట మండలం గురిజాల గ్రామానికి చెందిన అవివాహితుడు చిన్నపెల్లి అజయ్(23)కి మెరుగైన వైద్య చికిత్స కోసం గురిజాల గ్రామానికి చెందిన ఆర్టీసి ఉద్యోగొ గొలనకొండ వేణు 138 మంది నుండి వాట్సాప్ గ్రూప్‌ల ద్వారా విరాళాలు సేకరించి 1లక్ష 11వేల 755 రూపాయలను వీరబోయిన కృష్ణ, ఆముదాల సతీష్, ఎండీ.అక్బర్, బత్తిని ప్రశాంత్ తదితరులతో వేణు నగదు మొత్తాన్ని అందజేశారు.